ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


## బుధ వారం, సెప్టెంబర్19, 2001

**11శా. స. 5 స. వాల్యూం -- I సంబరు -- 6**

శకసంవత్సరము – **1923**, భాద్ర –**28**

***WEDNESDAY, THE 19th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- I No. 6
**28 - BHADRA , 1923 - S.E.**


#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( ఐదవ సమావేశము : ఆరవ రోజు )

**బుధవారము, సెప్టెంబర్ 19, 2001**

సభ ఉ. **8** గం.**30** ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవది ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లులు

    2001, భారతీయ స్టాంపు (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

7. జీరో అవర్

8. అర్జీల సమర్పణ

9. ప్రకటన

    బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

10. హోమ్ శాఖా మంత్రి స్టేట్‌మెంటు

    18-9-2001 న కొన్ని జిల్లాలో ఎఫ్.సి.ఐ. మరియు సి.డబ్లు.సి. గోదాముల వద్ద జరిగిన సంఘటనల గురించి

11. సభా కార్యక్రమము

12. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను గురించి (కొనసాగింపు)

--------

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నరసింహయ్య (నక్రేకల్) :- అధ్యక్షా, అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ కరువు కోరల్లో చిక్కుకుని ఉంటే గోదాముల్లో ఉన్న బియ్యాన్ని బయటకు తీసే ప్రసక్తి లేదా? ఒక పక్క దుశ్శాసన పర్వాలు, పోలీసు లాఠీ చార్జీలు. హోం మినిస్టరు గారు దళిత వర్గాల మీద ఇలాగేనా దయ చూపించేది?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :- పార్టీవాళ్ల చేత అంతా చేయించి మళ్లీ గోదాముల లూటీ గురించి మాట్లాడ డానికి మీకు **★★ ఏం మాట్లాడుతున్నావ్? లూటీ చేశారని చెప్పడానికి ★★ అని అడుగుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- అసలు సివిల్ సప్లయిస్ మినిస్టరు గారు ఎక్కడికి పోయారు?

** .Expunged as ordered by the chair

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) ః- వారేం మాట్లాడుతున్నారు అధ్యక్షా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) ః- అధ్యక్షా, విప్ గారు మాట్లాడే భాష చాలా చాలా అభ్యంతరకరంగా ఉంది. అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్. ఇది చాలా అన్యాయమైన పదజాలం.

మేడమ్ స్పీకర్ ః- ఎక్స్‌పంజ్ చేస్తాను. If unparliamentary language is there I am expunging it.

SRI NOMULA NARASIMHAIAH: He is attributing personally. నాకు ఎట్రిబ్యూట్ చేశాక నాకు అవకాశం ఇవ్వాలి. ఏ చెట్టు పచ్చగా వుంటే ఆ చెట్టు మీదకు మారే పరిస్థితి మీది . ఎంత సిగ్గుమాలిన చర్య. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుము కుంటున్నారు. ఇంతకంటె దారుణం లేదు. ఒక పక్క లక్ష్మీపార్వతి మొర పెడుతోంది, పేదల కూడు తింటున్నారని.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding indiscriminate lathi charge and use of brute force by the Government to suppress the peaceful agitation by the farmers and political activists in front of FCI Godowns in the State has been disallowed.

2.The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another Member regarding indiscriminate lathi charge on the agricultural labourers on 18.9.2001 when they were demanding food-grains stocked at Godowns and seeking justice to stop starvation deaths particularly under drought situation in the State has been disallowed.

శ్రీ నోముల నరసింహయ్య ః- చర్చ జరగాలి అధ్యక్షా. దయచేసి మా ఆందోళనను అర్థం చేసుకోండి. పేదవాళ్లు ఆందోళన చెందుతున్నారు. చాలామంది పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. గోదాములో స్టాకు ఎక్కడ పెట్టాలో తెలియని పరిస్థితి వారికుంది.

మేడమ్ స్పీకర్ ః- రెగ్యులర్ అజెండా ఉంది. దయచేసి ఇంకో ఫాంలో రండి. I will consider.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- ఊరికే కూర్చోమంటే ఎట్లాగండి? The gravity of the situation is .. ఒకపక్క గోడౌన్సులో బియ్యం మగ్గిపోతున్నాయి. అవి ఎలకలకు, పందికొక్కులకు పోతున్నాయి. కనీసం వాటి మీద ఉన్న ప్రేమ కార్మికుల మీద, రైతుల మీద లేకపోతే ఎట్లా? పనులు కల్పించరు, బియ్యం ఇవ్వరు. ఏదో ఒకటి చేయండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః- మేడం స్పీకర్, జరిగిన స్పెసిఫిక్ ఇన్సిడెంట్ పైన మేము స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఏ గోదాముల్లో ఏం ఉన్నాయి, ఏం పని కల్పించాలి, ప్రొక్యూర్‌మెంటు, If they want a broad-based discussion on it ఇంకో ఫాంలో రమ్మనండి. మేము సమాధానం ఇస్తాము. If they want to discuss broadly ... ఎందుకు పోలీసు లాఠీ చార్జి చేయాల్సి వచ్చింది, దానికి సంబంధించి అంతవరకూ స్టేట్‌మెంటు ఇవ్వమంటే ఇస్తాము. After Zero-Hour if they agree ..

MADAM SPEAKER: You give statement.

SRI T. DEVENDER GOUD: If they want separate discussion ... ఇంతకన్న ఎక్కువ సమాచారం కావాలంటే సెపరేట్ డిస్కషను పెట్టండి. నోటీసు ఇవ్వమనండి. We are ready for discussion on that also.

మేడమ్ స్పీకర్ ః– స్టేట్మెంటు ఇవ్వండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– స్టేట్మెంటు ఇవ్వమనండి. మాకు ఒకటి రెండు క్లారిఫికేషన్సు ఇవ్వమనండి చాలు.

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, ప్రతిపక్షనాయకుల క్లారిఫికేషన్సు కూడా ఈ నోటీసుకు సంబంధించి ఉండాలి.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నిరుద్యోగ ఎస్.సి. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ

ప్ర. నెం. 41 (3035)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) , శ్రీ గద్దె బాబూరావు, శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) , శ్రీమతి ఎస్. హైమావతీ దేవి (శృంగవరపుకోట), శ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) , కుమారి అరుణ తార (జుక్కల్) , శ్రీ డి.వి. బాలవర్ధన్ రావు (గన్నవరం) –– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. షెడ్యూల్డు కులాల నిరుద్యోగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ కంప్యూటర్ శిక్షణా కోర్సుల పథకం సరిగా అమలు జరగటం లేదన్న మాట వాస్తవమేనా?
ఆ. అయితే, అందుకు గల కారణా లేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. పుష్పలీల)ః**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఎస్‌సి విద్యార్థులకు 2020 విజన్ ప్రకారం కంప్యూటరు శిక్షణ ఈ రాష్ట్రంలో ఇచ్చిన మాట వాస్తవమేనా? అయితే ఈ కంప్యూటరు శిక్షణ ఎంతమంది విద్యార్థులకు ఇచ్చారు? ఈ శిక్షణ సక్రమంగా లేదన్న మాట వాస్తవమేనా అంటే మంత్రి గారు 'లేదండి' అన్నారు. విద్యార్థులకు శిక్షణ పూర్తి కాలానికి రూ.16,500 చెల్లిస్తున్న మాట వాస్తవమా? ఇంతవరకూ కంప్యూటరు శిక్షణకు ఎంత సొమ్ము ఖర్చు చేశారు? ఏ ఏ సంస్థల ద్వారా ఈ శిక్షణను రాష్ట్రంలో అమలు చేస్తున్నారు? శిక్షణ పొందుతున్న ఎస్‌సి విద్యార్థులకు సక్రమంగా స్టైఫండు ఇస్తున్నారా? భవిష్యత్తులో ఈ కంప్యూటరు శిక్షణను కొనసాగిస్తారా?

శ్రీమతి కె. పుష్పలీల :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినదానికి సమాధానంగా, కంప్యూటరు విద్య మంచి మహర్దశలో ఉన్న కాలంలో విద్యావంతులైన యువతీ యువకులు కంప్యూటరు విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్న తరుణంలో, కంప్యూటరు రంగంలో ఎస్‌సి యువతీ యువకులు ఇతరులకంటే ఏ విధంగానూ తీసిపోకుండా ఉండటానికి, ఈ రంగంలో వారు నైపుణ్యం సాధించేందుకు ఎస్‌సి కార్పొరేషను 1998-99లో ఇంటెన్సివ్ కంప్యూటరు ప్రోగ్రాము స్టార్టు చేసింది. ఈ కార్యక్రమం అమలు చేయడానికి 1998-99లో ప్రముఖ కంప్యూటరు శిక్షణా సంస్థలతో సంప్రదింపులు జరిపి, తక్కువ వ్యయంతో మంచి కరిక్యులమ్‌తో కంప్యూటరు విద్యను సిఎంఎస్‌ఇ, ఆప్టెక్, ఎన్‌ఐఎస్‌ఐఇటి వంటి సంస్థలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సంస్థలలో 2,489 మంది ఎస్‌సి గ్రాడ్యుయేట్సు కంప్యూటరు కోర్సులలో శిక్షణ పొందడం జరిగింది. శిక్షణ కోసం ప్రతిభావంతులైన ఎస్‌సి విద్యార్థులను ఎంపిక చేసి, జిల్లాలలో ఎస్‌సి సొసైటీలు, జిల్లా కలెక్టరు నేతృత్వంలో వీటిని నిర్వహించడం జరిగింది. శిక్షణ నిమిత్తం ఒక్కొక్క అభ్యర్థికి రూ.18,500 చెల్లించడం జరిగింది. శిక్షణ కాలం ఒక సంవత్సరం మాత్రమే. ఫీజు ఒకేసారి చెల్లించకుండా, అభ్యర్థులకు కనీసం 85 శాతం హాజరు ఉన్నట్లు ధ్రువీకరించేక ఆ నెల వాయిదా ఫీజును చెల్లించడం జరుగుతోంది.
ఉ 8 . 40

ఇది కాకుండా శిక్షణ పొందుతున్న ప్రతి అభ్యర్థికి నెలకు రు 500 చొప్పున ఏడాదికి చెల్లించే రు. 6 వేలు, కంప్యూటర్ శిక్షణ సంస్థకు ఇస్తున్న రు 18,500 కలిపి మొత్తం సంవత్సరానికి ఒక్క విద్యార్థిపై రు. 25,600 ఖర్చుచేయడం జరుగుతోంది . 98-99 సంవత్సరానికి ఈ శిక్షణకోసం 2489 మంది విద్యార్థులపై రు . 4 కోట్ల 35 లక్షల 58 వేలు ఖర్చు చేసి ఈరోజు అత్యంత డిమాండ్‌లో వున్న కోర్సులయిన ఫండమెంటల్స్, ఆపరేటింగ్ సిస్టం, ఒరాకిల్, విబి, జావా మొదలైన ముఖ్యమైన అంశాలలో శిక్షణ ఇప్పించాము . 2000 -2001 నాటికి కంప్యూటర్ విద్యారంగంలో వచ్చిన మార్పులకు అనుసరించి ఎడ్వాన్స్‌డ్ కంప్యూటర్ కోర్సులనే పేరుతో నూతన కరికులంతో మరింత ఉపయోగకరంగా ఉండేవిధంగా ఈ కోర్సులను మార్పుచేసి రెండు పార్టులుగా విడదీసి ఎ పార్ట్‌లో కంపల్సరీ మాన్యుయల్స్‌ను, బి పార్ట్‌లో ఆప్షనల్ మాన్యుయల్స్‌ను కంపల్సరి లాంగ్వేజిగా ఇంగ్లీషును ప్రవేశపెట్టడం జరిగింది . కంప్యూటర్ హార్డ్‌వేర్, ట్రబుల్ షూటింగ్, ఇంటర్నెట్ కాన్‌సెప్ట్, ఆపరేటింగ్ సిస్టం, ఆఫీస్ – 2000 ప్రతి అభ్యర్థి నేర్చుకోవడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని .......

డా పి శంకర రావు (షాద్‌నగర్) : మేడమ్, క్లుప్తంగా చెప్పకుండా పురాణం చెబితే ఎట్లా ?

శ్రీమతి కె. పుష్పలీల : మేడమ్, ఏ సంస్థలకు ఇచ్చారు, ఏ కోర్సులకు ఇచ్చారు అనేది క్లియర్‌గా చెప్పదలచుకున్నాను కాబట్టి చెబుతున్నాను . 2000 -2001 సంవత్సరానికి శిక్షణకాలాన్ని కూడా సంవత్సరం నుండి 9 మాసాలకు కుదించి ప్రముఖమైన సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగింది . భవిష్యత్తులో ఈ కార్యక్రమం

జరుగుతుందా లేదా అని అడిగారు . తప్పకుండా ఇంకా మెరుగైన శిక్షణ ఇప్పించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

కుమారి అరుణతార : మేడమ్ స్పీకర్‌గారూ, ఇది ప్రభుత్వం ఎస్ సి స్టూడెంట్స్‌కోసం పెట్టిన మంచి కోర్సు . అయితే దీంట్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించారా ? ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన కోర్సులు అవుట్‌డేటెడ్ అవుతున్నాయి కాబట్టి మంచి కోర్సులు ప్రవేశపెడతారా ? మళ్లీ ఈ కోర్సులు ప్రారంభిస్తారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

డా పి శంకర రావు : అధ్యక్షా, ఈ కోర్సులకు విద్యార్హతలు ఏమిటి ? జిల్లావారీ విద్యార్థులు ఎంత సంఖ్యలో వున్నారు ? ఎంతమందికి శిక్షణ ఇచ్చారు ? ఎప్పుడు ప్రారంభించారు ? లేటెస్ట్ పొజిషన్ ఏమిటి ?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) : మేడమ్ స్పీకర్, ఈ శిక్షణ కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నది ? ఈ శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ పొందే విద్యార్థులను, ప్రభుత్వం చేపడుతున్న కంప్యూటరీకరణ ను అప్పగించే ఉద్దేశ్యం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు ఉందా ?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు . సంస్థలలో శిక్షణ కోసం చేరిన విద్యార్థులు స్టైఫండ్ తీసుకుని పోయే ఉదంతాలు వున్నాయి . వాస్తవంగా అవసరం ఉన్న విద్యార్థులకు అవకాశం రాకుండా చేస్తున్నారు . ఈ విధంగా ఇనిస్టిట్యూషన్ కొల్యూడ్ అవుతున్న విషయం పత్రికలలో కూడా వచ్చింది . ఈ విషయం మంత్రిగారి దృష్టిలో ఉందా లేదా ? పరిశీలించాలని కోరుతున్నాను .

డా ఎం తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, మంత్రిగారు చాలా గట్టిగా స్పష్టంగా 98-99 సంవత్సరంలో 2449 మంది విద్యార్థులకు రు 4 కోట్ల 30 లక్షలు ఖర్చు చేశామని చెబుతున్నారు . అదేవిధంగా 99-2000, 2000-2001 లలో ఎంత ఖర్చుచేసి ఎంతమంది శిక్షణ ఇప్పించారు ? 2001 -2002 లో ఎంత ఖర్చు చేస్తున్నారు . నాకు తెలిసినంతవరకు సాంఘిక సంక్షేమ శాఖద్వారా ఈ కంప్యూటర్ శిక్షణను పూర్తిగా నిలిపివేశారు . ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదు .

శ్రీ గద్దె బాబూ రావు : అధ్యక్షా, ఒక్కొక్క విద్యార్థికి 18 వేల రూపాయలు ఖర్చు చేశామని అంటున్నారు . ఇది విద్యార్థికి ఇచ్చేస్టైఫండ్ కలిపా లేక అది వేరేగా పెట్టి శిక్షణ కోసం రు 18,500 ఇచ్చారా ? రెండవది ఈ శిక్షణకు ఏదయితే సంస్థలకు అప్పగించారో వారు సక్రమంగా శిక్షణ ఇస్తున్నారని మీరు పర్యవేక్షణ చేశారా ? దీనిపై చర్యలు తీసుకుంటున్నారా ? మూడవది ఈ కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించారు . దీనిపై అజమాయిషీ జిల్లా కలక్టరు చేస్తున్నారా లేక ఎస్‌సి కార్పొరేషన్ చేస్తున్నారా ? ఈ పథకాన్ని కొనసాగించే అవకాశం ఉందా ? కొనసాగించితే వెనుకబడిన జిల్లాలయిన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కూడా ప్రవేశపెడతారా ?

శ్రీమతి కె. పుష్పలీల : మేడమ్ స్పీకర్, గౌరవసభ్యురాలు అరుణతార అడిగిన ప్రశ్నకు మహిళా రిజర్వేషన్ ఉంటుంది , వారికి 33 శాతం కల్పించడం జరుగుతుంది . దీనికి సంబంధించి ఈ రోజు ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవసరం అయితే ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చుచేసి వారు ఈ పోటీని తట్టుకునేవిధంగా ఎస్‌సి విద్యార్థులకు ఈ శిక్షణ ఇచ్చే కార్యక్రమం మేము ప్లాన్ చేస్తున్నాము . ఆ రకంగా ఇవ్వదలచుకున్నాము . జిల్లావైజ్ బ్రేకప్ ఎంత అని శాసనసభ్యులు అడిగారు, ఆ వివరాలు వారికి అందజేయడం జరుగుతుంది . టోటల్‌గా 98 -99

సంవత్సరంలో ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చాము . గౌరవసభ్యులు ఆ మధ్యకాలంలో ఇవ్వలేదని అన్నారు . ఈ పర్యవేక్షణ , అభ్యర్థుల ఎంపిక జిల్లా కలక్టరు ఆధ్వర్యంలో జరిగి , అభ్యర్థులకు 4,5 సంస్థలు ఛాయిస్‌గా ఇవ్వడం జరుగుతుంది . అందులో వారు ఎంపిక చేసుకున్న సంస్థలోనే వారికి ట్రైనింగ్ ఇచ్చే సౌకర్యం కలిగించడం జరుగుతుంది . నర్సింహయ్యగారు బోగస్ స్టైఫండ్ తీసుకునేవారి విషయం ప్రస్తావించారు . అలాంటివి మా దృష్టికి సుమారు 9 కేసులు వచ్చినపుడు వారిపైన చర్య తీసుకుని, ఆ సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన సందర్భంకూడా ఉంది . గద్దెబాబూ రావుగారు పర్యవేక్షణ, అజమాయిషీ ఎస్‌సి కార్పొరేషన్‌కు ఉందా అని అడుగుతున్నారు . వివిధ జిల్లాల్లో అభ్యర్థుల సెలక్షన్ జిల్లా అధికారులకు అప్పగించి, డబ్బు మాత్రం కార్పొరేషన్ ఇవ్వడం జరుగుతోంది . 1999 –2000 మధ్య గ్యాప్ వచ్చిందని అన్నారు . దీనిని 98 –99 లో మొట్టమొదట ప్రారంభించినపుడు వివిధ జిల్లాల్లో కొన్నిచోట్ల 5 మాసాలు ఆలస్యంగా కోర్సులు ప్రారంభించి, మరికొన్ని జిల్లాలో ఒక నెల ముందుగా ప్రారంభించడం వలన కాలాతీతం జరిగింది . అని జిల్లాలోను ఒకేసారి ప్రారంభించకపోవడం వలన ఇబ్బంది జరిగింది . ఇప్పుడు 9 మాసాల శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు పరీక్ష కండక్ట్ చేసి అందులో వారి నైపుణ్యాన్ని పరీక్షించి, భవిష్యత్తులో ఆయా సంస్థలకు ఇవ్వాలా లేదా అనే విషయంపై తగు నిర్ణయం తీసుకుంటామని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను . ఇది మంచి కార్యక్రమం, ఎస్ సి పేద విద్యార్థులు ఎవరయితే వున్నారో వారిని ప్రతిభావంతులుగా మార్చడానికి , ఈ కంప్యూటర్ పోటీలో దీటుగా వారిని కూడా నిలబెట్టేందుకు వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సభాముఖంగా తెలియజేస్తున్నాను .

డా ఎం తిప్పేస్వామి : మేడమ్, మా ప్రశ్నకు జవాబు రాలేదు . ఈ కోర్సులకు గవర్నమెంట్ డబ్బు పూర్తిగా నిలిపివేసింది .

## ఎం.ఇ.ఒ. మరియు డి.ఇ.ఒ. పదవుల భర్తీ

ప్రశ్న నెం . 42 (2995 )

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) –– గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పదవులు ఖాళీగా వున్న మాట నిజమేనా?

ఆ అయితే, ఇన్‌చార్జీలుగా పనిచేస్తున్నట్టి ప్రాంతాలలో మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారుల ఖాళీ పదవులను ఎప్పుడు భర్తీ చేస్తారు ?

**పాఠశాల విద్య శాఖా మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ అవునండీ

ఆ సాధ్యమయినంత త్వరలో భర్తీ చేయడమవుతుంది .

ఉ.8.50

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః మేడమ్ స్పీకర్ , మినిస్టర్‌గారు నా ప్రశ్నలో వాస్తవాన్ని అంగీకరించారు. 3 ప్రాంతాలలో ఎం.ఇ.ఒ., డి.ఇ.ఒ. పదవులు ఖాళీగా వున్న మాట వాస్తవమేనా అంటే, వాస్తవమని అంగీకరించారు. అందుకు మంత్రిగారికి థాంక్స్ చెబుతున్నాను. నేను ఫిబ్రవరిలో ప్రశ్న వేసాను. అది సెప్టెంబరులో వచ్చింది. ఫిబ్రవరిలో ప్రశ్న వేసినపుడు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని పందల ఎం.ఇ.ఒ. పోస్టులు ఖాళీగా వున్నాయి. 'మే'లో కౌన్సిలింగ్ జరిగి, కొన్ని పోస్టులను భర్తీ చేసిన మాట వాస్తవం. అయినప్పటికీ ఆయన దానిని చెప్పలేకపోయారు, ఎందుకో తెలియదు. యు ఆర్ ఎ క్లవర్ అండ్ యాక్టివ్ మినిస్టర్. మీరు ముందే చెప్పి వుండాలి. అయినప్పటికీ కూడా 65 ఖాళీలు ఇప్పటికీ వున్నాయి. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్,డెప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిస్ట్రిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ – ఈ 3 పోస్టులు కూడా విద్యావ్యవస్థలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చాలా కీలకమైన పదవులు

మండల స్థాయిలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎలిమెంటరీ స్కూల్స్‌ను, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను ఇన్‌స్పెక్ట్ చేస్తూ, సూపర్‌వైజ్ చేస్తూ వుంటారు. అటువంటి పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేసి విద్యావ్యవస్థ సక్రమంగా నడిచేటట్లు చూడాలి. డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ విషయంలో మాత్రం మీరు సరియైన స్టెప్ తీసుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 92 పోస్టులు వున్నాయి. అందులో 30 పోస్టులు ఖాళీగా వున్నాయి. దరిదాపుగా 1/3 వంతు వేకెన్సీలు వున్నాయి ఈ రోజు వరకు. విద్యా వ్యవస్థలో డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్ట్ చాలా వైటల్ పోస్ట్. వీరు హైస్కూళ్లను ఇన్‌స్పెక్ట్ చేస్తారు, ఎగ్జామినేషన్స్‌ను సూపర్‌వైజ్ చేస్తారు. అటువంటివి 1/3 వంతు ఖాళీగా వున్నాయి.

ఇకపోతే, డి.ఇ.ఒ. పోస్టుల విషయానికి వస్తే, ప్రతి జిల్లా కేంద్రంలో ఒక డి.ఇ.ఒ. వుంటారు. దీనితోపాటు ప్రభుత్వం ఇంకా 4 పోస్టులను అదనంగా ట్రైబల్ ప్రాంతాలలో అంటే – ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలోను, అదిలాబాదు జిల్లాలోని ఉట్నూరులోను, విశాఖపట్నం జిల్లాలోని పాడేరు లోను, ఈస్ట్ గొడావరి జిల్లాలోని రంపచోడవరం లోను ఇచ్చారు. మొత్తం 27 పోస్టులలో 7 పోస్టులు ఖాళీగా వున్నాయి. మీద్వారా మంత్రిగారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. వాహనం కొత్తది అయినా డ్రైవర్ సరిగ్గా లేకుంటే ఉపయోగం లేదు. మీరు స్కూల్స్‌ను ఓపెన్ చేసినా, పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోతే ఎకడమిక్ సైడ్ కాని, అడ్మినిస్ట్రేటివ్ సైడ్ కాని అస్తవ్యస్థమై, విద్యావ్యవస్థ ఇన్‌డిసిప్లిన్‌గా మారుతుంది. దయతో మంత్రిగారు ఈ డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ క్యాటగిరీలో ఖాళీగా వున్న 30 పోస్టులను, అలాగే ట్రైబల్ ఏరియాలలో అదనంగా ఇచ్చిన 4 పోస్టులలో రంపచోడవరంలో ఖాళీగా వున్న 1 పోస్టును ఎప్పుడు భర్తీ చేస్తారు, అలాగే ఎం.ఇ.ఒ., డి.ఇ.ఒ. పోస్టులను కూడా ఎప్పుడు ఫిలప్ చేస్తారనేది స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, రాష్ట్ర.వ్యాప్తంగా 23 జిల్లాలలోను, 4 ఐ.టి.డి.ఎ. కేంద్రాలలోను కలిపి మొత్తం 27 డి.ఇ.ఒ. పోస్టులు వున్నాయి. అందులో 7 ప్లేసెస్ ఖాళీగా వున్నాయి. అందులో డి.పి.సి. ఆగస్టు 28వ తేదీనాడు నిర్ణయించాము. కొంతమంది ఎ.పి.ఎ.టి.కు వెళ్లి స్టే ఆర్డర్స్ తెచ్చుకున్నారు. అందుచేత ఫిలప్ చేయలేకపోయాము. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 114 డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులు వుంటే 45 పోస్టులు ఖాళీగా వున్నాయి. అవి డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నింపవలసినవి. ఎ.పి.పి.ఎస్.సి.ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రిక్వస్ట్ చేసాము, వారు త్వరలోనే రిక్రూట్ చేస్తారు. ఎం.ఇ.ఒ. పోస్టులకు సంబంధించి పోయిన మే నెల వరకు ప్రమోషన్లు, కౌన్సిలింగ్ ద్వారా ఎఫెక్ట్ చేసేవారం. సబ్‌సీక్వెంట్‌గా ఈ మధ్య కొన్ని వేకెన్సీలు వచ్చాయి. దాదాపుగా 69 పోస్టులు వేకెంట్‌గా వున్నాయి. 31,అక్టోబరు లోపల కౌన్సిలింగ్ నిర్వహించి ప్రమోషన్లు ఇస్తామని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ఎం.ఇ.ఒ. పోస్టుల విషయంలో మాత్రమే చాలా శ్రద్ధగా వున్నట్లుగా వుంది. వాటిని అక్టోబరు 31 లోగా ఫిలప్ చేస్తామని చెప్పారు. డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులు దరిదాపుగా 1/3 వంతు ఖాళీగా

వున్నాయి. వాటికి వారు ఏవేవో చెబుతున్నారు. వాటిని నింపడానికి డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నింపుతామని చెబుతున్నారు. ఆ పోస్టులు చాలా కీలకమైనవి. హైస్కూల్ ఇన్‌స్పెక్షన్లు, ఎగ్జామినేషన్లను వారే కండక్ట్ చేస్తారు. 35కు పైన పోస్టులు ఖాళీగా వుంటే, దాని గురించి స్పెసిఫిక్‌గా టైమ్ చెప్పలేదు. డి.ఇ.ఓ. పోస్టుల గురించి కూడా మీరు టైమ్ చెప్పలేదు. D.E.O. is the Chief Administrative Officer in the district. డి.ఇ.ఓ. లేకపోతే విద్యావ్యవస్థ ఎట్లా వుంటుంది? అవి దాదాపుగా 1/4 వంతు ఖాళీగా వున్నాయి. దానికి కూడా స్పష్టంగా సమాధానం చెప్పండి.

శ్రీమతి ఎన్.రాజ్య లక్ష్మి (వెంకటగిరి) : అధ్యక్షా, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ప్రాథమిక పాఠశాలలను, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు ఉన్నత పాఠశాలలను కనీసం సంవత్సరానికి ఒకసారైనా తనిఖీ చేసి ఉపాధ్యాయుల విద్యా బోధనా పరిస్థితిని, పాఠశాల పరిస్థితిని, విద్యార్థుల అటెండెన్స్ పరిస్థితిని, తనిఖీ చేసి పై అధికారులకు రిపోర్ట్ చేయడం ఆనవాయితీ. ఈ ప్రక్రియ ఇంతకు ముందు జరుగుతూ వుండేది. ఇప్పుడు యాన్యువల్ ఇన్‌స్పెక్షన్ జరుగుతున్నదా? లేనియెడల ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది? పాఠశాలల సంఖ్య విపరీతంగా పెరిగినందువల్ల ఈ తనిఖీ ప్రక్రియ జరపడానికి కావలసిన ఇన్‌స్పెక్టింగ్ అధికారుల సంఖ్యను పెంచుతారా లేక వున్నవారు సరిపోతారా అనేది చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనను, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును నిరంతరం పర్యవేక్షించే మండల స్థాయిలో వుండే ఎం.ఇ.ఓ. పోస్టులు ఖమ్మం జిల్లాలో చాలా వున్నాయి. భద్రాచలం నియోజక వర్గంలోన 3 ఏజన్సీ మండలాలలో సంవత్సర కాలం నుంచీ పోస్టులు ఖాళీగా వున్నాయి. సింతూరు, కూనవరం, వి.ఆర్.పురం మండలాలలో పోస్టులు ఖాళీగా వుండడంవల్ల సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యనభ్యసించే విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా వుంది. ఖాళీగా వున్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్) : డి.ఇ.ఓ. సెవెంత్ క్లాస్ కామన్ ఎగ్జామినేషన్లకు ఇన్‌ఛార్జ్‌గా వుంటారు. హైదరాబాదు నగరంలో, తిలక్‌నగర్ జోన్‌కు వి.ఎన్.మస్తానయ్య అనే ఆయన ఇన్‌ఛార్జ్‌గా వున్నారు. 2 సంవత్సరాల నుంచీ ఆయన మీద కంప్లయింట్లు వున్నాయి. టీచర్లను ఎబ్యూజ్ చేస్తున్నారు, త్రెటెన్ చేస్తున్నారు. 50 మంది స్టూడెంట్స్ వున్న స్కూల్స్‌ను ఒదిలిపెట్టి, 18 మంది మాత్రమే వున్న స్కూల్స్‌ను అలా చగేస్తున్నారు, లంచాలు తింటున్నారని పేపర్లలో కూడా వచ్చింది. దానిమీద ఎంక్వైరీ చేయిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : ఖాళీగా వున్న ఎం.ఇ.ఓ. పోస్టులన్నిటినీ అక్టోబరు 31 లోపల కౌన్సిలింగ్ నిర్వహించి ప్రమోషన్లతో భర్తీ చేయడం జరుగుతుంది. అదే విధంగా డి.ఇ.ఓ. పోస్టులకు సంబంధించి ఎ.పి.ఎ.టి. ఒక స్టే ఆర్డర్ ఇచ్చింది. దానిని వెకేట్ చేయించి పోస్టులను ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. డెప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించి, ఎ.పి.పి.ఎస్.సి.కు రిక్రూట్‌మెంట్ కోసం వ్రాయడం జరిగింది. రిక్రూట్‌మెంట్‌ను ఎక్స్‌పెడైట్ చేయమని వారికి మరొకసారి వ్రాస్తాము. మండల స్థాయిలో పాఠశాలల పనితీరును, ఉపాధ్యాయుల సూపర్‌విజన్ విషయంలో ఎం.ఇ.ఓ.లకు అసిస్ట్ చేసే విధంగా మండల రిసోర్స్ పర్సన్స్‌ను నియమించడం జరిగింది. వారి ద్వారా అటెండెన్స్ కాని, ఎకడమిక్ యాక్టివిటీస్‌ను కాని, మానిటర్ చేయడం జరుగుతున్నది. యన్యువల్ ఇన్‌స్పెక్షన్స్ ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో చేయడం జరుగుతున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.
ఉ.9.00

అదే విధంగా, రాథోర్‌గారు చెప్పినట్లు, డి.ఇ.వొ, తిలక్‌నగర్ మీద ఎంక్వయిరీ నిర్వహిస్తున్నాము. రిపోర్ట్ రాగానే చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## జంతు సంక్షేమ కమిటీల ఏర్పాటు

ప్ర. నెం: 43(2781)

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లె) , శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు) -- గౌరవనీయులైన పశుసంవ ర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని జంతువులను సంరక్షించడానికి మండల, డివిజనుల స్థాయిలో జంతువుల సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న మాట నిజమేనా?
ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

**పశుసంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి ( శ్రీ నిమ్మల క్రిష్టప్ప)**

అ) ప్రభుత్వం 30.3.98 తేదీ, పశుసంవర్ధన, మత్స్య (ఎహెచ్.3) శాఖ నెం.144 జి.ఓ.(ఆర్‌టి)ద్వారా సంబంధించిన వారందరికి ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది.
ఆ) డివిజనలు, మండల స్థాయిలో జంతువుల సంక్షేమ సంక్షేమసంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టరులందరికి ఇదివరకే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వాటిని డివిజనలు, మండల స్థాయిలలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

SMT. R.SHOBHA: Madam, the Animal Welfare Committees are formed for a good cause to protect as well as enhance the animal welfare. I thank the Government for forming these committees. Further, I would like to know who are the members who are going to constitute these Committees and how often the meetings will be convened by these Committees.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) : ఈ ప్రభుత్వం ఇంత గొప్పగా పని చేస్తుందనేది దీనినిబట్టే అర్థమవుతుంది. జి.వో. 1998 మార్చ్‌లో ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు అయింది. ఇంతవరకూ కమిటీలు కాన్‌స్టిట్యూట్ చేయలేదు. అంత గొప్పగా ప్రభుత్వం పని చేస్తుంది. జాప్యానికి కారణం ఏమిటి? మంత్రిగారు నిద్ర పోతున్నారా, డిపార్ట్‌మెంట్ నిద్రపోతోందా, ప్రభుత్వం నిద్ర పోతోందా, దయచేసి చెప్పమనండి. 2) రాష్ట్రంలో పశువుల సంఖ్య తగ్గిందా, పెరిగిందా, ఆ స్టాటిస్టిక్స్ దయచేసి చెప్పమనండి. 3) మంత్రిగారి నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌గోరంట్ల. అక్కడ పశువుల సంత జరుగుతుంది.క్రయవిక్రయాలు జరుగుతాయి. రైతులకు ఉపయోగపడేవిధంగా ఉంటే మాకు అభ్యంతరం లేదు. ప్రతీ సంతలోనూ 30, 40 లారీల లోడ్ పశువుల కళేబరాలు బెంగుళూరుకు, హైదరాబాద్‌కు పోతాయి. అది వాస్తవం కాదా? రాష్ట్రం మొత్తం గురించి అవసరం లేదు. అక్కడి వారందరికి తెలుసు. వారిని యునానిమస్‌గా కమిటి ప్రెసిడెంట్‌గా మండలానికి చేస్తాము. అక్కడయినా వారు సంరక్షించగల్గుతారా ? వాటిని కాటికి తీసుకువెళ్లకుండా సంరక్షించగలుగుతారా? రాష్ట్రంలో ఎన్నో సంతలు ఉన్నాయి. ఆ సంతలలో అక్రమంగా అంటే బాగా ఉపయోగపడేవి కూడా కాటికి తీసుకువెళ్లడం జరుగుతోంది. వాటిని ఆపడానికి వీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) ః వారు ఇచ్చిన జి.వోలో జనరల్‌బాడీఅని అన్నారు. సీరియల్ నెంః21లో 7గురు జనరల్ బాడీ మెంబర్స్ నాన్ అఫీషియల్ మెంబర్స్‌ని ఎలక్ట్ చేస్తామన్నారు. అసలు జనరల్ బాడీ మెంబర్స్ ఎవరు? ఎగ్జిక్యూటివ్ కమిటి ప్రతి క్వార్టర్‌కి కలవాలని ఉంది. వారు ఎవరు? ఈ జి.వొ.సీరియల్ నెంః4లో జీవ రక్షా సంఘం రామకృష్ణఅని అన్నారు. 23 జిల్లాలకు వారే మెంబరా? కొత్తవారిని ఎవరినయినా వేస్తారా. ఇది మంచి ఉద్ధేశ్యంతో పెట్టారు. మీటింగ్ రెగ్యులర్‌గా ఫార్మ్ చేయకపోవడంవల్ల ఈనాడు జూపార్క్‌లో 'సాకి'అనే పులి ఏ విధంగా చనిపోయింది. ఆ విషయం తెలుసు. అది ఇంతవరకూ ఏమీ తేలలేదు. మా దగ్గర హరిణివనం ఉంది. జింకలు ఉన్నాయి. మిగతా అతి తక్కువ జీవాలు ఉన్నాయి. అయితే అక్కడ పక్కనే ఉన్న మున్సిపాలిటీల చెత్త రావడంవల్ల పొల్యూట్ అవ్వడంవల్ల జంతువులు చనిపోవడం వాస్తవం కాదాఅని అడుగుతున్నాను. అదేవిధంగా, వొట్టిపోయిన వాటిని కబేళాల్లో కోయాలని చెబుతూ లేగలూ, దూడలు అటువంటివాటిని కోస్తున్నారు. వాటిని కంట్రోల్ చేయాలంటూ ఈ కమిటీలు వేశారు. ఈ కమిటీల్లో ఇందులో శ్రద్ధ ఉన్న వారిని వేస్తారా లేదా? అదే విధంగా ఈ మధ్యన ఏనుగు, నీటిగుర్రం చనిపోయాయి. వాటి గురించి చెబితే కూడా బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః అది ఫారెస్ట్ మినిస్టర్‌కి సంబంధించింది...

శ్రీ నోముల నర్సింహయ్యః తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పుడు గొర్రెలు పశువుల క్రిందకు వస్తాయనేది నాకు తెలిసింది. అయితే వాటికి వ్యాక్సినేషన్ లేక కుప్పలుకుప్పలుగా చనిపోతున్నాయి. వీటి సంరక్షణ ఏమయినా చేస్తారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్పః గౌరవసభ్యులు శోభగారు ఈ కమిటీలో ఎవరు ఉంటారని అడిగారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రెసిడెంట్, జాయింట్ కలెక్టర్ మొదటి వైస్ ప్రెసిడెంట్, ఎస్.పి సెకండ్ వైస్ ప్రెసిడెంట్, పీలా రామకృష్ణ, కార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ జీవ రక్షా సంఘం, గుంటూరు, ఆనిమల్ హజ్బెండ్రీ జాయింట్ డైరెక్టర్, జంతు సంక్షేమం పట్ల బాగా ఆశక్తి కలిగిన ఒక అనధికారవ్యక్తి సభ్యులుగా ఉంటారు. జి.వో సర్క్యులేట్ చేయడం జరిగింది. జనరల్ బాడీ సమావేశం సంవత్సరానికి ఒకసారి, కార్యవర్గ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించబడుతుంది. రఘువీరారెడ్డిగారు పశువుల సంఖ్య పెరిగిందా, తగ్గిందాఅని అడిగారు. గేదెల సంఖ్య 5 శాతం పెరిగింది. తెల్ల పశువుల సంఖ్య 2 శాతం తగ్గింది. మేకలు, గొర్రెల సంఖ్య 20 శాతం పెరిగింది. గోరంట్ల నుండి దాదాపు ప్రతీ సంతలో 30, 40 లారీలు ట్రాన్స్‌పోర్ట్ అవుతున్నాయని అన్నారు. కేవలం కళేబరాలకు పోయేవి మాత్రమే కాదు. రైతులు వ్యవసాయానికి ఉపయోగించుకునే పశువులు ట్రాన్స్‌పోర్ట్ అవుతూ ఉంటాయి. అక్కడ ఎవరినయినా మీరు ఎక్కడికి వెళుతున్నారని అడిగితే మేము వ్యవసాయానికి ఉపయోగించుకోవడానికి తీసుకువెళుతున్నామని అంటారు కానీ మేము కళేబరాలకు తీసుకుపోతున్నామని ఎవరూ చెప్పరు. ఆ సంధర్భంలో ఏమి చేయాలోవారే సలహా ఇస్తే బాగుంటుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. కమిటిని కాన్‌స్టిట్యూట్ చేయలేదని చెప్పలేదు. కొంతవరకూ చేశాము. జిల్లా స్థాయిలో అన్నీ చేశాము. 1100 మండలాల్లో దాదాపు 300 మండలాలకు చేశాము. మిగతావి త్వరగా ఫార్మ్ చేస్తాము. మామూలుగా మనకు ఉన్న చట్టం ప్రకారంగా ఏదయినా పశువులను ట్రాన్స్‌పోర్ట్ చేసేటప్పుడు కేవలం 50 శాతం ఫైన్ మాత్రమే విధిస్తున్నాము. ఆ సందర్భంలో ప్రధానంగా ఈ పశువులను ట్రాన్స్‌పోర్ట్ చేసేప్పుడు రెండు చదరపు మీటర్లకు ఒక పశువు చొప్పున లోడ్ చేయాలి. అలా రూల్స్ ఉన్నప్పుడు దానికి మించి విపరీతంగా ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్న సంధర్భాల్లో కేవలం 50 రూపాయలు ఫైన్ ఉన్న సందర్భంలో మనం ఏమి చేయాలి. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి ఈ చట్టాన్ని అమెండ్ చేయవలసిందిగా రెకమెండ్ చేయడం జరుగుతుంది. అది చేసిన తరువాత ఈ కమిటీలను సమర్ధవంతంగా నిర్వహించుకునే అవకశాం ఉంటుందనే ఉద్ధేశ్యంతో ఒక ప్రక్కన కమిటీలు కాన్‌స్టిట్యూట్ చేస్తూ ఈ ఆక్ట్‌ను అమెండ్ చేయమని రికమెండ్ చేయడం జరుగుతుందనే విషయాన్ని గౌరవసభ్యులకు తమద్వారా తెలియచేస్తున్నాను.

గొర్రెల విషయం నర్సింహయ్యగారు అడిగారు. ఎక్కడయినా స్పెసిఫిక్‌గా మందులు తక్కువగా ఉంటే చెప్పమనండి, ఆ ప్రాంతానికి ఎక్కువ మందులు ఇచ్చే విధంగా కావలసిన చర్యలు తీసుకుంటాము. ఇంద్రసేనారెడ్డిగారు గుర్రం, ఏనుగులు,పులులు గురించి అడిగారు. అటవీ శాఖకు సంబంధించినవి. ఆ ప్రశ్న వేసినట్లయితే సదరు మంత్రిగారు జవాబు చెబుతారు.
ఉ.9.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మేమడిగిన విషయానికి మంత్రి గారి నుండి సమాధానము రాలేదు. మంత్రి గారు డిస్ట్రిక్ట్ ఆనిమల్ వెల్ఫేర్ సొసైటీకి సంబంధించిన జి.ఓ. చదివారు. దాని ప్రకారంగా జనరల్ బాడీ సంవత్సరానికి ఒక పర్యాయము సమావేశమై ఏడుగురు సభ్యులను ఎన్నుకొంటారని అన్నారు. అసలు జనరల్ బాడీలో ఎవరెవరు ఉంటారు. దూడల విషయం గురించి అడిగాను. సమాధానం చెప్పలేదు. జంతు సంరక్షణ చట్టం ఉంది. ఆనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్, వైల్డ్ లైఫ్ యాక్టులు ఉన్నాయి. వీటికి సంబంధం లేదంటే ఎట్లా ?

శ్రీ జె.రత్నాకరరావు (బుగ్గారం) :- అధ్యక్ష, పశువులు, జంతువులు ముఖ్యమైనవి. వీటిని రక్షించడానికి అవసరమైన డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్కో డాక్టరు, 10, 12 ఆసుపత్రులను పర్యవేక్షించాల్సి వస్తోంది. వెటర్నరీ డాక్టర్ల పోస్టులను ఎప్పటిలోపు భర్తీ చేస్తారు.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్) :- అధ్యక్షా, పశువుల సంఖ్య 5 శాతం పెరిగిందని మంత్రి గారు చెప్పారు. రోజురోజుకి పశువుల సంఖ్య బాగా తగ్గిపోతున్నట్లు పేపర్స్‌లో చదువుతున్నాము. అడవి పందులు మాత్రం బాగా పెరుగుతున్నాయి. ఫారెస్ట్ యాక్టు ప్రకారముగా వాటిని చంపడానికి వీలు లేదు. అవి పంటలను నాశనము చేస్తున్నాయి. అవి పొలాలోకి వస్తే రైతులు విధిలేని పరిస్థితుల్లో వాటిని చంపుతున్నారు. కనీ, విని ఎరుగని కరవు పరిస్థితుల్లో పశువులను కబేళా లకు తరలిస్తుంటే 5 శాతం పశువులు పెరిగాయని మంత్రిగారు చెప్పడం అన్యాయం అని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.జయరామ్ (సింగనమల) :- అధ్యక్షా, క్రొత్తగా మంజూరైన పశువుల ఆసుపత్రులకు బిల్డింగులు లేవు. మీరు కట్టడానికి ప్రయత్నం చేస్తారా ? చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మంత్రి గారు అక్కడ నుండి అధికార్లు చెప్పిన అంకెలనే చెపుతున్నారు. అసలు పశువుల సంఖ్య తగ్గిందా ? లేదా ? చెప్పండి.

మేడమ్ స్పీకర్ :- మీ దగ్గర సమాచారం ఉంటే పంపించండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- గత 5 సంవత్సరాల క్రితం పశువుల సంఖ్య ఎంత ? నేటి సంఖ్య ఎంత ? క్యాటగిరీవైజ్‌గా చెప్పండి. లారీల్లో సేద్యానికి పశువులను తీసుకువెళుతున్నట్లు రైతులు చెపుతున్నారని మంత్రి గారు నిస్సహాయత వ్యక్తం చేశారు. అది కరెక్ట్ కాదు. రాష్ట్రములో జరుగుతున్న సంత లలో మంచి పశువులను కబేళా లకు పంపుతున్నారు. వీరు మూడు రీజియన్స్‌లో విజిలెన్స్‌ని ఏర్పాటు చేయండి. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వారిని నియమించి వీటిని కంట్రోల్ చేయండి. లేకపోతే వచ్చే 5,10 సంవత్సరాల్లో పశువులు కనిపించవు. వీటిని రక్షించాల్సిన అవసరం ఉంది.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :- అధ్యక్షా, ఇంద్రసేనరెడ్డి గారు ఎగ్జిక్యూటీవ్ కమిటీ గురించి అడిగారు. ఏడుగురు అఫీషియల్ మెంబర్సు ఎగ్జిక్యూటీవ్ బాడీలో ఉంటారు. మిగతావి వారు వారికిచ్చిన లిస్ట్ ప్రకారంగా జనరల్ బాడీలో ఉంటారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– జనరల్ బాడీ గురించి లిస్ట్‌లో ఇవ్వలేదు.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :– మీరు ఇందాకన చెపుతుంటే లిస్ట్‌లోఇచ్చిందే చదువుతున్నారు. అక్కర్లేదని అన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– జనరల్ బాడీ గురించి లిస్ట్‌లో ఇవ్వలేదు.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :– ఎవరెవరు ఉన్నారన్నది మీకు లిస్ట్ పంపిస్తాను. మీరు చూసుకోండి. గౌరవ సభ్యులు డాక్టర్స్ లేరని అన్నారు. ప్రస్తుతం ఆ సమాచారం నావద్ద లేదు. డాక్టర్స్ విషయంలో కమిటీ గురించి అడిగారు. దీనికి సంబంధించి సపరేట్‌గా ప్రశ్న వేస్తే చెపుతాను. నేడు క్రొత్తగా బిల్డింగ్స్ కట్టడానికి ప్రొవిజన్ లేదు. పశువుల ఆసుపత్రి క్రొత్తగా ప్రారంభించినప్పుడు బిల్డింగుని పంచాయితీ వారు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ విధంగా పంచాయితీ ద్వారానే ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను. విజిలెన్స్‌ని ఏర్పాటు చేయమన్నారు. దానిని పరిశీలన చేసి అవకాశం ఉంటే చస్తాను.

## వైద్యుల నియామకం విషయంలో ప్రభుత్వ విధానం

ప్ర. నెం. 44 (2245)

SARVASRI ASADUDDIN OWAISI (Charminar) , AKBERUDDIN OWAISI (Chandrayangutta) , MUMTAZ AHMED KHAN (Yakutpura) , AND SYED SAJJAD (Karwan) --- Will the Hon'ble Minister for Health, Medical and Family Welfare, be pleased to state :

a) Whether it is a fact that the Government of Andhra Pradesh had regularised 520 doctors working on Honororium ;
b) If so, the rules adopted in the year 1994 in this regard, and
c) The policy of the Government in appointment of Homoeopathy, Unani and Allopathic Doctors.

**MINISTER FOR MEDICAL AND FAMILY WELFARE (SMT. S. ARUNA )** :

a) Yes. The services of 518 daily Honororium Medical Officers only were regularised with effect fom 20-9-1994.
b) As per the G.O.Ms.No.478, H.M. & F.W. Department, ated 20-9-1994 services of such Daily Honororium Medical Officers who were working continuously for a minimum period of 5 years and had been continuing on 25-11-1993 and who had fulfilled the conditions laid down in G.O.Ms.No.212, Finance & Planning (FW.PC.III) Department, dated 22-4-1994 were regularised.
c) The present policy of the Government is to appoint doctors on Contract Basis on merit.

శ్రీ సయ్యద్ సజ్జాద్ :– అధ్యక్షా, 15.6.1989లో చీఫ్ మెడికల్ ఆఫీసరు– సూపరింటెండెంట్ ని అప్పాయింట్ చేశారు. ఆయన సీరియల్ నెం. 57. ఆయన కంటే 8 మంది సీనియర్లు ఉన్నారు. సీనియారిటీ లిస్ట్ ఉంది. ఆ 8 మందిని పరిగణలోకి తీసుకోకుండా ~~ఈ~~యన్ని అప్పాయింట్ చేశారు. అలా ఎందుకు చేశారు. ~~ఈ~~ చేసిన తప్పుని సరిదిద్దుతారా ? యునాని డాక్టర్ల పోస్టుల్లో ఎస్.సి., ఎస్.టి. బి.సి. ల రిజర్వేషన్ ఉంది. కానీ వీరు ఆ పోస్టులకు రారు. వేరే అభ్యర్థులతో ఎప్పటిలోపు మీరు భర్తీ చేస్తారని అడుగుతున్నాను.

డా. ఎస్. అరుణ :-అధ్యక్షా, ఆక్చువల్‌గా 31 యునాని డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎస్.టి. బి.సి. అభ్యర్థుల నుండి ఒక్కరు కూడా ఇంతవరకు అప్లయి చేసుకోలేదు. ఒక్క ఎస్.సి. క్యాండిడేట్ మాత్రమే అప్లయిచేసుకోవడం జరిగింది. ఆయనకు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన పోస్టులకు మూడు పర్యాయాలు నోటిఫికేషన్ ఇచ్చి రిజర్వుడు క్యాటకిరి అభ్యర్థులు ఎవరూ రానిచో, రూల్స్ ప్రకారంగా ఓ.సి.ల చేత భర్తీ చేయడం జరుగుతుంది.
గౌరవ సభ్యులు మాట్లాడుతూ సీనియారిటీని అబ్జర్వు చేయకుండా ప్రమోషన్ ఇచ్చారని చెప్పారు. వారి దగ్గర ఉన్న సమాచారాన్ని నాకు పంపితే, ఇర్రెగ్యులారిటీలు జరిగితే తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ సయ్యద్ సజ్జాద్ :- అధ్యక్షా, టైమ్ బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకొని పోస్టులను భర్తీ చేస్తే మంచిది. సూపరింటెండెంట్ ప్రమోషన్‌కి సంబంధించిన సమాచారాన్ని మంత్రి గారు మమ్మల్ని అడుగుతున్నారేమిటి ? సమాచారం వారి దగ్గర ఉండాలి. ప్రమోషన్స్ ఇవ్వడంలో తప్పు చేశారు. అది అందరికి తెలుసు. వెంటనే రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.వివేకానందరెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, హోమియోపతి, ఆయుర్వేదం, యునాని ఆసుపత్రుల్లో 1996వ సంవత్సరం నుండి, ఒక్క నెల్లూరు జిల్లాలోనే 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి మందులు కొని సప్లయి చేస్తున్నాము. ఆయుర్వేదం కి సంబంధించిన ఆసుపత్రిలో కాంపౌండరే, డాక్టరు పోస్టుకి ఇన్‌ఛార్జీగా ఉంటున్నాడు. ఈ పోస్టులను ఎప్పటిలోపు భర్తీ చేస్తారు. హెల్త్ అసిస్టెంట్ పోస్టులు 7 ఖాళీ ఉన్నాయి.
ఉ.9.20

అదేవిధంగా నెల్లూరులో టిబి మరియు సిడి ఆసుపత్రి వుంది. అది వాస్తవంగా మరణ కూపమనే చెప్పాలి. ఎందుకంటే ఆరోగ్యవంతులయిన ఎవరయినా సరే అందులోకి పోయి బయటకు వచ్చినట్లయితే తప్పక, ఖచ్చితంగా ఎయిడ్స్ తో బయటకు వస్తారు. అక్కడ టెక్నికల్, నాన్ టెక్నికల్ పోస్ట్‌లు 46 ఖాళీగా వున్నాయి . హాస్పటల్‌లో పరుపులు, మంచాలు ఏమీ లేవు. పోనీ బడ్జెటు కేటాయింపులు లేవా అంటే అటువంటిది ఏమీ లేదు. 1999-2000 సంవత్సరంలో దాదాపు రూ. 14 లక్షల బడ్జెటు యిచ్చినా ఖర్చు చేయక పోవడంతో అది ల్యాప్స్ అయిపోయింది . అలాగే 2000 సంవత్సరానికి దాదాపు రూ. 18 లక్షలు యిస్తే అది కూడా లాప్స్ అయింది. ఉద్యోగాలను భర్తీ చేయలేదు. కనీసం అక్కడ వుండే అవసరాలు కూడా తీర్చడం లేదు. మరి దీనికి బాధ్యులు ఎవరు? అక్కడి పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ఇక్కడ వున్నటువంటి యునాని, అలోపతి ఆసుపత్రులలో రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయి ? అదే విధంగా జిల్లాలలోని అనేక ప్రాంతాలలో డాక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. పేదలు, ఎస్.సి.; ఎస్.టిలు వైద్యం చేయించుకోవాలన్నా సరైన మందులు, డాక్టర్స్ లేని పరిస్థితులు వున్నాయి. నా నియోజక వర్గంలో భద్రాచలం ఏజన్సీ ప్రాంతాలలో నాలుగు డాక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. మరి వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను. వారు మా నియోజక వర్గం వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. కనుక అక్కడి డాక్టర్స్ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి (కదిరి) :- అధ్యక్షా, డాక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలా మేము విజ్ఞప్తి చేసిన తరువాత కొన్ని చోట్ల డాక్టర్స్‌ను వేయడం జరిగింది. అయితే ఆ పోస్టులలో జాయిన్ అయిన డాక్టర్స్ వెంటనే డెప్యుటేషన్ మీద మరో చోటకు వెళ్లి పోతున్నారు. పోస్టుల భర్తీ చేశారు కానీ, డాక్టర్స్ మరో చోటకు వెళుతున్నారు. సాలరీలు మాత్రం యిక్కడ తీసుకుంటున్నారు. కనుక మరల మేము కొత్త డాక్టర్స్ కావాలని అడిగే అవకాశం వుండటం లేదు. కనుక అలా అవసరం వున్న వారిని ఆ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి బదిలీలు చేయండి. అప్పుడు మాకు కొత్త డాక్టరు వచ్చే అవకాశం

వుంటుంది. అయినా ఈ విధంగా డెప్యుటేషన్స్ మీద పని చేయడాన్ని క్యాన్సిల్ చేసి, అవసరం అయితే మరొకరిని భర్తీ చేస్తే బాగుంటుందని, అలా చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు ః- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో కాంట్రాక్ట్ బేసిస్‌లో డాక్టర్స్ రిక్రూట్ చేయబడుతున్నారు అన్నారు. they are recruiting doctors. అదే విధంగా ప్రస్తుతం ఎంతమంది ఈ కంట్రాక్ట్ బేసిస్‌లో పని చేస్తున్నారు? తరువాత మంత్రి గారు చెప్పినప్పుడు 518 మందికి ఉద్యోగాలు యివ్వడం జరిగిందని చెప్పారు. పర్మినెంట్ చేశామని చెప్పారు. దానిలో ఎస్.సి.లు ఎవరూ రాలేదు అన్నారు. ఎందుకు ఈ విధంగా నెగ్లిజెన్స్ జరిగింది? ప్రభుత్వపరంగానా, పబ్లిసిటీ లేకపోవడం మూలంగానా తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. జి.ఉమ (తెనాలి) ః- అధ్యక్షా, ఈనాడు మనకు ఏ హాస్పటల్స్‌లో అయితే ఎక్విప్‌మెంట్ వుందో అక్కడ స్పెషలైజేషన్ చేసిన డాక్టర్స్ వుండటం లేదు. ఒక వేళ వున్నా ఎక్విప్‌మెంట్ వున్న దానికి సంబంధించిన డాక్టర్స్ వుండటం లేదు. వేరే వారు వుంటున్నారు. ఆ విధంగా వైద్య సేవలు సరిగా అందక పోవడం వల్ల ఎక్విప్‌మెంట్ వృధాగా పడి వుంటోంది. కనుక దీని మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటారన్న విషయాన్ని తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా .ఎస్.అరుణ ః- అధ్యక్షా, సభ్యులు వివేకానంద రెడ్డిగారు టి.బి. హాస్పటలుకు సంబంధించి అడిగారు. అది యాక్చ్యువల్‌గా ఈ ప్రశ్నకు సంబంధించింది కాదు. కనుక వారు వేరే ఫార్మ్‌లో వచ్చినట్లయితే సమాధానం యివ్వగలుగుతాను. Madam Speaker, with regard to marks awarded for recruitment of medical officers, out of 100 marks 90 marks will be allotted to the marks obtained in qualifying examination, diploma for 4 years and 10 marks for the waiting period and one mark for each year of waiting after completion of BAMS, BHMS, subject to the maximum of 10 marks for selection. The age limit for the candidate is 45 years for OCs and 45 years for SCs and STs. . Madam Speaker, similar procedure is being fllowed for filling up vacancies with regard to Allopathy also. ఇక డాక్టర్స్ విషయంలో 20 సెంటర్స్‌లో డాక్టర్స్‌కు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి అడిగారు. ఆ తరువాత యిటువంటి పరిస్థితి యునాని హాస్పిటల్సుకు ఎందుకు వచ్చింది అన్నారు. చాలా వరకు ఈ వైద్యాన్ని ఎస్.సి., ఎస్.టి.లు తీసుకునే పరిస్థితి లేదు. ఎక్కువగా ఈ వైద్యాన్ని ముస్లిమ్స్ ప్రిఫర్ చేస్తారు. కనుక దీనిలో ఓసిలు ప్రిఫర్ చేస్తారు తప్ప వేరే కారణాలు ఏమీ లేవు.

ఉమ గారు స్పెషలైజేషన్ చేసిన డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ గురించి అడిగారు. అది దీనికి సంబంధించింది కాదు కనుక వేరే విధంగా వచ్చినట్లయితే సమాధానం యిస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు రాజయ్యగారు వారి నియోజక వర్గంలో డాక్టర్స్ ఎంతమంది వున్నారని అడిగారు. మేము ఈ పోస్టులను రాష్ట్రంలో జిల్లా వైడ్‌గా భర్తీ చేయడం జరిగింది. మొత్తం 441 పోస్టులు. మరి జిల్లా వైడ్‌గా మేము 200 పోస్టులు భర్తీ చేయడం జరిగింది ఈ పోస్టులు ఏ ప్రాంతంలో ఎన్ని అన్నవి తెలియజేయాలంటే చాలా సమయం అవుతుంది. శ్రీకాకుళంలో 26 పోస్టులు యిచ్చాము. ఖమ్మ జిల్లాలో 20 పోస్టులు ఫిలప్ చేశాము. ఆ పోస్టుల భర్తీ విషయమై డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషనుకు అధికారం యిచ్చాము. కలెక్టరు, డి.ఎమ్.హెచ్.ఓ అందరూ కూర్చుని పోస్టులను భర్తీ చేయాలి .అందులో కొన్ని యిబ్బందులు వున్నాయి. అయినా వెంటనే శ్రద్ధ తీసుకుని చేయవలసిందిగా చెప్పాము. ఎందుకంటే ముఖ్యంగా ట్రైబల్ ఏరియా మలేరియా ఎఫెక్టెడ్ ప్రాంతము. ఖమ్మం జిల్లాలో డాక్టర్ల పోస్టులను తొందరలోనే ఫిలప్ చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు పెద్దలు సెంటర్ మార్చమని అడిగారు. వారు అందుకు అప్లికేషన్ యిచ్చినట్లయితే, సెంటర్‌ను మార్చడానికి లోకల్ పీపుల్ అబ్జెక్ట్ చేయక పోతే మాకు మార్చడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. We will examine and consider his request.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, మా తాలూకా హెడ్ క్వార్టర్ వెంకటాపురంలో మలేరియా మూలంగా ఇద్దరు గర్భిణీ స్త్రీలు చనిపోయారు. ఇప్పటి వరకు మా ప్రాంతంలో డాక్టర్ల నియామకం జరగలేదు. వెంకటాపురం, జీడిగుప్పం లలో హోమియోపతి ఆసుపత్రులలో డాక్టర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఆ పోస్టులు భర్తీ చేయబడలేదు. మంత్రి గారు 15 రోజులలో భర్తీ చేస్తామని మా వద్దకు వచ్చినపుడు హామీ యిచ్చారు. ఇంతవరకు ఆ పోస్టులు భర్తీ చేయబడలేదు.

డా. ఎమ్.తిప్పే స్వామి :- అధ్యక్షా, మంత్రి గారు డాక్టర్ల పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఎక్కడ అవసరమయితే అక్కడ అప్లికేషన్స్ వచ్చిన వారికి యిచ్చామన్నారు. రిజర్వేషన్స్‌ను అలా ఎందుకు వుంచలేదు అంటే అభ్యర్థులు లేరనీ,ఎవరూ అప్లికేషన్స్ వేయలేదనీ, అప్లికేషన్స్ పెట్టిన వారికి పోస్టులను యివ్వడం జరిగిందనీ అన్నారు. అయితే ఇందులో ఒక సమస్య వుంది. అది రిజర్వేషన్స్‌ను పాటించక పోవడం . అయితే ఈ పద్ధతి ప్రకారం ఈ పోస్టులను ఎంత కాలం కంటిన్యూ చేస్తారు? తరువాత మళ్లీ వీటిని పర్మినెంట్ చేస్తారా? అలా చేసినట్లయితే ఎస్.టి లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.

డా.ఎస్. అరుణ :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడా ఎటువంటి అవకతవకలూ జరగలేదు. ఎక్కడయినా ఎవరైనా లేని పక్షంలో బ్యాక్‌లాగ్ పోస్టులను.... we will examine and do that. ఇవన్నీ 100 శాతం మూడు సంవత్సరాల కాలం ఆ డాక్టర్లు పని చేయవలసి వుంటుంది. వారు కంటిన్యూ అయినట్లయితే కంపల్సరీగా రెగ్యులరైజ్ చేయాల్సి వుంటుంది. లేకపోతే లేదు. చేయాలా వద్దా అన్నది ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. After examining the cases, we would decide as to whether regularise them or not.

## విజయనగరం జిల్లాలో అటవీ అభివృద్ధి పథకాలు

ప్ర . సెం .45 (2971)

సర్వశ్రీ ఎమ్.శివున్నాయుడు (పార్వతీపురం) , పి.సాంబశివరాజు (సతివాడ) , ఎస్.విజయ రామ రాజు (నాగూరు) , టి.సన్యాసి అప్పల నాయుడు (గజపతినగరం) , పి.జగన్ మోహన రావు (బొబ్బిలి) -- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయ నగరం జిల్లాలో 1999-2000, 2000-2001 లలో సామాజిక అడవుల పెంపకం, వన సంరక్షణ సమితులు, వాటర్ షెడ్ పథకాలు మొదలయిన వివిధ అటవీ పథకాలకు కేటాయించిన మొత్తం ఎంత?
ఆ) పై కాలంలో సదరు పథకాలకు అందిన కేంద్ర గ్రాంట్స్ మొత్తం ఎంత?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు )**

అ) విజయనగరం జిల్లాలో, సామాజిక అడవులు, వన సంరక్షణ సమితులు, వాటర్ షెడ్ పథకం మొదలయిన వివిధ అటవీ అభివృద్ధి పథకాలపై ఖర్చు చేసిన మొత్తం .

| సంవత్సరం | ఖర్చు చేసిన మొత్తం (రూ. లక్షలలో ) |
| --- | --- |

| | |
|---|---|
| 1999-2000 | 244.264 |
| 2000-2001 | 268.927 |

ఆ) పై పథకాలకు సదరు కాలంలో సంవత్సర వారీగా అందిన కేంద్ర గ్రాంట్ల మొత్తం ఈ క్రింది విధంగా ఉంది.

| సంవత్సరం | ఖర్చు చేసిన మొత్తం (రూ. లక్షలలో ) |
|---|---|
| 1999-2000 | 16.304 |
| 2000-2001 | 43.225 |

ఉ.9-30

శ్రీ ఎం .శివున్నాయుడు: అధ్యక్షా, విజయనగరం జిల్లాలో వనసంరక్షణ సమితులు, సోషల్ ఫారెస్టు, వాటర్ షెడ్ పథకాలకు మంజూరు అయిన నిధులు సక్రమంగా వినియోగం కాలేదు. దానికి కొన్ని విషయాలు మీ ద్వారా తెలియపర్చుకుంటున్నాను. ఫారెస్టు మంత్రిగారు మీ నియోజకవర్గాలలో జరుగుతున్నటువంటి వనసంరక్షణ సమితులు, సోషల్ ఫారెస్టు, వాటర్‌షెడ్ ప థకాల అభివృద్ధి గురించి పరిశీలించి తగు సూచనలు ఇవ్వవలసిందిగా ఎంఎల్ఏలు అందరికి ఏప్రియల్, 2000 సంవత్సరంలో లెటరు వ్రాశారు. అభివృద్ధిలో భాగం పంచుకోడానికి మంత్రిగారు మాకు ఉత్తరం వ్రాస్తే సంబంధిత అధికారికి గుర్తు చేసి మా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియపర్చండి, మేము పాలుపంచుకుంటామని మేము ఉత్తరం ద్వారా కోరినా 6 నెలలు అయిన మాకు సమాచారం లేదు. పార్వతిపురం ఐటిడిఏ మీటింగ్‌లో డిఎఫ్ఒను ప్రశ్నించగా జరిగిన ఆలస్యానికి క్షమించండి తప్పకుండా నిధులు బోగట్టా గురించి తెలియచేస్తామని చెప్పడం జరిగింది. 3 నెలలు అయినా మాకు సమాచారం ఇవ్వనందున మొట్టమొదటి డిడిఆర్‌సి మీటింగ్ రోజున సోషల్ ఫారెస్టుకు మంజూరు అయిన నిధులు సద్వినియోగం కాలేదని ఈనాడు దిన పత్రికలో ప్రచురించడం జరిగింది. దానిని గుర్తు చేసి డిడిఆర్‌సి మీటింగ్‌లో నిలదీసి ఈ 8 కోట్లరూపాయలు నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారు, ఏ రకంగా ఏ నియోజకవర్గంలో ఖర్చు పెట్టారు కోరినా మాకు తగిన సమాచారం ఇవ్వకుండా వారం, 10 రోజులలో మిమ్ములను తీసుకొని వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను మాకు చూపిస్తామని చెప్పడం జరిగింది. ఇంతవరకు ఆ కార్యక్రమం మీద స్పందించ లేదు. పర్యావరణ పరిరక్షణకు గిరిజనులు అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్న పరిస్థితిని అధికారులు స్వార్థం కొరకు వాడుకొంటున్న పరిస్థితిని గురించి మీకు తెలియపరుస్తున్నాను. మా విజయనగరం జిల్లాలో ఈ 8 కోట్ల రూపాయలు నిధులను ఏ రకంగా ఖర్చు పెట్టారు. ఏ ప్రాంతాలో ఖర్చు పెట్టారు తగిన సమాచారాన్ని అందించడానికి ఒక ఉన్నతాధికారి ద్వారా ఎంక్వైరీ జరిపించడం ద్వారా మాకు భోగట్టా ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు: అధ్యక్షా, ఈ రెండు సంవత్సరాలలో సుమారు 713 లక్షల రూపాయలు విజయనగరం జిల్లాలో అడవుల అభివృద్ధి చేయడం కోసం ఖర్చు చేయడం జరిగింది. విజయనగరం జిల్లాలో 189 వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది. 13 వేల మంది సభ్యులతో అడవులు అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాలను విమర్శించవచ్చు కాని కొన్ని వాస్తవాలను ఒప్పుకోవలసిన అవసరం ఉన్నదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. రాష్ట్రం మొత్తం మీద 6,700 వన రక్షణ సమితులు వుంటే వీటి అన్నీటిని ఇన్‌స్పెక్టు చేయడం అవదు కాబట్టి ఏ ప్రాంతంలో ఉన్న వన సంరక్షణ సమితులు ఆ ప్రాంతంలో ఉన్న ఎంఎల్ఏలు ఇన్‌స్పెక్టు చేసి అక్కడ లోటు పాట్లు మాకు తెలియపరిస్తే వెంటనే యాక్షన్

తీసుకుంటామని గౌరవ సభ్యులందరికి లెటర్సు రాస్తే అందులో నాకు 11 లెటర్సు మాత్రమే వచ్చాయి. వెంటనే వాటి మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది అని మనవిచేస్తున్నాను. వాస్తవం మనం మాట్లాడుకుంటే వారి రిపోర్టు వచ్చిన వెంటనే డిపార్టుమెంటు విజిలెన్సు ద్వారా చెక్అప్ చేస్తున్నాము. అంతేకాకుండా డిపార్టుమెంటు నుంచి స్పెషల్ పార్టీస్ ఏర్పాటు చేశాము. అవసరం అయినప్పుడు విజిలెన్సు ఎన్ఫోర్సుమెంటు ద్వారా చేయిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే ప్రారంభించిన నీరు మీరు కార్యక్రమం స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా వారు జరిగిన పనులలో 6 శాతం పనులు స్వయంగా చెక్అప్ చేయడం జరిగింది. కంకరెంటు ఆడిట్, రెగ్యులర్ ఆడిట్ చేస్తున్నాము ఏక్కడైనా అవకతవకలు జరిగి వుంటే నా దృష్టికి తీసుకొనిరండి మాకు ఉన్న ఏజెన్సీ ద్వారా ఎంక్వైరీ చేయిస్తాము. వేరే ఎవరితో అయిన ఎంక్వైరీ చేయమంటే వారి పేరు చెప్పండి వారిచేత ఎంక్వైరీ చేయించడానికి సిద్దంగా ఉన్నామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .శివున్నాయుడు: అధ్యక్షా, నేను మంత్రిగారు పంపిన ఉత్తరాన్ని సంబందిత అధికారికి తెలియపర్చి మీ మంత్రిగారి సమాచారం ప్రకారం మీరు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారో మాకు సమాచారం ఇవ్వండి మాకు అనుభవం ఉన్న ప్రకారం సలహాలు ఇస్తామని చెప్పడం జరిగింది. కాని దానికి వారు స్పందించలేదు. డిడిఆర్సి మీటింగ్లో మంత్రి శ్రీ పెద్దిరెడ్డిగారు తీవ్రంగా స్పందించి ఇది మంచి సంప్రదాయం కాదు శాసన సభ్యులు అడిగిన దానికి తగిన సమాధానం చెప్పండి. తగిన బోగట్టా ఇవ్వకపోవడం మంచి సాంప్రదాయం కాదు అన్నారు. మొదటి మీటింగ్లోనే పెద్దిరెడ్డిగారిని సంబందిత అధికారిని హెచ్చరించడం జరిగింది. ఈ తేదీకి కూడా స్పందన లేదు. విజయనగరం జిల్లాలో సుమారు 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన వివరాలు ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారో తమకు చూపించాలి. మేము వెళ్లి చూస్తాము అక్కడ జరిగిన తప్పులు సభకు తెలియపరుస్తాము. మంత్రిగారిని శంకించడం కాదు సంబందిత అధికారి బాధ్యత లేకుండా చేస్తున్న వ్యవహారాన్ని నేను సభ ద్వారా వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టు ఆ లెటరు నాకు అందలేదని వారే ఒప్పుకుంటున్నారు. జిల్లాలో ఉన్నటువంటి డిఎఫ్ఓ కు లెటరు ఇచ్చానని చెబుతున్నారు. తప్పనిసరిగా జిల్లాలో ఉన్నటువంటి శాసన సభ్యులందరికి ఎన్ని వన రక్షణ సమితులు ఉన్నాయి,ఏ కార్యక్రమాలు చేపట్టాము, ఎంత ఖర్చు పెట్టాము. ఆ వివరాలు అన్నీ కూడా తప్పనిసరిగా శాసన సభ్యులకు పంపించే ఏర్పాటు చేస్తామని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

## దీన్దయాళ్ అట్కర్ ప్రోత్సహాయక యోజన క్రింద టెక్స్టైల్ ప్రోసెసింగ్ యూనిట్

ప్ర. నెం . 46(3225)

శ్రీ గద్దెబాబురావు, శ్రీ డి. ఉమామహేశ్వరరావు -- గౌరవనీయులైన చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నేతకారుల కోసం మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే నిమిత్తం దీన్దయాల్ హత్కర్గ్ ప్రోత్సాహన్ యోజన క్రింద రాష్ట్రానికి 50 కోట్ల రూపాయల టెక్స్టైల్ ప్రాసెసింగ్ యూనిట్ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం నిజమేనా?
ఆ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో వున్నది?

**చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ పి. భూమన్న)**

అ) లేదండి, అయినప్పటికీ నేతకారుల కోసం మార్కెటింగ్ సహాయంతో పాటు, వివిధ పథకాల మంజూరు కోసం దీన్‌దయాల్ హత్‌కర్గ్ ప్రోత్సాహన్ యోజన్ క్రింద 21.63 కోట్లరూపాయలు వ్యయంతో ఒక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపడమయిత. దీనికి అదనంగా, దీన్‌దయాల్ హత్‌కర్గ్ ప్రోత్సాహన్ యోజన క్రింద 67.20 లక్షల సిరిసిల్లలో ఒక ప్రాసెసింగ్ యూనిటును నెలకొల్పడానికి, అంతేకాకుండా రెండు సంవత్సరాలలో 45 కోట్ల రూపాయలు వ్యయంతో ఆప్కోపునర్‌వ్యవస్థీకరణ కోసం కూడా ప్రతిపాదనలు పంపడ మయింది.

ఆ) 21.63 కోట్ల రూపాయలు ప్రతిపాదానకు 11.17 కోట్లరూపాయలు మొత్తం కేంద్ర ప్రభుత్వ వాటాగా వుంది. ఇందులో 4.33 కోట్ల మొత్తాన్ని ఇప్పటికే విడుదల చేయడమయితే. మిగిలిన మొత్తాన్ని విడుదల చేసే విషయం ప్రాసెస్‌లో వుంది. అదీ విధంగా 10.46 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ వాటలో 7.40 కోట్లరూపాయలు మొత్తాన్ని విడుదల చేయడానికి ఉత్తరువులు జారీ చేయడమయింది. మిగిలిన మొత్తానికి సంబంధించిన విషయం ప్రాసెస్‌లో వుంది.

ఆప్కో పునర్‌వ్యవస్థీకరణకు సంబంధించిన ప్రతిపాదన కోసం, రాష్ట్ర ప్రభుత్వం మొదటి సంవత్సరానికి మాచింగ్ గ్రాంటు నిమిత్తం ఇప్పటికే 11.50 రూపాయలు మొత్తాన్ని విడుదల చేసింది. కేంద్రప్రభుత్వ వాటాకు సంబంధించిన నిధుల విడుదల విషయం ప్రాసెస్‌లో వుంది.

ఉ.9.40

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, పవర్‌లూమ్స్ వచ్చిన తరువాత చేనేత కుటుంబాలు, చేనేత సొసైటీల పరిస్థితి కొంత ఇబ్బందికరంగా తయారవ్వటం జరిగింది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో నైపుణ్యం కలిగిన చేనేత కుటుంబాలు చాలా ఎక్కువగా ఉన్నాయన్న విషయం తమకు కూడా తెలుసు. చీపురుపల్లి నియోజకవర్గంలో పొందూరు, ఎచ్చర్ల నియోజకవర్గంలోని బంతులకోడూరు చేనేత కార్మికులచే నేయబడే వస్త్రాలకు భారతదేశంలోనే ప్రాముఖ్యత ఉన్నది. గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు ధరించే బట్టలు కూడా పొందూరు లేక బంతులకోడూరువే అయి ఉంటాయని అనుకుంటున్నాను. కేంద్రమంత్రి ధనుంజయ కుమార్‌గారు మన రాష్ట్రానికి వచ్చి చంద్రబాబునాయుడుగారితో సమావేశమైనప్పుడు దీన్‌దాయల్ హత్‌కర్గ్ ప్రోత్సాహన్ యోజన్ క్రింద రూ. 50 కోట్లు ఖర్చుపెట్టటానికి ఒక ప్రతిపాదన పెట్టారని తెలిసింది. పత్రికల్లో కూడా ఈ విషయం ప్రచురించబడింది. ఆ ప్రాసెస్ ఎంతవరకు వచ్చింది? మంత్రిగారు సమాధానం చెబుతూ రూ.21.63 కోట్ల వ్యయమయ్యే కొన్ని ప్రతిపాదనలు పంపించటం జరిగిందని చెప్పారు. ఆ ప్రతిపాదనల్లో ఏమేమి ఉన్నాయి? ఏయే జిల్లాలకు ఎంతెంత ఇచ్చారు? రూ.21.63 కోట్లలో ఇప్పటివరకు ఎంత రిలీజ్ చేశారు? ఒకవేళ రిలీజ్ చేయకపోతే త్వరితగతిన ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. భూమన్న (ఆదిలాబాద్) : అధ్యక్షా, సుమారు రూ.21.7 కోట్ల ప్రపోజల్స్ దీన్‌దాయల్ హత్‌కర్గ్ ప్రోత్సాహన్ యోజన్‌కు సంబంధించి కేంద్రానికి పంపించటం జరిగింది. ఏయే అంశాల క్రింద ఎంతెంత ప్రపోజల్స్ పంపించటం జరిగిందని వారు ప్రశ్నించారు. మార్జిన్ మనీ క్రింద రూ.85 లక్షలు , లూమ్స్ అండ్ డేటా యాక్సెసరీస్ సప్లై క్రింద రూ.97 లక్షలు, వీవర్స్ ట్రైనింగ్ కొరకు రూ.198 లక్షలు, వాటర్ ఎఫ్లుయెంట్ ప్లాంట్ కొరకు రూ.5.5 లక్షలు, డయింగ్ ఎక్విప్‌మెంట్ కొరకు రూ.136 లక్షలు, డిజైన్ డెవలప్‌మెంట్ కొరకు రూ.164 లక్షలు, మార్కెటింగ్ అసిస్టెన్ కొరకు రూ.865 లక్షలు, మొత్తం సుమారు రూ.21.7 లక్షలు విలువైన ప్రపోజల్స్ పంపించటం జరిగింది. ఇందులో 4.33 కోట్లు ఇప్పటివరకు రిలీజ్ చేయటం జరిగింది. ఇప్పటివరకు ఆప్కో రీస్ట్రక్చర్ చేయుట కొరకు ప్రభుత్వ షేర్ క్రింద రూ.11 కోట్లు విడుదలచేయటం జరిగింది. అంతేకాకుండా గౌరవసభ్యులకు తెలియచేసేదేమంటే గత శాసనసభ సమావేశంలో ప్రైమరీ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఇబ్బందులకు గురవుతున్నాయని గౌరవసభ్యులు తెలియచేసిన మీదట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆప్కోకు రెండు సంవత్సరాలనుండి ఇవ్వవలసిన అప్పు రూ.25.85 కోట్లను ఒక్క నెల రోజుల లోపల అందరికీ డిస్బర్స్ చేయటం జరిగింది.

ఈవిధంగా అప్‌డేటెడ్ పేమెంట్స్ ఆప్కో హిస్టరీలోనే ఎప్పుడూ జరగలేదు. గతంలో కనీసం 6 నెలల బ్యాలెన్స్ ఉంచి మిగిలినది ఇస్తూండేవారు. పేమెంట్స్ అప్‌డేట్ చేయటంవల్ల 300 శాతం సేల్స్ పెరిగాయి, ఎక్స్‌పెండిచర్ తగ్గింది. ఇప్పటివరకు రూ.4 కోట్ల సేల్స్ ఉండగా కరస్పాండింగ్ పీరియడ్‌లో రూ.12 కోట్ల సేల్స్ జరిగింది. కరస్పాండింగ్ పీరియడ్‌లో రూ.24 లక్షలు లాభాలు ఆర్జించటం జరిగింది. ఇప్పుడు అది లాభాల దిశలో పయనిస్తోంది. రూ.30 కోట్ల ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్స్ ప్రైమరి వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఇవ్వటం జరిగింది. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ వాడే గుడ్డను తప్పనిసరిగా ఆప్కోనుండే కొనుగోలు చేయాలని ఖచ్చితమైన ఆర్డర్స్ ఇవ్వటం జరిగింది.

## కోర్టు సమన్లను ప్రైవేటు పార్టీల ద్వారా అందచేయుట

ప్ర. నెం.47 (2689)

సర్వశ్రీ ఎన్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) , కాగిత వెంకటరావు (చీపురుపల్లి) , పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) , బండారు సత్యనారాయణమూర్తి (పర్వాడ) , పి. వరలక్ష్మి (విశాఖపట్నం) , ఎన్. ప్రసన్నకుమార్‌రెడ్డి (కోవూరు) , డి. ఉమామహేశ్వరరావు, రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , జి. ఉమ. -- గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పోలీసు కానిస్టేబుళ్లపై పెరిగిన పనిభారాన్ని తగ్గించి శాంతిభద్రతల నిర్వహణలో వారిసేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వీలుగా ఇకముందు కోర్టు సమన్లను, వారెంట్లను అందచేసే పనిని ప్రైవేటు పార్టీలకు అప్పగించేందుకు ప్రభుత్వంవద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
ఆ) సమన్లను అందచేసేటపుడు పోలీసు సిబ్బంది అవినీతి చర్యలకు పాల్పడుతున్న విషయం నిజమేనా?
ఇ) అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఏ దశలో ఉన్నది?

**హోంశాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):**

అ) అవునండీ. పోస్టల్‌శాఖ / కొరియర్ / ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సమన్లను అందచేసే విషయం పరిశీలనలో ఉన్నది.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

డా. జి. ఉమ: అధ్యక్షా, శాంతిభద్రతలను కాపాడటం పోలీసు కానిస్టేబుళ్ల ప్రధాన బాధ్యత. అయితే కోర్టు సమన్లు, వారెంట్లు అందచేయటంలో వారిని ఉపయోగించుకోవటంవలన వారి సాధారణ విధి నిర్వహణలో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈవిధంగా కానిస్టేబుల్స్‌ను ఉపయోగించటంవల్ల ఎంతమంది సిబ్బంది కొరత ఏర్పడింది? అదేవిధంగా నాన్‌బెయిలబుల్ వారెంట్స్ అందచేయటం కోసం ఎటువంటి సిస్టమ్‌ను అవలంభించదలచారో మీద్వారా తెలియచేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, డిపార్ట్‌మెంట్‌లో ఈ ఇంపార్టెంట్ ఎక్సర్‌సైజ్‌ను చేయటం జరిగింది. ఇప్పుడు ఉన్న టోటల్ మేన్ పవర్‌ను ఏవిధంగా ఉపయోగించటం జరుగుతుందనే విషయంలో డీటెయిల్డ్ ఎక్సర్‌సైజ్ చేయగా ఆ సందర్భంలో

ఇది బయటకు రావటం జరిగిం. సమన్లు జారీచేయటానికి సుమారు 2,500 నుండి 3,000 మంది పోలీసులను రాష్ట్రం మొత్తంలోగల 1,573 పోలీసు స్టేషన్లలో ఉపయోగించటం జరుగుతోంది. రిజిష్టర్‌పోస్ట్‌వంటి పోస్టల్ డిపార్ట్‌మెంట్ సేవలద్వారా, ప్రైవేటు వ్యక్తుల సర్వీస్ తీసుకోవటం ద్వారా, తేూ రాబోయే కాలంలో కంప్యూటర్స్ విరివిగా వాడకంలోకి వస్తున్నాయి కాబట్టి ఇ.మెయిల్ ఉన్నవారికి ఆ ఇ.మెయిల్ ద్వారా ఆయా పనులను నిర్వర్తించేట్లు చేసి కానిస్టేబుళ్లను తగ్గించి వారిని శాంతిభద్రతల పరిరక్షణలో పాలుపంచుకునేవిధంగా చేసే విషయాన్ని పరిశీలిస్తున్నాము. ఇందుకు హైకోర్ట్ పర్మిషన్ కావాలి. వారి అనుమతి తీసుకుని రూల్స్ ఛేంజ్‌చేసి ఈ ప్రకారం చేసినట్లయితే ఎగ్జిస్టింగ్ సిస్టమ్‌కు అదనంగా ఇది ఉంటుంది కాబట్టి మిగిలిన మేన్ పవర్‌ను ఇతర కార్యక్రమాలకు వాడుకోవటానికి వీలుంటుంది. ఈ ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. ఇది పరిశీలనలోఉన్నది.

## రాష్ట్రంలో గ్రేడ్ – 1 మునిసిపాలిటీలలో క్లబ్బులకు లైసెన్సులను జారీచేయుట

ప్ర.సెం. 48 (2351)

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) , శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) -- గౌరవనీయులైన మునిసపల్ పరిపాలనా శాఖామంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని గ్రేడ్ – 1 మునిసిపాలిటీలలో క్లబ్బులకు లైసెన్సులను జారీచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వానికి వచ్చే అదనపు ఆదాయం ఎంత?

**మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి (శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నేను ఏమడిగానో నాకే అర్థంకావటంలేదు. నేను ఎక్సైజ్ శాఖామంత్రిగారికి ప్రశ్న వేశాను. గ్రేడ్ – 1 మునిసిపాలిటీల్లో బార్ లైసెన్స్ గురించి ఎక్సైజ్ శాఖామంత్రిగారికి ప్రశ్న వేశాను. అది మునిసిపల్ శాఖామంత్రిగారికి పోయింది. ఇదెట్లా ఉందంటే, ''ఎద్దు ఈనింది, గాట్లో కట్టేయండి'' అన్నట్లు ఉంది.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: ప్రశ్నలో బార్ క్లబ్బులకు లైసెన్సుల జారీ విషయమై అడగలేదు. ఆవిధంగా అడిగినట్లయితే ఎక్సైజ్ మినిష్టర్‌గారు దీనికి సమాధానం ఇచ్చి ఉండేవారు గ్రేడ్ – 1 మునిసిపాలిటీల్లో క్లబ్బులకు లైసెన్స్‌లగురించి అడిగినందువల్ల నేను సమాధానం ఇవ్వవలసి వచ్చింది.

## స్వాతంత్ర్య సమర యోధుల పింఛను మంజూరుకి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు

ప్ర.సెం. 49(2799 -S)

SRI GOWTHU SYAM SUNDER SIVAJI (Sompeta) -- Will the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that applications for sanction of pension submitted by Freedom Fighters in the State are still pending for disposal; and

(b) If so, the details thereof?

MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):

(a) Yes Madam.

(b) There are about 14,808 cases of Freedom Fighters' pension are pending at various levels as on 31-08-2001. These cases are inclusive of both State Scheme and Central Scheme, called Swatantra Sainik Samman Pension Scheme.

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి: అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి ఎంత కాలం అయినదో నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు. మీరు కూడా ఫ్రీడమ్ ఫైటర్స్ ఫ్యామిలీనుండే వచ్చారు. అర్థ శతాబ్దం దాటింది, క్రొత్త శతాబ్దంలోకి వచ్చాము. అయినప్పటికీ ఈనాటివరకు భారీ సంఖ్యలో 14,808 అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయని మంత్రిగారు తెలియచేశారు. ఏవిధంగా చూసినా అప్లికెంట్ ఏజ్ 75 సంవత్సరాలవరకు ఉంటుంది. ఈ 14,808 మందిలో ఎంతమంది బ్రతికి ఉన్నారో, ఎంతమంది చనిపోయారో బహుశా వివరాలు ఉండి ఉండవు. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్ పరిశీలనకు పంపినప్పుడు లేదా శాంక్షన్ అయినప్పుడు వారు బ్రతికి ఉన్నారో లేదో తెలుస్తుంది. వారి భార్యల పరిస్థితి దయనీయంగా ఉన్నది. నా ప్రశ్న ఏమంటే ఇంకా గవర్నమెంట్ అప్లికేషన్స్ ఎంటర్‌టైన్ చేస్తుందా? కనీసం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉన్నవి ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని అన్నీ క్లియర్ చేసే ఉద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా, లేదా? కేంద్రప్రభుత్వం వద్ద ఉన్నవి కూడా రాష్ట్ర ప్రభుత్వం పర్స్యూ చేసి వాటిని కూడా ప్రయారిటీ బేసిస్ మీద తీసుకోవటానికి అవకాశం ఉన్నదా, లేదా? చాలావరకు ఈ స్టాటిస్టిక్, స్టేటస్ ట్రిక్స్ అనాలో ఏమో అర్థంకావటంలేదు, మాత్రం ఇస్తున్నారు. రిజల్ట్ ఓరియంటెడ్ స్టాటిస్టిక్స్ ఇస్తే బాగుంటుంది. ఈనాటికీ ఆ ఫ్రీడమ్ ఫైటర్స్ అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయంటే ఒకసారి ఆలోచించాలి. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి పూర్తిచేయాలని, చేస్తారని ఆశిస్తున్నాను.

ఉ. 9.50

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: అధ్యక్షా స్టేట్ పెన్షన్స్‌కు సంబంధించి పెండింగ్ లిస్ట్ చూస్తే ఐదు ఉన్నాయి. ఐదు అప్లికేషన్లు మాత్రమే ఉన్నాయి. మాకు కూడా బాధగా ఉంది. Because the country owes a great duty towards them. Recently the Government of India has sent in five batches a few thousand applications. ఇది అక్కడికీ, ఇక్కడికీ నడుస్తున్నది. We can request the Government of India to speed up because they are in the evening of their lives. అన్యాయం జరుగుతోందనే బాధ మాకు కూడా ఉంది. స్టేట్‌కు సంబంధించిన ఈ ఐదు అప్లికేషన్లు రూల్స్ పరిధిలోకి వచ్చి డిజర్వింగ్ అయితే ఖచ్చితంగా చేస్తామని గౌ.శాసన సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో మెదడువాపు వ్యాధి నివారణ

ప్ర. సెం. 50 (2441)

సర్వశ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) , కె. హరిబాబు (విశాఖపట్నం) -- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గుంటూరు, అనంతపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో మళ్లీ వ్యాపించిన మెదడువాపు వ్యాధివల్ల ఎనిమిదిమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు వ్యాధిని నివారించడానికి ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన శాశ్వత చర్యలు ఏవి?

**డా. ఎస్. అరుణ :**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

డా.కె.లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, I am sorry to bring to your notice.ఎందుకంటే మొదటి ప్రశ్నకు నో అని సమాధానం చెప్పారు. The second question is whether permanent measures were proposed to be taken by the Government for the prevention of the said disease. పర్మనెంట్ మెజర్స్ తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అంటే డజ్ నాట్ అరైజ్ అన్నారు. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నుండి నవంబర్, డిసెంబర్ నెల వరకు పసి పిల్లలు ఈ వ్యాధికి గురయి మరణిస్తున్నారు. వందల సంఖ్యలో ఈ డిసీజ్‌కు గురై చనిపోతున్న కేసులు నమోదవుతున్నాయి. ప్రధానంగా గుంటూరు, అనంతపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో లాస్టియర్ కూడా దేరార్ కేసెస్. 42 మంది చనిపోయారు. కొన్ని ఆధారాలు దృష్టిలో పెట్టుకొని మేము ఈ ప్రశ్న వేస్తే సింపుల్‌గా డజ్ నాట్ అరైజ్ అంటూ ఈ రాష్ట్రంలో ఈ డిసీజ్ లేదన్నట్లు చెప్పడం భావ్యం కాదు. దయచేసి ఆ విధంగా ఏదో అధికారులు పంపిన జవాబులకు ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరించకుండా దానిని సీరియస్‌గా తీసుకుంటే బాగుంటుంది. గత పది సంవత్సరాలుగా కనీసం మూడు నుండి నాలుగు వందల మంది పసి పిల్లలు చనిపోయారు. మొన్న కూడా కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప, వరంగల్ జిల్లాలలో 42 మంది వరకు పిల్లలు చనిపోవడం జరిగింది. ప్రభుత్వం నుండి ప్రాపర్ కో-ఆర్డినేషన్ లేకపోవడం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తున్నది. గతంలో ఈ వ్యాధికి సంబంధించిన వ్యాక్సీన్‌ను హిమాచల్‌ప్రదేశ్ నుండి మనం దిగుమతి చేసుకుంటున్నామని, దానివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందువల్ల నేరుగా చైనా నుండి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు గౌ.ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. దాని గురించి ఏమి ప్రయత్నాలు చేశారు? అదేవిధంగా మన రాష్ట్రంలోనే ఈ వ్యాక్సీన్‌ను తయారు చేయడానికి కేంద్రం నుండి అనుమతి పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాబట్టి అటువంటి ఆలోచన ఏమైనా ఉన్నదా? ఉంటే ఏమేరకు ఆచరణలోకి వచ్చింది? ఈ వ్యాధి సోకిన పిల్లల సంరక్షణ కోసం బాలికా సంరక్షణ పథకం క్రింద ఒక భీమా సౌకర్యాన్ని కల్పిస్తామని చూడా చెప్పడం జరిగింది. ఆ భీమా సౌకర్యం ఇప్పటివరకు ఎంతమందికి కల్పించడం జరిగింది. అదేవిధంగా పందుల పెంపకం ద్వారా జీవనం కొనసాగించే వారికి ఆ వృత్తికి బదులుగా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు CMEY, DWACRA, D.R.D.A. ద్వారా ఆర్థిక సహాయం కల్పించి రెహాబిలిటేట్ చేస్తామని కూడా చెప్పడం జరిగింది. అంతే కాకుండా వారికి పట్టణ పరిధికి ఆరు కిలోమీటర్ల దూరంలో నివాససౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ విధమైన వాటికోసం హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోనూ ఇంకా రాష్ట్రంలోని ఇతర జిల్లాలలోనూ తీసుకున్న చర్యలేమిటో తెలుపవలసిందిగా కోరుతున్నాను.ఈమధ్యన ఒక దిన పత్రిక దోమల వ్యాప్తి గురించి వాటి నిర్మూలన గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేవిధంగా కృషి చేస్తున్నది. కాని ఇటువంటి కృషి ప్రభుత్వం కూడా తీసుకుంటే బాగుంటుంది. ఆ దిశలో ప్రభుత్వం కృషి చేయవలసివుందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఈ సెప్టెంబర్ నుండి రాబోయే జనవరి వరకు దోమల బారిన పడి ప్రజలకు ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశముంది. కాబట్టి వాటి నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా.ఎస్.అరుణః రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ఈ డిసీజ్ వల్ల ఎనిమిది మంది చనిపోయారని చెప్పటం జరిగింది. కాని ఆ డెత్స్‌ను మేము వెరిఫైచేయించాము. అవి టి.బి., మెనింజైటిస్‌తో జరిగినట్లు తేలింది. అంతేకాని ఈ జపనీస్ ఎన్‌సెఫలిటీస్‌వల్ల చనిపోలేదని తేలింది. ప్రభుత్వం ఈ విషయంలో చాలా శ్రద్ధ వహిస్తుంది. ఈ జపనీస్ ఎన్‌సెఫలిటీస్ 1871లో ఫస్ట్ టైమ్‌జపాన్‌లో ఐడెంటిఫై చేయటం జరిగింది. వంద సంవత్సరాల తరవాత 1973లో వెస్ట్‌బెంగాల్‌లో ఈ ఎపిడమిక్ డిసీజ్ రావటం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 1979లో ఈ ఎపిడిమిక్ డిసీజ్ స్టార్ట్ అయినది. గత 23 సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం ఇది వస్తోంది. దానితో 5,500 మంది పిల్లలు ఈ జబ్బుకు గురికావటం జరిగింది. 1,025 మంది ఈ జబ్బుతో మరణించటం జరిగింది. అయితే గత 10 సంవత్సరాలనుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల రానురాను మరణాల సంఖ్య తగ్గిపోతుంది. ఈ సంవత్సరం చాలా సీరియస్‌గా తీసుకోవటం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్‌లో నేషనల్ వర్క్‌షాప్ కండక్ట్ చేశాము. దానిలో ఐ.సి.ఎమ్.ఆర్., ఎన్.ఐ.సి.డి.నుండి ఎక్స్‌పర్ట్స్ వచ్చి ఈ సమావేశంలో పాల్గొనటం జరిగింది. దానిలో ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయటం జరిగింది.

మెదడు వాపు వ్యాధికి కారణమైన పందులకు సంబంధించి మనరాష్ట్రంలో 50,000 మంది పందుల పెంపకంద్వారా జీవనోపాధి పొందుతున్నట్లు తెలుస్తున్నది. పందుల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్న వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మెదడువాపు వ్యాధి మరణాలగురించి గత సంవత్సరం ఒక కేసు కూడా నమోదుకాలేదు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఒక కేసైనా నమోదు కాలేదు. అనుమానం వస్తే సీరంతో వెరిఫై చేస్తాము.వి.బి.ఆర్.ఐ.కి పంపించటం జరుగుతోంది. అందులో పాజిటివ్ రాలేదు. గౌరవసభ్యులు దోమలగురించి చెప్పారు. ఇది కొన్ని జిల్లాలకే పరిమితమైనది. 783 మండలాలను రిస్క్ మండలాలుగా గుర్తించడం జరిగింది. అందులో 1067 గ్రామాలుఈ జపనీస్ఎన్‌సఫలిటీస్ రిస్క్ గ్రామాలుగా చెప్పడం జరిగింది. ఆ గ్రామాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేయడం జరిగింది.636 గ్రామాలలో పైరత్రిన్ స్ప్రే చేయడం జరిగింది. 779 గ్రామాలలో ఫాగింగ్ చేయడం కూడా జరిగింది. ఈ విధంగా దోమల నిర్మూలనకు కూడా చర్యలు తీసుకోవటం జరిగింది. నివాస ప్రాంతాల నుండి పందులను దూరంగా తరలించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విధంగా తగిన చర్యలు తీసుకోవడం కోసం ప్రతి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఉ 10.00

చాలా చోట్ల వీటిని పాటిస్తున్నారు. జె.ఇ. కేసులను అనుమానించిన వెంటనే ఆసుపత్రుల్లో చేర్పించవలసిందిగా మీడియా ద్వారా విస్తృతమైన ప్రచారాన్ని ఈ 15 జిల్లాల్లో చేయడం జరిగింది. నివాస ప్రాంతాలలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నాం . జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, ఫీల్డ్ స్టాఫ్ అందరూ కూడా ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకుంటున్నారు. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో గాని, మండల్ లెవెల్‌లో గాని, గ్రామ లెవెల్‌లోగాని అన్ని చోట్ల కూడా కాన్ఫరెన్స్‌లు పెట్టుకుని మాట్లాడుకుంటున్నారు. అనుమానం ఉన్న ప్రాంతాలకు సిఎస్ఎఫ్ ను తీసుకొచ్చి బ్లడ్ సీరమ్ పీరియాడికల్ శాంపిల్స్ సేకరించి విబిఆర్ఐ కి పంపించడానికి, ఈ సంవత్సరం వీటికి కావలసిన కిట్స్ అన్నీ కూడా ఐజిజి, ఐజిఎం ల ద్వారా తొందరగా ప్రొక్యూర్ చేసుకుని దగ్గర పెట్టుకోవడానికి నీలోఫర్ కు చెందిన న్యూరో ఫిజీషియన్ డా. నర్సింహారావు గారు చాలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం మరింత జాగ్రత్తతో రాష్ట్రం మొత్తంలో కూడా బెల్లడోనా ను మూడు పర్యాయాలు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. జూలై 30,31 మరియు ఆగస్ట్ 1,2001నాడు ఇచ్చాం . అలాగే కాల్కేరియం కార్బాయి మొత్తం రాష్ట్రంలో రెండు నుంచి పదిహేను సంవత్సరాల లోపు వుండే 2.8 కోట్ల పిల్లలందరికీ కూడా పల్స్ పోలియో ఏవిధంగా ఇచ్చామో అదే విధంగా అందరికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా ట్యుబర్‌క్లిం కూడా ఇచ్చాము. నెక్స్ట్ బూస్టర్ డోస్ క్రింద సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 2.8కోట్ల పిల్లలకు హోమియో బెల్లడోనా ఇవ్వడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నాం . గత సంవత్సరం లేదు, ఈ సంవత్సరం

ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఉత్తర ప్రదేశ్‌లో ఇప్పటికే 250 మంది పిల్లలు చనిపోయారు. ఇంకొక స్టేట్‌లో వంద డెత్ కేసులు నమోదు అయ్యాయి. ఇటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో లేదు. ఛీఫ్ సెక్రటరీ గారు వీడియో కాన్ఫరెన్స్ పెట్టిన ప్రతిసారీ ముఖ్యంగా ఈ కమ్యూనికబుల్ డిసీజెస్ జె.ఇ. తదితర వాటి గురించి స్ట్రెస్ చేస్తూ, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఛీఫ్ మినిస్టర్‌గారు, కేబినెట్ సభ్యులు కేబినెట్ మీటింగులో కూర్చున్నపుడు కూడా ఈ జె.ఇ . గురించి మాట్లాడుతూ వచ్చాం. రాష్ట్రం మొత్తం మీద అయిదుగురు ఐఏఎస్ ఆఫీసర్స్‌కు, ఒక్కొక్కరికి మూడు జిల్లాలు ఎలాట్ చేసి జె.ఇ.పరిస్థితిని చూడమని పంపించాం . అలాగే గంబూషియా ఫిష్‌ను ప్రతి జిల్లాకు ఒక లక్ష చొప్పున పంపిణీ చేయడం జరిగింది. దోమలను కంట్రోలు చేయడానికి కావలసిన మలాథియాన్, యాంటీ లార్వల్ ఆపరేషన్స్ కావలసిన బేటెక్స్, ఫాగింగ్ ఆపరేషన్స్‌కు కావలసిన మెటీరియల్స్ అన్నీ కూడా డిస్ట్రిక్ట్స్‌లో స్టాక్ చేశాం .

అదే విధంగా వాక్సినేషన్ గురించి గౌరవ సభ్యులు అడిగారు. లక్ష్మణ్‌గారు మీరు హైదరాబాదులోనే వుంటారు కాబట్టి I am asking you to go and see in districts like Anantapur, Kurnool and Chittoor how encephalitis was prevented. ఎండేమిక్ వాక్సినేషన్ సేకరణకు చాలా ఎఫర్ట్ చేశాం ఈ సంవత్సరం . 71వేలు మామూలు రోటీన్‌గా చేస్తాం . ఈ సంవత్సరం ఇనీషియల్‌గా ప్రొక్యూర్‌మెంట్‌కు వెళ్లాం . వాళ్లు ఒక పది లక్షల డోసెస్ ఇస్తామని చెప్పారు. రెండు లక్షల డోసులు అల్‌రెడీ వచ్చేశాయి. చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూర్ జిల్లాల్లోని రిస్క్ మండలాల్లో రెండు నుంచి పదిహేను సంవత్సరాల లోపు పిల్లలకు అల్‌రెడీ వాక్సినేషన్ స్టార్ట్ చేశాం . ఇంకా ఎనిమిది లక్షల డోసెస్ రావాలి, అది కూడా వస్తుంది. ఉత్తర ప్రదేశ్, అస్సాంలో ఇప్పటికే చాలా మరణాలు చోటు చేసుకున్నాయి.

ఇకపోతే రిహాబిలిటేషన్ మేము అల్‌రెడీ స్టార్ట్ చేశాం . అయితే దీనికి సంబంధించి కరెక్ట్ ఇన్‌ఫర్మేషన్ లేదు. ఐ విల్ ఫర్నిష్ ఇట్. పందుల పెంపక దారులకు గొర్రెలను ఇవ్వడానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నాం . Any how, I will furnish the total information to the Honourable Members in this regard.

## నల్లమడ నియోజకవర్గంలో కొన్ని మండలాలలో ఎం.ఆర్.ఒ. కార్యాలయాల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్ర. నెం. 50-ఎ (3551-ఆర్)

SRI PALLE RAGHUNADHA REDDY -- Will the Minister for Revenue be pleased to state:

(a) whether there are any proposals to construct M.R.O. offices in Aamadaguru, Tanakallu and Nalla Cheruvu Mandals in Nallamada Constituency of Anantapur district; and
(b) if so, the stage at which they stand?

**SRI P. ASHOK GAJAPATHI RAJU :**

(a) Yes Madam.
(b) While the building at Aamadaguru has reached roof level, the remaining two (2) offices would be taken up after securing necessary land which is in progress.

## విజయనగరం జిల్లా నెల్లిమర్ల పి.హెచ్.సి. లో వైద్యులను, సిబ్బందిని నియమించుట

స్వల్ప వ్యవధి ప్ర. నెం . 50-బి (3553-జె)

సర్వశ్రీ పి. సాంబశివరాజు, ఎ. రామనారాయణరెడ్డి (రాపూరు) -- గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయనగరం జిల్లా నెల్లిమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 1994లో 30 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఇంతవరకు స్థాయిని పెంచిన ఈ ఆసుపత్రికి అవసరమైన డాక్టర్లను, సిబ్బందిని నియమించకపోవడానికి గల కారణాలేమిటి?
ఇ) వారిని ఎప్పుడు నియమిస్తారు?

**డా.ఎస్.అరుణ**

అ) అవునండీ
ఆ మరియు ఇ) ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

శ్రీ పి. సాంబశివరాజుః అధ్యక్షా, ఈ ఆసుపత్రికి స్టాఫ్‌ను పోస్ట్ చేస్తామని గౌరవ మంత్రిగారు పోయిన బడ్జెట్ సమావేశాల్లో హామీ ఇచ్చారు. సుమారు రూ.80లక్షలతో బిల్డింగ్ కట్టారు. ఆసుపత్రిలో వుండే ఈక్విప్‌మెంట్ అంతా వేస్ట్ అయిపోతోంది, అందుచేత తప్పకుండా స్టాఫ్‌ను ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు చేయలేదు. ఈ మధ్య నెల్లిమర్లలో ఒక మెడికల్ కాలేజ్ మంజూరు అయింది, దాని కన్‌స్ట్రక్షన్ కూడా అవుతోంది. స్టాఫ్‌ను, డాక్టర్స్‌ను పోస్ట్ చేసి, వారికి పేమెంట్ చేసి, ముఖ్యంగా మందులు ఇచ్చి ఆ హాస్పిటల్‌ను మెయిన్‌టెయిన్ చేయమని గౌరవ మంత్రివర్యులకు దరఖాస్తు చేయడం జరిగింది కనుక దాన్ని పరిశీలిస్తారా? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎస్.అరుణః అధ్యక్షా, నెల్లిమర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచడం జరిగింది. రూ.40లక్షలు సిబ్బందికి, అప్‌గ్రెడేషన్‌కు శాంక్షన్ చేయడం జరిగింది. దాని ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అక్కడ ఒక మెడికల్ కాలేజీ కివ్వడం జరిగింది. యాక్చువల్‌గా ఒక మెడికల్ కాలేజీకి కొన్ని సెంటర్స్‌ను ఎడాప్ట్ చేసుకోమని చెబుతున్నాం . అది కూడా పరిశీలనలో వుంది. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి అవకాశం వుంటే చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

MADAM SPEAKER : Question Hour is over.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

డా. ఎం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, జీరో అవర్‌కు ముందు ఒక స్పెషల్ మెన్షన్ చేస్తున్నాను.

MADAM SPEAKER: After Bill is introduced you will be allowed for Special Mention.

Now, all the papers are deemed to have been laid on the table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

(1) A copy in each of the Annual Report of A.P.Pollution Control Board for the years 1998-99 and 1999-2000, in compliance with Section 39(2) of Water (Prevention and Control of Pollution) Act, 1974 and Section 35(2) of Air (Prevention and Control of Pollution) Act, 1981.

(2) A copy of the Tenth Annual Report of A.P.Beverages Corporation Limited for the year 1996-97 in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay.

## ప్రభుత్వబిల్లులు

## 2001, భారతీయ స్టాంపు (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు

SRI P.ASHOK GAJAPATHI RAJU (MINISTER FOR REVENUE): Madam, I beg to move:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

డా . ఎం .వి . మైసూరారెడ్డిః మేడమ్ స్పీకర్, ఇటీవల ఉపాధ్యాయుల నియామకం కోసం డిఎస్‌సి నిర్వహించడం జరిగింది. ఆ ప్రశ్నలకు సంబంధించి మొదటి కీ విడుదల చేశారు. అందులో తప్పులున్నాయని చెప్పి నిపుణులతో ఒక కమిటీ వేసి వాటిని సరిచేసి మళ్లీ ఫైనల్ కీ రిలీజ్ చేశారు. అందులో కూడా అయిదు ప్రశ్నలకు సంబంధించి తప్పులు దొర్లాయని ఉపాధ్యాయులుగా నియమించబడే చాలా మంది అభ్యర్థులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. భావి భారత పౌరులను తయారుచేసే ఉపాధ్యాయులకు సంబంధించిన కీ లో తప్పులు చోటు చేసుకున్నాయి. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. వాటిని సరిదిద్దుతారా?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, డిఎస్‌సి-2001 కి సంబంధించిన ఫైనల్ కీ ను రిలీజ్ చేయడం జరిగింది. అయితే అందులో ఎస్‌జిటి పోస్టులకు సంబంధించి అయిదు ప్రశ్నల విషయంలో కొంత డిస్ప్యూట్ వున్నట్లు అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దాని మీద వరుసగా మూడు రోజులు ఎక్స్‌పర్ట్స్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ అయిదు ప్రశ్నల మీద ఫైనల్‌గా ఎక్స్‌పర్ట్స్‌తో , టీచర్స్‌తో అందరితో మాట్లాడి ఫైనల్‌గా డిపార్టుమెంటు యొక్క స్టాండ్ ఈరోజు ప్రెస్ ద్వారా తెలియజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

10.10

డీటెయిల్స్ అన్నీ ఈ రోజు ప్రెస్‌కు ఇస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః రెక్టిఫై చేసి ఇస్తారా? లేక నోటీస్ ఇస్తారా?

శ్రీ కడియం శ్రీహరిః ఆ ఐదు ప్రశ్నల పైన విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని, ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ తీసుకొని ఫైనల్‌గా ప్రెస్‌కు ఇస్తాము.

## జీరో అవర్

శ్రీ బి.సారయ్య (వరంగల్) : అధ్యక్షా, గౌరవ విద్యా లైబ్రరీ విద్యా శాఖామంత్రిగారికి సంబంధించినది. 579 లైబ్రరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పదకొండు సంవత్సరాల నుంచి భర్తీ చేయకుండా తేది.12-12-97న ఒక జిఓ తయారు చేయడం జరిగింది. ఈ మధ్య గ్రంథాలయ అధ్యక్షులు 1031 పోస్టులు ఖాళీగా ఉన్నట్టుగా ప్రకటించడం జరిగింది. గత సెప్టెంబరు శాసనసభ సమావేశాలలో గౌరవ గ్రంథాలయ శాఖా మంత్రిగారు రు.1000ల చొప్పున తాత్కాలిక ఉద్యోగ నియామకాలు చేస్తామని మంత్రిగారు చెప్పడం జరిగింది. కాని లైబ్రరీ కోర్సు చదివిన నిరుద్యోగులు ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది ఉన్నారు. వారి ఉపాధి కొరకు ఆ పోస్టులను భర్తీ చేసినట్లయితే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. నిరుద్యోగులందరూ రఘువీరా రెడ్డిగారిని, మమ్ములను కలిసి చెప్పడం జరిగింది. గౌరవ మంత్రిగారు , వారికి ఉపాధి కల్పించే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా నోట్ చేసుకోవడం జరిగింది. చర్య తీసుకుంటాము.

శ్రీ బి.సారయ్య : ఈ మధ్య రాజీవ్ ఫౌండేషన్, గ్రామాలలో లైబ్రరీస్‌కు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం దీని పైన శ్రద్ధ తీసుకొని వెంటనే చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్ః అధ్యక్షా, నేను చెప్పేది అందరికీ తెలిసిన విషయమే. ఈ విధాన సభలో నామినేటెడ్ మెంబర్స్‌తో కలిపి 295మంది సభ్యులున్నారు. వేల మంది కార్ల మీద ఎమ్ఎల్ఏ స్టిక్కర్సు అంటించుకొని తిరుగుతున్నారు. మిస్ యూజ్ ఎక్కువ అవుతుంది. కాబట్టి పార్లమెంటులో మంచి పద్ధతి ఉంది. ఆ విధంగా నెంబరింగ్ వేసి, ఫ్యామిలీ పాసెస్ వేరేగా పెట్టి ఎమ్ఎల్ఏలతో సంతకాలు తీసుకొని చేస్తే బాగుంటుంది.

SRI Y. RAMAKRISHNUDU: That matter is purely under the purview of the Hon'ble Speaker.

MADAM SPEAKER: I will look into it.

جناب سید سجاد- سکریٹریٹ میں ایک قدیم مسجد جس کا نام ہاشمی مسجد ہے - وہاں پر ایک نئی بلڈنگ بنائی جارہی ہے -اس مسجد کی لائٹ کاٹ دی گئی ہے اور پانی کا پائپ بھی کاٹ دیا گیا ہے -حکومت اس مسجد کو شہید کرنا چاہتی ہے - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری لائٹ بحال کی جائے اور پانی کا پائپ جو کاٹا گیا ہے اس کو پھر سے لگا دیا جائے اور اس مسجد کو شہید نہیں کرنا چاہئے-

جناب این محمد فاروق - میں اس مسجد کے مسئلہ پر چار مرتبہ بات کر چکا ہوں -اس مسجد کو شہید نہیں کیا جائیگا -اور جو لائٹ کاٹ دی گئی ہے اس کو بحال کر دیا جائیگا اور پانی کا پائپ جو کاٹ دیا گیا تھا اس کو پھر سے لگا دیا جائیگا-

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం నడిపే పెద్దలు చాలా అటెన్షన్‌తో అర్థం చేసుకోవలసిన సమస్య. ఈ ప్రాంతీయ ఉద్యమాలకు సంబంధించి 1969 నుంచి 1972 వరకు ప్రాణాలు పోగొట్టుకొని ప్రత్యేక తెలంగాణా కోసం పోరాడితే, తేది.21-9-73నాడు సిక్స్ పాయింట్ ఫార్ములా ఏర్పాటు చేశారు. 32వ రాజ్యాంగ సవరణ తరువాత తేది22-3-84లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. దాని తరువాత ఆఫీసర్స్ కమిటీని వేసిన తరువాత ఎన్‌జిఓస్ రిప్రజెంటేషన్సు మేరకు తేది 5-12-85లో ఇది ఖచ్చితంగా వెనుకబడ్డ ప్రాంతానికి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని వెనుకబడ్డ ప్రాంతాల ఉద్యోగాల విషయంలో చెప్పారు. ఇది 1985 తరువాత 610జి.ఒ. తేది. 30-12-95నాడు విడుదల అయింది. ఇది రిట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌గా తీసుకొని , పదహారు సంవత్సరాలుగా ఉన్న ఖాళీలను పూడ్చాలని ఆ జీఓలో ఉన్న సారాంశం . దీనికి సంబంధించి పదోన్నతి విషయంలో కాని, ఉద్యోగ నియామకాలలో కాని అనేక రకాల అవకతవకలు జరిగి అల్లాడుతున్న పరిస్థితి ఉంది. దానిని గురించి ఆలోచించాలనే పరిస్థితికి వచ్చింది. దీనికి సంబంధించి ఈ నాడు ఉన్న ఈ ప్రాంతీయం వాదం రావడానికి ప్రధానమైన కారణం . డిపార్టుమెంట్సులో వచ్చే ప్రమోషన్సు విషయంలో, నియామకాలలో అనేక అవకతవకలు జరిగాయి. సమసమాజం కోసం ప్రాణాలు అర్పిస్తామంటున్నారు. సాగునీరు లేక ఉపవాసాలతో ఆకలి చావులు ఛస్తున్నారు. ఫ్లోరిన్ నీటితో అనేకఇబ్బందులు పడుతున్నారు. దీనిని ఏ రకమైన స్పందనతో అమలు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేశారు. దానిని ఇప్పటి వరకు అమలు చేయలేదు. వారికి అన్యాయం జరుగుతుంది. కాబట్టి దీనిని వెంటనే పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడుః వారు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబందిత మంత్రిగారికి తెలియచేస్తాము.

శ్రీ కలిదిండి రామచంద్ర రాజు (ఉండి) ః అధ్యక్షా, గత రబీ సీజన్‌లో రైతులకు గిట్టుబాటు ధర లభించక చాలా నష్ట పోవడం జరిగింది . ముఖ్యమంత్రిగారు దీని మీద చాలా శ్రద్ధ తీసుకున్నారు. టార్గెట్ ఎక్కువ తీసుకువచ్చారు. అయినా, కూడా ఎఫ్‌సిఐ వల్ల రాష్ట్రంలో ఉన్న మొత్తం రైతులందరికీ గిట్టుబాటు ధర లభించలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ కమిటీలలో నిల్వ చేసుకుంటే ఎనభై శాతం రుణాలు ఇస్తారు, రెండు మాసాల వడ్డీ లేదు అని అన్నా కూడా రైతులు నిల్వ చేయడానికి ప్రయత్నం చేయలేదు. దానికి కారణమేమిటంటే టార్గెట్ పూర్తి అయితే ఈ ధాన్యం కొనరని, రైతులు ధాన్యాన్ని కల్లాలలోనే అమ్ముకోవడం జరిగింది. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ వస్తుంది. ఇది వర్షాకాలంలో వస్తుంది. దానికి మనం ఇప్పటి నుంచే ప్రయత్నం చేసి ఎఫ్‌సిఐని రైతుల దగ్గర నుంచి కనీస గిట్టుబాటు ధర వచ్చేట్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత సీజన్‌లో 1001 కనీసం రు.270లు లేక రు.300లు అమ్మి చాలా నష్టపోయారు. ప్రస్తుతం ఇప్పుడు రు.470లు అమ్ముతుంది.

ఉ.10.20

స్వర్ణమసూరి కెజి . బియ్యం రు . 18కి అమ్ముతున్నారు . పోయిన బడ్జెట్ సమావేశంలో రు . 9 కెజి. అంటె కూడా ఎవరూ కొనలేదు . అది ఈనాడు ఎంత పెరిగింది అంటె రెట్టింపు అయింది . దానిని నిత్యావసర దుకాణాల ద్వారా అమ్మితే వినియోగదారులకు న్యాయం జరుగుతుంది . ఈరకంగా వదిలివేస్తే రైతులకు ఎవరు కూడా గిట్టుబాటు ధర ఇవ్వరు . సీజన్‌లో చిన్న రైతుల దగ్గర తీసుకుని, ఎకువ ధరకు అమ్ముకోవచ్చని కొనడం జరుగుతున్నది . రైతులకు సీజన్‌లో గిట్టుబాటుధర లేదు . ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను .

డా. ఎన్ . సుధాకరరావు (చెన్నూరు) ః అధ్యక్షా, మీద్వారా రెవిన్యూశాఖ మంత్రిగారికి ఒక చిన్న విషయాన్ని చెప్పదలచుకున్నాను . చెన్నూరు నియోజకవర్గంలో 6 మండలాలు వున్నాయి . మూడు మండలాలలో – హెడ్‌క్వార్టర్సులో బిల్డింగ్సు వున్నాయి . ఇంకా, మిగతా మండలాలలో స్టార్టు అయి ఆగిపోయాయి . నెల్లికుదురు మండలంలో, హె డ్

క్వార్టరులో ఎంఆర్‌వొ ఆఫీసు స్టార్టు అయి 5 సంవత్సరాలు అయింది . ఇంకా పూర్తి కాలేదు . ప్లాస్టరింగు ఇంతవరకు పూర్తికాలేదు . అందుకని, రెవిన్యూ మంత్రిగారు త్వరగా వాటిని చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్‌: గౌరవశాసన సభ్యులు తెలియచేసింది నోటు చేసుకున్నాను . సంబంధిత మినిష్టరుగారికి పాసు ఆన్ చేస్తాను .

శ్రీ సున్నం రాజయ్య : ఇఎస్‌ఐకి సంబంధించిన డైరెక్టరు అవినీతి, మరియు నాగార్జున యూనివర్సిటి టీచింగు అసిస్టెంట్సు ఆందోళన చేస్తున్నారు .

## అర్జీల సమర్పణ

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి , డా . ఎం .ఎస్ . పార్థసారథి మరియు శ్రీ జె . రత్నాకరరావు అర్జీలను సమర్పిం చారు .

మేడమ్ స్పీకరు : నౌ టీ బ్రేక్ ఫర్ 10 మినిట్స్ .

( ఉ . 10 . 24 ని . లకు టి . విరామం కొరకు సభ వాయిదా పడింది .)

----

**(The House re-assembled at 10.39 a.m. )**

(Sri M.V.Krishna Rao in the Chair)

## ప్రకటన

### బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up for consideration on 20th September, 2001 and the amendments to the Bills will be received upto 5.00 p.m. today, the 19th September, 2001.

1. The Andhra Pradesh Societies Registration Bill, 2001
   (as reported by the Select Committee)
   (L.A.Bill No.11 of 2001)
2. The Andhra Pradesh Infrastructure Development Enabling Bill, 2001
   (L.A.Bill No.35 of 2001)
3. The Andhra Pradesh Income Tax on Goods into Local Areas Bill, 2001
   (L.A.Bill No.40 of 2001)
4. The Andhra Pradesh Tax on Luxuries (Amendment) Bill, 2001
   (L.A.Bill No.41 of 2001)
5. The Andhra Pradesh Sales Tax (Settlement of Disputes) Bill, 2001
   (L.A.Bill No.42 of 2001)
6. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2001
   (L.A.Bill No.43 of 2001)
7. The Andhra Pradesh District Boards (Amendment) Laws Bill, 2001
   (L.A.Bill No.36 of 2001)
8. The Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2001
   (L.A.Bill No.37 of 2001)
9. The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2001
   (L.A.Bill No.38 of 2001)
10. The Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2001
    (L.A.Bill No.39 of 2001)

Now, statement by the Hon'ble Minister for Home.

ఉ. 10.40

## హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

### 18-9-2001 న కొన్ని జిల్లాలో ఎఫ్.సి.ఐ. మరియు సి.డబ్లు.సి. గోదాముల వద్ద జరిగిన సంఘటనల గురించి

SRI T. DEVENDER GOUD : The C.P.I.(M) and its affiliated Organisation Rythu Cooli Sangham, gave a call to seize the godowns of F.C.I., C.W.C. on 18-9-2001 demanding free distribution of food grains. In pursuance of the call, the cadres of the above Organisations staged dharnas at the godowns in the State. At certain places like Mahaboobnagar, Nalgonda, Visakhapatnam, the cadres tried to gate crash into the godowns. They tried to force the employees to come out leaving the work. At this stage, police had to intervene and prevented them. At certain places like Mahaboobnagar and Visakhapatnam, the agitators were dispersed using mild force. At Visakhapatnam, police pushed back the agitators who were trying to break open the gates. In this connection about 1348 persons were arrested in the State.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:-అధ్యక్షా, ఇల్లీగల్‌గా, ఇర్రెగ్యులర్‌గా గోడౌన్స్ బ్రేక్ ఓపెన్ చేసే ప్రయత్నం చేయడం అయితే కరక్టు అనేది ఎవరూ అనరు కాని అటువంటి పరిస్థితులు క్రియేట్ అవుతున్నాయి. విపరీతంగా ఆకలి చావులు, ఆత్మ హత్యల నేపధ్యంలో పనులు లేవు. రైతు కూలీలకు ఒక పక్క పని లేకుండా అలమటిస్తుంటే చాలా ఎక్కువగా గోడౌన్స్‌లో స్టాక్స్ ఉన్నాయి. ఎలుకలకు, పందికొక్కులకు ఇవి నిలయం అయ్యాయి. 60 మిలియన్ టన్నుల స్టాక్స్ మొత్తం భారతదేశంలో గోడౌన్స్‌లో నిల్వ ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల మూడు లక్షల టన్నులు కానీ అందులో కొంత క్లారిఫికేషన్ వచ్చింది

కాని 1.50 లక్షల టన్నులు కానీ ఫుడ్ ఫర్ వర్క్ అన్నారు. ఒక కార్యక్రమం మొదలు పెట్టారు. అది కూడా సక్రమంగా జరగడం లేదు. అటువంటి ప్రభుత్వానికి సంబంధించిన నిర్లిప్తతను పూర్తిగా ఎత్తి చూపడం కోసం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం చేయవలసిన పని either provide the work or distribute the rice free of cost. ఏదో ఒక కార్యక్రమం ఖచ్చితంగా చేయాలి. ఆకలి చావులు కానివ్వకుండా చూడాలని ఆ ఉద్దేశ్యంతో కమ్యూనిస్టు పార్టీ వారు చేసిన రాజకీయ కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఆ దృష్టితో దయచేసి ఆలోచన చేయండి. ప్రపంచంలో అందరికీ తెలియచేసే కార్యక్రమం. ఇది లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌గా తీసుకోకండి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరపించి ఏదో విధంగా నిర్లిప్తత నుంచి బయటపడేయించే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. You provide the work and distribute the rice as per the work done. అది కూడా ఖచ్చితంగా చేయాలని కోరుతున్నాను. 1400, 1500 మంది పైన కేసులు పెట్టామని, అరెస్టు చేశామని అంటున్నారు. అది కేవలం పొలిటికల్ యాక్టివిటీ. వారి పైన పెట్టిన కేసులను ఖచ్చితంగా విత్ డ్రా చేయండి. ఇప్పటికైనా ప్రభుత్వానికి కళ్లు తెరిపించే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. దయచేసి ప్రభుత్వాన్ని స్పందించ వలసిందిగా కోరుతున్నాను.

( డా. డి.శివరామ్ నుంచి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నిన్న జరిగిన ఈ సిపిఐ(ఎమ్) పార్టీ అఫిలియేటెడ్ ఆర్గనైజేషన్స్ కార్యకర్తలు జరిపిన కార్యక్రమం దాడి కాదు. తిండి లేకఅలమటిస్తున్నారు. కూలి లేదు. పని లేదు. అందుకోసం వరసల దగ్గర కట్టినా అక్కడ కూడా పని దొరకకపోతే మిగిలిన పని ఏముంటుంది? దయచేసి అర్థం చేసుకోవలసిందిగా తమరి ద్వారా వెనుక ఆందోళన పడుతున్న అధికార పక్ష మిత్రులను కోరుతున్నాను. Police pushed back the agitators using mild force. మైల్డ్ ఫోర్స్ అంటే దుశ్శాసన పర్వమా? వరంగల్‌లో తలకాయలు పగలగొట్టడం పోలీసు భాషలో చెప్పాలంటే మైల్డ్ ఫోర్సా? వారేమైనా మీ దగ్గర డైనమైట్స్ పెట్టారా? తిండి లేక తిండి ఇవ్వమని అడిగితే మీరు చేసిన గొప్ప పని ఇది. వరంగల్‌లో మహిళలు అని కూడా చూడకుండా మగ పోలీసులతో ఈ రకమైన పరిస్థితులు క్రియేట్ చేశారు. ఈ రకమైన పోలీసు దాడులు చేసిన తరువాత సివిలియన్స్ ఏమీ అనకుండా ఉంటారా? ఇది న్యాయం ఎట్లా అవుతుంది? ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి పోలీసు శాఖ నిర్వహిస్తున్నది అట్టడుగు, బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గారు. దళితులు, అన్నం లేని వారు ఆకలి కేకలు వేస్తుంటే పోలీసులు లాఠీ చూపించి చేసిన కిరాతక రాక్షస చర్యను ఖండించాలి. అరెస్టు చేసి పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

డా. డి. శివరామ్ (కందుకూరు) :- అధ్యక్షా, ఇది హేయమైన చర్య. ప్రభుత్వ గోడౌన్స్ ఏవైతే ఉన్నాయో ఒక ఆర్డర్ లేకుండా ఒక పద్ధతి లేకుండా రాజకీయం చేయడం అన్న కారణం తప్ప మరొకటి లేదు. ఇప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు నేను ఒప్పుకుంటున్నాను. ఇది కమ్యూనిస్టు పార్టీ వారు పొలిటికలైజ్ చేస్తున్నారు. అందరమూ కూడా ఈ చర్యను ఖండిస్తున్నాము. ఎక్కడైతే ప్రభుత్వ గోడౌన్స్ ఉన్నాయో మనం అందరమూ చూస్తున్నాము. గత 10 రోజులుగా దానిని అందరమూ డిస్కస్ చేస్తున్నాము. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద రమారమి 4 లక్షల టన్నులు మొత్తం రాష్ట్రంలో పంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని అప్రీసియేట్ చేయాలి, ప్రభుత్వాన్ని సమర్థించాలి. ఈ డిస్ట్రిబ్యూషన్ ఇంకా బాగా చేసే విధంగా చూడాల్సింది పోయి ప్రభుత్వ గోడౌన్స్ మీద దాడి చేద్దాము, దోచుకుందాము, మళ్లీ మాట్లాడితే ఏమైనా చేద్దాము అని ఉన్నారు. ఒక లా అండ్ ఆర్డర్ లేదు. వారి ఇష్టంతో ప్రభుత్వాన్ని ఎమైనా వ్యతిరేకించాలి అని, మంచి చెడు లేకుండా ఏమైనా సరే ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేయాలి అని తప్ప ఇంకొకటి కాదు. ప్రజలకు ధాన్యం అవసరం లేదు. ప్రజలు శాంతిగా బ్రతకడం ఇష్టం లేదు. ప్రజలకు శాంతి సౌఖ్యాలు ఉండవలసిన ఇష్టం అంతకన్నా లేదు. ఆ పాయింట్ ఆఫ్ వ్యూ ఒక్కటే ఉంది. దీనిని పొలిటికలైజ్ చేయాలి. ఏదో ఒక విధంగా హింస చేయాలి. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలి అని తప్ప ఇంకొకటి లేదు. నేను గౌరవ సభ్యులను అడుగుతున్నాను. వెస్ట్ బెంగాల్‌లో కమ్యూనిస్టు పార్టీ పాలన ఉంది. అక్కడ ఏమాత్రం ఇచ్చారు? ఈనాడు సుప్రీం కోర్టు 13 స్టేట్స్

ఎక్కడెక్కడ బిపిఎల్ ఫ్యామిలీస్ ఉన్నాయో వారికి సరిగా అందడం లేదని అన్నారు. అందులో ఆంధ్ర రాష్ట్రం లేదు. భారత దేశం మొత్తం మీద ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ఒక్క ఆంధ్ర రాష్ట్రం తప్పించి ఇంకెక్కడా సరిగా జరగడం లేదు. 40 వేల ఔట్‌లెట్స్‌తో మనం డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. ఇన్ని చేసినా కూడా ఇంకా చేయవలసి ఉంది. కరవు కాటకాలతో కష్టంగా ఉంది. దానిని ఆలోచన చేయాలి. ప్రభుత్వానికి కో ఆపరేట్ చేయాలని నిన్న ముఖ్యమంత్రి గారు కోరారు. కో ఆపరేట్ చేయండి. ప్రజలందరికీ బాగా బియ్యం అందేలా చూడాలి కానీ ఇలా దౌర్జన్యంగా విషయాలు సృష్టించి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేసి ఇక్కడకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్పినట్లుగా ఉంది. ఎవరినో కొట్టి ఏదో ఏడ్చుకున్నట్లుగా ఉంది. దయచేసి నేను వారిని ఒకటి కోరుతున్నాను. ఇకనైనా ** ★★ తెచ్చుకుని ప్రజాస్వామ్య ప్రభుత్వంతో కో ఆపరేట్ చేయండి. 35 నుంచి ఇప్పుడు రెండుకు వచ్చారు.
ఉ. 10.50

ఈసారి ఆ రెండు కూడా వుండవు. నేను ఒకటే కోరుతున్నాను. ప్రభుత్వం చేస్తున్న కరువు సహాయక కార్యక్రమాలన్నింటికి సంబంధించి వారిని కోఆపరేట్ చేయమనండి. అన్ని పార్టీల వారు కలిసికట్టుగా పని చేసి ప్రజలకు ధాన్యమో, బియ్యమో, ఏదో ఒక హెల్ప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా నేను వారు మాట్లాడిన దానికి తప్పు పట్టడం లేదు. వారు వాడిన భాష, సరి అయినది కాదు. అది లేకుండానే వారు యిక్కడికి వచ్చారా? అప్పుడు వుండే యిక్కడికి వచ్చాము. అది మర్చిపోయారు. ఎందుకంటే అది వుండే యిప్పటికి సగం వూడ్చి పేశారు ఆంధ్ర దేశాన్ని. అది వుండి వూడ్చారో, లేక వూడ్చారో నాకు తెలియదు. ఆ పదాలను రికార్డుల నుండి తొలగిస్తారా, లేదా?

CHAIRMAN: It will not go on record.

డా. యం . పెదరత్తయ్య (ప్రత్తిపాడు) : అధ్యక్షా, ఈ విధంగా యఫ్‌సిఐ గోడౌన్స్ మీద , పొలిటికల్ మోటివేషన్‌తో కొన్ని పార్టీలు రెయిడ్ చేయడం దురదృష్టకరం . తెలుగుదేశం పార్టీ అధికారానికి వచ్చినప్పటి నుండి '' ఫుడ్ ఫర్ ది పూర్ '' అనేది మా పాలసీగా వుంది. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని దేశం మొత్తం మీదనే ఆంధ్రప్రదేశ్ మొట్టమొదట అమలుచేసిన విషయం అందరికి తెలుసు. ఈ స్కీము ద్వారా 22 లక్షల టన్నుల బియ్యాన్ని 5 లక్షల కుటుంబాలకు యివ్వడం జరుగుతోంది. కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం 40 లక్షల కుటుంబాలు బిలో పావర్టీ లైన్ వుండగా 5 లక్షల కుటుంబాలకు ఈ బియ్యాన్ని అందించడం జరుగుతోంది. ఏ పథకం వచ్చినప్పటికీ పూర్ పీపుల్ కొరకు యింప్లిమెంట్ చేయడంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు ఈ రాష్ట్రానికి మినహాయింపు యివ్వడం జరిగింది. ఈరోజు వున్న కరువు పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొన్ని పార్టీలు ఈ రకంగా చేయడం సమంజసం కాదు. పూర్ పీపుల్‌కు ఫుడ్ అందించే ప్రయత్నం తెలుగుదేశం ప్రభుత్వం 1983 నుండి చేస్తోంది. అవకాశవాద రాజకీయాలను అవకాశంగా తీసుకొని, పేరుకు నీతులు చెబుతూ అరాచకాలను సృష్టించడానికి కొన్ని పార్టీలు ప్రయత్నించడం దురదృష్టకరం . దీన్ని ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం వుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం . ధర్మారావు (హన్మకొండ) : అధ్యక్షా, పార్టీలు, రాజకీయాలు, ఉద్యమాలు, ఇవేవీ ఇక్కడ కూర్చున్న వారికి కొత్త కాదు. అధికారంలో వున్నప్పుడు ఒక మాట, దిగిపోతే మరొక మాట. అధికారంలో ఒక మూట, దిగిపోతే దిగుడుమూట. ఈ మూటలు పెట్టుకొని, ఉద్యమాలు చేస్తున్నారు. చివరకు ఆకలి పేరుతో కేకలు వేసే పేరుతో, కరువు పేరుతో , రాజకీయంగా అధికారంలోకి రాలేరు కాబట్టి , ఈ రకంగా ఏదైనా సాధించవచ్చుననుకునే వర్గం ,తుపాకులు చేపట్టి ఒక వర్గం, మరొక వర్గం తుపాకులు లేకుండా , ఆకలి పేరుతో మరొక వర్గం ఈ రకంగా చేయడం సమంజసం కాదు. ఆకలి పేరుతో, అన్యాయం పేరుతో

** Expunged as ordered by the Chair

రాజకీయంగా తమకు గుర్తింపు లేని వర్గం కేకలు వేసినా, ప్రజలు గుర్తించి వారికి యివ్వవలసిన స్థానమే యిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వున్న కరువు పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం పేద ప్రజానీకానికి పనులు కల్పించడం కోసం మూడు లక్షల క్వింటాళ్ల బియ్యం ఉచితంగా రాష్ట్రప్రభుత్వానికి సరఫరా చేసింది. ఇంకా అదనంగా ఎంత బియ్యం కావాలంటే అంత నవంబర్ చివరి నాటికి శాంక్షన్ చేస్తామని కేంద్రం చెప్పిన సంగతి కరువుపై చర్చలో పాల్గొన్న సభ్యులకు తెలుసు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మన విధానం ఏమిటో, ఉద్యమం ఏ రూపంలో వుండాలో నిర్ణయించుకొని శాంతియుతంగా చేస్తే బాగుంటుంది. విశాఖపట్నంలో గోడౌన్స్ మీద పడి, తలుపులు పగలగొట్టి సాధించింది ఏమిటో అర్థం కాదు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో మంచివి కాదు. ఏ రాజకీయ పార్టీ అయినా తమ పరిధిలో పనిచేయాలి. ప్రజలు వారిని గెలిపించినందుకు, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. అదే ప్రకారం నిన్న సిపియం పార్టీ పేరుతో గోడౌన్స్‌ను సీజ్ చేసి, తలుపులు బద్దలుకొట్టిన చర్య గర్హనీయం . ఇటువంటి ఉద్యమాలను బాయ్‌కాట్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు, నోముల నర్సింహయ్యగారు, శివరాంగారు, పెదరత్తయ్యగారు, ధర్మారావు గారు మాట్లాడారు. పోలీసుల చర్యలను తీవ్రంగా నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీవారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చారు. అధ్యక్షా, ఇక్కడ మనం విషయం అర్థం చేసుకోవలసి వుంది. గోడౌన్స్‌కు వెళ్లి దోపిడీ చేసి ఆ యొక్క రైస్‌ను డిస్ట్రిబ్యూట్ చేయాలనేది కార్యక్రమం అధ్యక్షా.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. దోపిడీ కోసం వెళ్లలేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: గోడౌన్ లూటీ అందామా? ఏదో ఒక పేరు చెప్పండి. ఏమంటారు దాన్ని? అనాథరైజ్డ్ దోపిడీ అందామా?

(అంతరాయం)

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ కాల్ చేసింది. న్యూస్ పేపర్స్‌ను బట్టి అర్థం అవుతున్నది ఏమంటే They have to demand. The workers will go to godowns and demand either revised work or distribution of rice. ఇది వారు యిచ్చిన క్లాజు. Let us not disturb.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రాజశేఖరరెడ్డిగారూ, పొలిటికల్‌గా మీరు పదవులు నిర్వహించారు. అనుభవం వుంది. నాకు అర్థం కానిది ఒకటే. మీరు చెప్పినట్లుగా రెస్పాన్సిబుల్ పొలిటికల్ పార్టీ యిచ్చిన కాల్ అది. ఎవరో యిచ్చిన కాల్ కాదు అది. దాన్ని పొలిటికల్ స్లోగన్ క్రింద తీసుకోవాలని అంటున్నారు. ఐ ఎగ్రీ. గోడౌన్‌లో ఎవరున్నారు? మీకు పని కావాలి. ఆకలితో, పని కల్పించండని, రైస్ యివ్వండని అడుగుతున్నారు. You can go to the Collectorate or go to some other Office. క్లియర్‌గా యిదే శాసనసభలో కరువు గురించి చర్చించాము. అందరు కలెక్టర్స్‌కు క్లియర్‌గా డైరెక్షన్స్ వున్నాయి. ఎక్కడైంత రైస్ కావాలో పొసెషన్‌లో పెట్టుకోవలసిందిగా చెప్పాము. మూడు లక్షల టన్నుల రైస్‌ను పూర్తిగా డ్రా చేశాము. అన్ని మండలాలకు, అన్ని ప్రాంతాలకు పంపించాము. ఎవరికి వర్క్ కావాలంటే వారికి వర్క్ యివ్వండని చెప్పాము. అందుకు కావలసిన గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశాము. 5 కిలోలు కాదు, కావాలంటే 10 కిలోలు యివ్వండని చెప్పాము. వర్క్ చేయడానికి ఎవరు ముందుకు వచ్చినా తీసుకోవాలని గైడ్‌లైన్స్ వున్నాయి. There is a system and there is a functioning. ప్రతి దానికి ఒక పద్ధతి వుంది. You

can go and ask. I can understand. తాము పని కావాలని అడిగితే కలెక్టర్ యివ్వలేదనో, స్పెసిఫిక్‌గా ఫలానా వర్క్ గ్రామంలో చేసుకుంటామనో, ఆకలితో పని లేకుండా వున్నాము, పని కావాలనో కలెక్టర్ దగ్గర ధర్నా చేసి అడుగుతే ఐ కెన్ అండర్‌స్టాండ్. గోడౌన్‌కు ట్రాక్టర్స్‌తో వెళ్లి రైస్ తీసుకువెళ్లి పంచుకుంటామనడం ఎంతవరకు సమంజసం ? దీన్ని ఏమనాలి? రాజశేఖరరెడ్డిగారూ, మీరు ఆలోచన చేయండి. మేమే కాదు, దేశంలో అదర్ పార్టీస్ కూడా వున్నాయి. మధ్యప్రదేశ్, కర్నాటక, వెస్ట్ బెంగా ల్ మొదలైన రాష్ట్రాలు వున్నాయి. అక్కడ యిదే పద్ధతి ప్రకారం గోడౌన్ దగ్గరకు వచ్చారా? విశాఖపట్నంలో రైస్ పట్టుకొని పోతున్నారు మీరు.

(అంతరాయం)

ఉ.11.00

ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే, పోలీసుల్ని చూస్తూ కూర్చోమంటారా? కనీసం ప్రివెంట్ కూడ చేయకూడదా? ఇది పద్ధతి కాదు అని చెప్పకూడదా? Okay. If you want to highlight the issue I agree. ప్రజాస్వామ్యంలో పొలిటికల్ పార్టీలు కొన్ని సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చేందుకు కొన్ని పద్ధతులుంటాయి. But, it is not the way. ఇది పద్ధతి కాదు. ఇటువంటి పద్ధతులు రాష్ట్రంలో అరాచకాలకు దారి తీస్తాయే తప్ప ఇంకొకటి కాదు.....

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మా బాధ అంతా మేము అడగకముందే మీరు ఎందుకు ఇచ్చారని?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : పనులు లేని వ్యవసాయ కూలీలకు పనులు అవసరమే. దాంట్లో ఇంకొక ఆలోచన లేదు. ఒకవైపు సరిగ్గా వర్షాలు లేవు. వర్కర్స్‌కు పనులు కావాలి. దాని గురించే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పదే పదే గౌ.ముఖ్యమంత్రిగారు మాట్లాడి అనేకసార్లు లెటర్లు వ్రాయడం జరిగింది. ఈనాడు ఇచ్చిన బియ్యం నవంబర్ వరకు మాత్రమే సరిపోతాయి, వచ్చే సంవత్సరం జూన్ వరకు బియ్యం కంటిన్యూస్‌గా ఇవ్వాలి, ఎంత పని కావాలో అంత వరకు సరిపడ బియ్యం కావాలని కోరడం జరిగింది. అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. మీరు కూడ చేయండి. అనేక వేదికలున్నాయి, పార్లమెంట్ ఉంది, సదస్సులున్నాయి అక్కడ ఏవైన యాజిటేషన్స్ చేయండి. అంతేకాని ఈ విధంగా గోదాముల మీద పడి, ఇష్టం వచ్చినట్లు లూటీ చేయడం అంత మంచి పద్ధతి కాదు. మీరు గోడౌన్ల మీద పడి లూటీ చేసే సమయంలోనే పోలీసులు ఇంటర్‌వీన్ అయ్యారే తప్ప ఇంకొకటి కాదు. ఆ .... పోలీసులు ఇళ్ల మీద పడి దౌర్జన్యం చేసి, పొలిటికల్ పార్టీ లీడర్లును అనవసరంగా ఏదైన చేస్తే , I totally accept. But, it is not the way. It is the duty of the Government. గవర్నమెంట్ ప్రొటెక్షన్ ఇవ్వాలి. లా అండ్ ఆర్డర్ మేయిన్‌టేయిన్ చేయాలి. ఇక్కడ నిర్ణయాలు తీసుకొనే వ్యక్తులున్నారు. వాళ్ల దృష్టికి తీసుకొని వస్తే బాగుంటుంది. పనులు కల్పించే బాధ్యత గల ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. అటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ దగ్గరకు వెళ్లి, అక్కడి అధికారులను కలిసి చెప్పుకోవాలి కాని, రెస్పాన్సిబుల్ గల పార్టీ ఈ విధంగా గోడౌన్స్ మీద పడి, అరాచకం సృష్టించడం మంచి పద్ధతి కాదు. పరిస్థితులు చేయి దాటిపోకూడదనే ఉద్దేశ్యంతోనే పోలీసులు యాక్షన్ తీసుకోవలసి వచ్చింది తప్ప, ఇంకొకటి కాదని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : కేసుల సంగతి ఏమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అవి పెద్ద కేసులేమి కాదండీ . సి.ఆర్.పి.సి. 151 క్రింద ప్రివెంటివ్ సెక్షన్స్ క్రింద పెట్టిన కేసులే అవి. వారిని ఎవరిని జైలులో పెట్టలేదండి. ఈ సంఘటన జరిగిన తరువాత ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోయారు. వారిని అరెస్టు చేసి జైలులో పెట్టాలని మాకేమి లేదు. అయితే పొలిటికల్ పార్టీస్ కూడ రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేయమని కోరుతున్నాను.

CHAIRMAN: Finance Minister garu, there is 304.

శ్రీ నోముల నరసింహయ్య : సార్ ..సార్.. ప్రొటెస్టు అయినా చెప్పనీయండి. అధ్యక్షా, గౌరవ హోమ్ మినిస్టర్‌గారు చెప్పినట్లుగా గోదాములను దోపిడి చేయలేదు. గ్రామాల్లో పనులు లేవు, పనులు చూపించండి లేదా బియ్యం ఇవ్వండి అంటూ ప్రదర్శనలు చేశారు. దాని కోసమే వచ్చారు. కాని ఈ రకంగా పోలీసులు కార్యకర్తలను లాఠి ఛార్జ్ చేయడం అప్రజాస్వామ్యం . మేము కూడ ఒక రాజకీయ పార్టీగా ఈవేళ భారతదేశంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉన్నాం . ఈ రకమైన వైఖరిని మేము నిరసిస్తున్నాం .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, పనులు ఎవరెవరికి కావాలో లిస్ట్ ఇవ్వమనండి. వాళ్లందరికీ పని కల్పిస్తాం . ఇవ్వకపోతే I will definitely act. పనులు లేని వారందరికీ పనులు కల్పించమని మేము వెంటనే కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తాం ... We will take up the work. ఎక్కడ కావాలో మీరు లిస్ట్ ఇవ్వండి. వారందరికీ పని కల్పిస్తాం . మేము ఇక్కడే శాసనసభలో ఒప్పుకుంటున్నాం . పనులు ఇవ్వకపోతే మమ్మల్ని అడగండి.

ఛైర్మన్ : మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ ........

## సభా కార్యక్రమము

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) ; ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ . అధ్యక్షా, నిన్నటి రోజున స్పీకర్‌గారు ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలిచి 304 గురించి డిస్కస్ చేయడమయింది. ఏ రకంగా 304 జరగాలనే దాని మీద చర్చి ంచడం జరిగింది. ఆ సందర్భంగా ఒక నిర్ణయానికి వచ్చాం . ఎవరయితే 304 రేజ్ చేస్తారో, ఆ పార్టీ తరపున ఒకరు మాట్లాడిన తరువాత, అది కూడ స్పీకర్‌గారు ఆ మెంబర్ ఎంత టైమ్ మాట్లాడలో టైమ్ ఫిక్స్ చేసిన తరువాత పరిమితంగానే ఆ మెంబర్ మాట్లాడిన తరువాత, కన్సర్న్డ్ మినిస్టర్‌గారు జవాబు ఇచ్చిన తరువాత, క్లారిఫికేషన్స్ ఆ 304 మీద సంతకం చేసిన మిగతా సభ్యులకు అవకాశం ఇవ్వాలి, ఆ విధంగా చేసినట్లయితే ఆ 304ను వెంటనే పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది, సాధ్యమైనంతవరకు ఎక్కువ త్రీనాట్ ఫోర్లు కవర్ చేసుకోగల్గుతాం అని ఒక నిర్ణయానికి వచ్చాం . ఇప్పుడేమో మీరు రఘునాథరెడ్డిగారిని పిలిచారు. నిన్న కుదుర్చుకున్న అగ్రిమెంట్‌ను అమలుజరుపుతారా లేదా?

ఛైర్మన్ ; నేను రఘునాథరెడ్డి పేరు పిలువలేదు. ఫైనాన్స్ మినిస్టర్‌గారి పేరు పిలిచాను. వారిని అడుగుదామనే.

శ్రీ గద్దె బాబూరావు : రఘునాథరెడ్డిగారు మాట్లాడిన తరువాత, వారు (శ్రీ డి.శ్రీనివాస్) చెప్పినట్లుగా ఆ పద్ధతిలోనే పోదాం . ఇప్పుడు మాత్రం మాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : ఫైనాన్స్ మినిస్టర్‌గారూ, దీని మీద మీ ఒపీనియన్ ఏమిటి?

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పుడు మనం కొత్త సాంప్రదాయం పెట్టాలంటే, మనకు రూల్స్ కమిటీ ఉంది. దానికి ఈ మధ్యనే సబ్ కమిటీ కూడ వేయడమయింది. ఆ సబ్ కమిటీ రూల్స్ అన్నిటినీ డిస్కస్ చేస్తున్నది. కాబట్టి, అందులోనే ఈ కొత్త పాయింట్‌ను కూడ యాడ్ చేసి డిస్కస్ చేయమని చెపితే సరిపోతుంది. ఆ కమిటీ నిర్ణయించి, రిపోర్టు ఇచ్చిన తరువాత దాని ప్రకారం వెళ్లదాం . అయితే రఘునాథరెడ్డిగారు మొన్న మాట్లాడుతుండగా, అబ్‌రప్ట్‌గా ఆపుచేయడం జరిగింది....

శ్రీ డి. శ్రీనివాస్ : అసలు మొదలు పెట్టనే లేదు...

శ్రీ వై.రామకృష్ణుడు : రెండు లైన్లు మాట్లాడారు. మాట్లాడిన తరువాత ఆపు చేశారు. కాబట్టి ఆ సభ్యుడిని మాట్లాడనీయండి. ఒకవేళ కొత్తగా రూల్ పెట్టుకొందామంటే, రూల్స్ సబ్ కమిటీ ఉంది, ఆ కమిటీలో ఫ్లోర్ లీడర్స్ అంతా సభ్యులుగా ఉంటారు. అందులో We can take a positive decision.

శ్రీ డి. శ్రీనివాస్ : సర్, నిన్న స్పీకర్‌గారు ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలిచి మాట్లాడారు. అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గారు కూడ ఉన్నారు. చాల క్లియర్‌గా మాట్లాడుకోవడం జరిగింది. అందరూ ఒక నిర్ణయానికి రావడం జరిగింది. అప్పుడే ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఈ విషయం చెప్పి ఉండవలసింది. రూల్స్ కమిటీ ఉంది, సబ్ కమిటీ ఉంది అని స్పీకర్‌గారి సమక్షంలోనే చెప్పి ఉండవలసింది. స్పీకర్‌గారి సమక్షంలో ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత, మళ్లీ వారి వైపు నుండి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం ఈ పద్ధతి ఏమీ బాగోలేదండి. I think the Hon'ble Minister may consider to give reply.

SRI Y. RAMAKRISHNUDU: Hon'ble Chairman, I made it very clear before the Hon'ble Speaker that the Sub-Committee on Rules would decide all these matters and if their recommendations were placed before the Rules Committee then the Rules Committee would decide as what had to be followed in future. In so far as this issue is concerned ... రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, పొలిటికల్ పార్టీస్‌నుద్దేశించి, అదే విధంగా కొందరు సభ్యులు గురించి కొన్ని మాటలు మాట్లాడారు. It is a political issue. కాబట్టి కన్సర్న్డ్ మెంబర్ మాట్లాడవలసిన అవసరం ఉంది. అదే విధంగా పొలిటికల్ పార్టీస్ గురించి మాట్లాడారు కాబట్టి పొలిటికల్ పార్టీస్ రిప్రజెంటేటివ్స్ కూడ మాట్లాడవలసిన అవసరం ఉంది. ఫ్యాక్చువల్ పొజిషన్ గవర్నమెంట్ ఇస్తుంది.
ఉ.11.10

Already he has initiated his debate. అందుచేత మధ్యలో ఆపడం మంచిది కాదు. Let him complete. Whatever procedure the Hon'ble Members want to follow, we can follow from the next subject.

శ్రీ డి. శ్రీనివాస్ ః- అది కాదు అధ్యక్షా ..

ఛైర్మన్ ః- శ్రీనివాస్ గారూ నా మాట వినండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః- అధ్యక్షా, People who are governing and who are responsible for the functioning of the Legislative Assembly-- వారీ రకంగా మాట్లాడటం బాగా లేదు. రూల్సు కమిటీకి కూడా రిఫర్ చేయాల్సిన పని లేదు. The rules are very clear. Second thing what I would request you Sir is that Hon'ble Speaker is very much present in the Assembly premises. అసెంబ్లీ ప్రిమిసెస్‌లోనే ఉన్నారు. ఏం నిర్ణయం అయిందో వారిని రూలింగ్ ఇవ్వమనండి . నిన్న మొదలు కాలేదు. ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చాము. ఈ రకంగా జరిగితే ఎట్లా? రూల్సు కమిటీ ప్రసక్తి రాలేదు. దానికి రిఫర్ చేయాల్సిన ప్రశ్న రాదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యుడు చెప్పినట్లు స్పీకరు గారి వద్ద మాట్లాడింది, it is a very good procedure. కాదనడం లేదు. మంచి ప్రొసీజరు. సమయం తక్కువ ఉంటుంది కాబట్టి, టైం బౌండ్ కాబట్టి, ఒక మెంబరు మాట్లాడేక గవర్నమెంటు నుంచి రిప్లయి వస్తే, it is a good procedure. ఈ 304 లోపల మనం దానిని పట్టించుకోలేదు బిగినింగులో. ఒక సభ్యుడు గంటా పదిహేను నిమిషాలు మాట్లాడేరు. చాలా విషయాలు మాట్లాడేరు. దానికి తిరిగి మేము జవాబు చెబుతాము. సబ్జెక్టు వెనుకవి కూడ మాట్లాడేరు. అయితే, it is a continuous thing. 304 అయిపోలేదు. కొత్తవి బిగిన్ చేసినపుడు మీరు పెట్టండి. 304 మధ్యలో మీ సభ్యుడు గంటా 15 నిమిషాలు మాట్లాడేక తర్వాత మా తరపున మాట్లాడుతూవుంటే కొత్త రూలు పెట్టడం అన్యాయం. ఇది అవ్వనీయండి. నెక్స్ట్ 304 నుంచి ఆ పద్ధతిని పెట్టడానికి we have no objection at all.

శ్రీ డి. శ్రీనివాస్ :- ఇప్పుడు గౌరవ స్పీకరు గారు నన్ను పిలిపించారు. డిస్కషన్ అయింది. తర్వాత చాలా క్లియర్‌గా అడిగేము. మేడమ్ గారు, ఇమీడియెట్‌గా హోం మినిస్టరు గారు రిప్లయి ఇస్తారు, ఇచ్చేక క్లారిఫికేషన్సు ఉంటాయని వారు చాలా క్లియర్‌గా చెప్పారు. కనుక్కోండి స్పీకరు గారు ఆ మాట అన్నారా లేదా అని. Since she has said it, you please find it out.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ 304 మధ్యలో ఉంది. మధ్యలో ఉండగా రూల్సు గాని, సంప్రదాయాలు గానీ ఎప్పుడూ మార్చలేము. రేపు కొత్తగా మొదలయ్యేటప్పుడు కావాలంటే మార్చుకోవచ్చు. ఎందుకంటే గౌరవ సభ్యులు ఆల్‌రెడీ స్పీచి మొదలు పెట్టి మధ్యలో ఉన్నారు. మొదలు పెట్టాక అడ్జర్ను అయింది. I will recollect the whole story. గౌరవ సభ్యులు మాట్లాడిన తర్వాత, అబ్జెక్షను వస్తే, హోం మినిస్టరు గారు సమాధానం చెబుతారని అంటే, ఇంద్రసేనారెడ్డి గారు రూలు ఎట్లా మారుస్తారు, భవిష్యత్తులో కూడా ఇట్లాగే చేస్తారా అని అంటే, లేదని చెప్పి, గౌరవ సభ్యులు రెండు మాటలు మాట్లాడేక హౌసు ఎడ్జర్ను చేయడం జరిగింది. మధ్యలో ఎప్పుడూ ప్రొసీజరు మార్చడం జరగదు. It is a good system. టైము సేవ్ కూడా అవుతుంది. తర్వాతి 304లో సిస్టం మారిస్తే మాకు అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు మొదలు పెట్టారు కాబట్టి, పూర్తి చేశాక రిప్లయి ఇస్తే బాగుంటుంది.

డా.ఎం.వి.మైసూరారెడ్డి :- మేడమ్ స్పీకర్, మళ్ళీ చదువుతాను. No matter however important and urgent it may be shall be raised by any member without having given at least half an hour notice to the Speaker before the commencement of the sitting for the day and obtained his permission. ఇది రూలు.

మేడమ్ స్పీకర్ :- అందరు సభ్యులూ రూల్సు ఫాలో అయితే సమస్య ఉండదు. అందుకనే నేను అందర్నీ రిక్వెస్టు చేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- లెజిస్లేటివ్ మినిస్టరు గారు రూల్సు కమిటీకి పోవాలంటున్నారు. Rule is already made. ఫాలో కాలేదు కాబట్టి, తమరు రూలింగ్ ఇవ్వండి. 304 మధ్యలో ఉందా లేదా అన్నది కాదు. రూలింగు అడిగాము ఇవ్వండి. బిఏసిలో పిలిచి, అందరితో మాట్లాడి, రూలింగ్ ఇస్తామన్నారు. ఇది 304 మధ్యలో అని కాదు. అసలు అది సాంప్రదాయమే కాదు. రూలు కూడా కాదు. రూలు ప్రకారం అయితే అది పాటించాలి.

మేడమ్ స్పీకర్ ః– అందరు ఫ్లోర్ లీడర్సును ...

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః– ఇది వంకాయల బేరం కాదు.

మేడమ్ స్పీకర్ ః– మైసూరారెడ్డి గారూ, మనం ఒక 304 పైన చర్చ ఈ విధంగా చేస్తే డిలే అవుతుంది. ఇంకా రావాల్సిన 304లు ఉన్నాయి. అంతేకాక ఎజెండాలో మనకు చాలా ఇష్యూస్ ఉన్నాయి. టైము పెట్టుకుని మనం మాట్లాడితే, ఇష్యూస్ పైన డిస్కస్ చేసుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో నేను మిమ్మల్ని పిలవడం జరుగుతోంది, జరిగింది. సమస్య ఉన్నపుడు నేను ఫ్లోర్ లీడర్సును పిలుస్తాను. వచ్చాక నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకుని ఆ ప్రకారంగా ఫాలో అయితే బాగుంటుంది. కొన్ని సందర్భాలలో అనుకుంటూ వున్నాం. అవి ఫాలో అవుతున్నామో లేదో సభ్యులకే తెలుసు.

రెండవది, ఎవరి అభిప్రాయాలు వాళ్లు గబగబ చెప్పి వెళ్లిపోవడం వల్ల స్పీకరుకు ఇబ్బంది కలుగుతోంది. ఏవైనా నిర్ణయాలు తీసుకున్నపుడు స్పెసిఫిక్‌గా చెప్పడం జరుగుతోంది. ఫ్లోర్ లీడర్సుతో చెప్పినపుడు, ఒక నిర్ణయానికి వచ్చేక, ఈ విధంగా హౌసులో ఉందాము అంటే బాధ లేదు. మీ అభిప్రాయాలు మీరు, వారి అభిప్రాయాలు వారు చెప్పేక, ' సరే మీ ఇష్టం' అని చెప్పి వెళ్లిపోతే స్పీకరుకు ఇబ్బందవుతోంది. గౌరవ సభ్యులకు తెలియజేసేది, ఒక ఇష్యూ వచ్చినపుడు నా ఛాంబరుకు పిలిచిన సందర్భంలో ఫ్లోరు లీడర్సు నిర్దిష్టంగా మనం అనుకున్నది ఫాలో కావాల్సిన అవసరం ఉంది. రూల్సు ప్రకారం ఫాలో అయితే క్విక్‌గా చేసుకుంటాం. అన్ని 304లూ వస్తున్నాయి. కొన్ని సందర్భాలలో 304లోఒక్క సభ్యుడే చాలా సేపు మాట్లాడి, మిగిలిన సభ్యులకు అవకాశం లేకుండా చేస్తే, వాళ్లు ఫీల్ అవుతారు. టైము అడ్జస్టు చేసుకోవాల్సిన అవసరం ఉంది. టైములో ముగించుకున్నట్లయితే బాగుంటుంది. ఇప్పుడు 304 మధ్యలో ఉన్నాం. ఇతర సభ్యులతో కూడా మాట్లాడించి, త్వరగా పూర్తి చేసి, తర్వాతి 304 నుంచి మనం ఏ విధంగా అనుకున్నామో ఆ విధంగా చేద్దాము. కాబట్టి త్వరగా ముగించండి.

శ్రీ డి. శ్రీనివాస్ ః– మేడమ్, ఒక్క విషయం. నిన్న మనం డిస్కస్ చేసినపుడు రఘువీరారెడ్డి గారు మాట్లాడుతున్నారు.

శ్రీ కడియం శ్రీహరి ః– ఎందుకో వారు భయపడుతున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్ ః– మాకు భయపడాల్సిన అవసరం లేదు.

మేడమ్ స్పీకర్ ః– ప్రొవొకేషన్సు ఎందుకండీ? దీని వల్ల ఉపయోగం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ ః– ఈ మినిస్టర్లకు అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలో నేర్పండి. డైరెక్టుగా మాట్లాడటానికి అవకాశం ఉండదు. నిన్న పిలిచినపుడు గౌరవ సభ్యులు రఘువీరారెడ్డి గారు మాట్లాడుతున్నారు. మాట్లాడుతున్న సమయంలోనే ఈ చర్చ జరిగింది. ఈ చర్చ జరిగినపుడు రఘునాథరెడ్డి గారిని ప్యానల్ స్పీకరు గారు పిలిచినపుడు, టైము అయిపోయింది కనుక మళ్లీ ఈయనను ఎందుకు పిలిచారన్న మాట వచ్చింది. నిన్నటి రోజు ..

మేడమ్ స్పీకర్ ః– మనం ఒక నిర్ణయం తీసుకున్నాం. తర్వాతి 304 నుంచి ఆ విధంగా టేకప్ చేద్దాం. ఇప్పటికే 20 నిముషాలు అయిపోయింది. ఒక్కొక్క సభ్యుడిని ఐదేసి నిముషాలు మాట్లాడించి, మంత్రి గారి రిప్లయితో పూర్తి చేద్దాం .

శ్రీ డి. శ్రీనివాస్ :- ఏమవుతోందంటే, హోం మినిస్టరు గారు క్లియర్‌గా అన్నారు. లెజిస్లేటివ్ మినిస్టరు గారు కూడా చెప్పారు. మా మీద చాలా ఆరోపణలు పెట్టారని, వాటి మీద జవాబు చెబుతామని. మమ్మల్ని ఏం తిట్టదలచుకున్నారో అది మంత్రి గారినే చేయనీయండి. గవర్నమెంటు సైడు నుంచే సహకరించకపోతే ప్రతిపక్షం ఎట్లా సహకరిస్తుంది?
ఉ 11 . 20

మేడమ్ స్పీకర్ : ఆ విధంగా మాట్లాడవద్దు, మంత్రి ఎలా తిడతారండీ, ఎవర్ని అనాలి అనేది మనం ఆలోచించి అనాలి . నేను చాలా క్లియర్‌గా చెప్పాను, సభలో ఫ్లోర్‌లీడర్స్ వచ్చినపుడు ..

( అంతరాయం )

దయచేసి కూర్చోండి .

శ్రీ డి శ్రీనివాస్ : నేను మీదగ్గరకు వచ్చాను .

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . ఎలా పరిష్కారం చేస్తే బాగుంటుందని ఆలోచించాలి గానీ మీరడిగి, వాళ్లడిగి, వీళ్లు చెప్పి వాళ్లు చెప్పి సమయం అంతా ఐ పోతుంది . 5 నిముషాలు మాట్లాడితే ఐపోతుంది కదా ? మిగిలిన అంశాలు కూడా తీసుకోవచ్చు . దయచేసి కూర్చోండి . పల్లె రఘునాథ రెడ్డిగారూ ఐదు నిముషాల్లో ముగించండి .

( అంతరాయం )

హౌస్ నడవాలా వద్దా ?

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను గురించి

(కొనసాగింపు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : మేడమ్ స్పీకర్, స్థానికసంస్థలకు ఎన్నికలలో జరిగిన హింస మీద మాట్లాడడానికి రెండు రోజుల తరువాతయినా నామీద దయతో అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక నమస్సులు తెలియజేస్తున్నాను . నాకు ఒక ఆలోచన వచ్చింది . ఒక డౌట్ కూడా వచ్చింది . నేరచరిత్రలో నిష్ణాతులు హింసకు ఆద్యులైన కాంగ్రెస్‌పార్టీ వారు 304 నిబంధన ద్వారా హింస మీద ప్రతిపాదించడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది . బాగా ఆలోచించిన తరువాత నాకు అర్థం అయింది బహుశా నేరచరిత్రలో మంచి అనుభవం, పట్టు, మెలకువలు తెలిసినవారు కాబట్టి అనర్గళంగా మాట్లాడడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో దీనిని ప్రతిపాదించారని అనుకున్నాను .

ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రాన్ని, దేశాన్ని, సర్వ ప్రపంచాన్ని కూడా కలవరపెడుతున్న అతి ప్రాధానాంశం హింస, శాంతిభద్రతలు . ఎక్కడ శాంతి ఉందో అక్కడ భద్రత ఉంది, రక్షణ ఉంది, పెట్టుబడి పెరుగుతుంది, పరిశ్రమలు పెరుగుతాయి . అప్పుడే ఆ వ్యవస్థ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మనవిచేస్తున్నాను . ఈ మధ్య ఇటీవల అమెరికాలో జరిగిన తీవ్రవాదుల హింసోన్మాదం, దారుణమారణ హోమం ఎటువంటి హింసాత్మక పరిస్థితులకు బాట వేస్తుందో చూస్తున్నాము . ఒక విషయం గమనించితే, హింస, దౌర్జన్యం ఏ పార్టీవారు

సమర్థించినా మంచిది కాదు . దీనివలన అభివృద్ధి నిలిచి పోవడమే కాక ప్రజా ప్రయోజనాలకు ప్రతిబంధకంగా మారుతుందని తెలియజేస్తున్నాను . ఈ 20వ శతాబ్దంలో కూడా మనషిని మనిషే చంపడం, నరకడం హింసించడం చాలా దారుణం, నీచాతినీచం . కాబట్టి ప్రజాస్వామ్యవాదులు మానవతా వాదులు పార్టీలకు అతీతంగా దీనిని ముక్తకంఠంతో గర్హించవలసిన సమయం ఆసన్నమయిందని మనవిచేస్తున్నాను . రాముని రామబాణం కంటే, కృష్ణుని సుదర్శన చక్రం కంటే, ఈశ్వరుని పాశుపదాస్త్రం క ంటే అత్యంత శక్తివంతమైంది అహింస . దీనిని ఆధారం చేసుకుని మహాత్మాగాంజీ సువిశాల భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించారనే విషయం సభకు గుర్తు చేస్తున్నాను . మొన్న జరిగిన ఎంపిటిసి ఎలక్షన్లో 1068, జడ్‌పిటిసి ఎలక్షన్లు రెండు దశలుగా జరిగాయి, మూడవ దశలో 21,421 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి . ఈ సువిశాల రాష్ట్రంలో , ఇంత జనాభా కలిగిన పరిస్థితిలో ఎక్కడో అక్కడ స్థానికసంస్థల ఎన్నికల ప్రభావం ఉండి కొన్ని హింసలు జరిగేదానికి అవకాశం ఉంది . చెదురుమదురు సంఘటనలు జరిగేదానికి కూడా అవకాశం ఉంది . ప్రతిపక్ష సభ్యులు రాజకీయ లబ్ధికోసం గోరంతలు కొండంతలు చేసి భూతద్దంలో నిరాధారమైన అవాస్తవాలు, ఆరోపణలు చేయడం సమంజసం కాదు . అది వారికి ధర్మం కాదని సభాముఖంగా మనవిచేస్తున్నాను . ఇంకొక విషయం గుర్తుచేస్తున్నాను . అసెంబ్లీ లాబీలల్లో ఎంఎల్ఏ క్వార్టర్సులో, సెక్రటేరియట్‌లో ప్రతిపక్ష నాయకులు మాట్లాడేప్పుడు చాలా సమయాలలో నేను కొత్తగా వచ్చిన సభ్యునిగా గమనించడం జరిగింది . మీ ముఖ్యమంత్రి మాదిరిగా ఎవరూ పనిచేయరు, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు, ఈ ముఖ్య మంత్రి ఇంకా 20 సంవత్సరాల పాటు ఉంటారని చెప్పిన సం ఘటనలు ఉన్నాయి . మేము ప్రతిపక్షంలో వున్నాము కాబట్టి, విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నాము అని చెప్పిన సం ఘటనలు కూడా చాలా వున్నాయి . అలాగే రఘువీరా రెడ్డిగారు విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారు . మొన్న జరిగిన ఎన్నికలలో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు . ధన నష్టం జరిగింది, మాన నష్టం జరిగింది . అపార నష్టం జరిగింది . వారు ఈనాడు జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నారనడంలో ఏమాత్రం సందేహం లేదు . ఏ పార్టీ అయినా, హి ంసకు వ్యతిరేకంగా ప్రవర్తించడానికి కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది . ఎవరు హింసను ప్రేరేపిస్తున్నారు, ఎవరు రెచ్చగొడుతున్నారు అనే విషయం నేను బాగా గమనించడం జరిగింది . ఈ హింసకు కారణం పేదరికం . 40 సంవత్సరాలుగా, ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం , ఏ మాత్రం దూరాలోచన లేకుండా పరిపాలించండం వలన ఈరోజు 40 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారు . దూరదృష్టితో, పేదప్రజల సంక్షేమం విస్మరించకుండా పరిపాలించితే ఈరోజు ఈ దుర్భర దారిద్ర్యం ఉండేది కాదు . హింస ఉండేది కాదు . దానికి బాధ్యత ప్రతిపక్ష నాయకులదే, వారు చేసిన పాపం ప్రజలకు శిక్ష వేస్తుందని తెలియజేస్తున్నాను . హింసను రెచ్చగొట్టే సంఘటనలకు కొన్ని ఉదాహరణలు మీదృష్టికి తెస్తున్నాను . సోదరులు చల్లా రామకృష్ణా రెడ్డిగారు ఈ మధ్యకాలంలో ఒక ప్రసంగం చేస్తూ, .....

( అంతరాయం )

దయచేసి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను . సోదరులు చల్లా రామకృష్ణా రెడ్డిగారు ఒక ప్రసంగం చేస్తూ, నా పర్మిషన్ లేకపోతే కనీసం కాకి కూడా నియోజకవర్గంలో వాలదని చెప్పినదానిని బట్టి చూస్తే ఇది ప్రజాస్వామ్యమా లేకపోతే రాతియుగంలో ఉన్నామా ? అది ఆయన జాగీరా ? ఇటువంటి చర్యలు మీరు ఎవరయినా ఖండిస్తారా ? ఇంకొకసారి అనంతపూర్‌లో ఒక హింసను ప్రేరేపించే సభ జరిగింది . అందులో రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ నేను మూడు జిల్లాల మధ్యలో కేంద్రంలో వున్నాను . మీకు ఏదయినా అవసరం వస్తే కేక వేయండి నా ప్రైవేటు సైన్యంతో హాజరవుతాను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పని పడతాను వాళ్లను మట్టు పెడతాను అన్నారు . నాకు అర్థం కాని విషయం ఈయన ముస్సోలినా ? లేకపోతే హిట్లరుకు వారసుడా ? పిండారీలు చేసిన పరిపాలన లాగా పూర్వకాలం జానపద సినిమాలు గుర్తుకు

వస్తాయి .   ఇంత హింసా ప్రవృత్తితో ప్రజలను రెచ్చగొట్టడం ఎంతవరకు భావ్యం అని అడుగుతున్నాను .  మన గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారు వేరే సభలో మాట్లాడుతూ బాధ్యతారహితంగా .....

( అంతరాయం )

DR. M.V.MYSOORA REDDY: Point of order, Madam Speaker. According to paragraph-3 on page 412 of Kaul and Shakdher normally if a member during the speech makes any allegation in the House against another member without giving advance notice.... ఆయన ఏ మెంబరుకు నోటీసు ఇవ్వకుండా రామకృష్ణారెడ్డిగారు పేరు ప్రస్తావించారు . ఆయనకు నోటీసు ఇచ్చారా స్పీకర్‌గారు ఆ రకమైన రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అనంతపూర్ జిల్లాలోని ఒక ప్రేరేపిత సభలో గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ బాధ్యతారహితంగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేడమ్, మీరు ఇంతకుముందు మైసూరారెడ్డిగారు అడిగిన దానికి రూలింగ్ ఇవ్వలేదు . ఆ విధంగా రూలింగ్ ఇవ్వండి . రూలింగ్ ఇచ్చి నోటీసు ఇవ్వకపోయినా మా పేర్లు ప్రస్తావించవచ్చు అంటే అదేవిధంగా చెప్పమనండి . ఆ తరువాత మాకు కూడా అవకాశం ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ : నోటీసు ఇవ్వకుండా మాట్లాడవద్దండీ .
ఉ.11.30

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతున్న విధానం చూస్తే, ఏ ఒక్కరి మీదనో ఎలిగేషన్స్ పెట్టడం లేదు. ఫలానా మీటింగ్‌లో ఫలానా విధంగా మాట్లాడారని చెబుతున్నారు. అది ఓన్లీ రిఫరెన్సే తప్ప ఎవరి మీదా ఎలిగేషన్స్ పెట్టడం లేదు. అందుచేత రూల్ 281 డజ్ నాట్ ఎరైజ్ హియర్.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దానిపై మీరు రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : అందుకనే నేను గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఎవరిపైన అయినా సరే ఎలిగేషన్స్ చేయకుండా మాట్లాడడం బెటర్.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మీరు ఇంతకు ముందు మైసూరా రెడ్డిగారు చెప్పిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై దయచేసి రూలింగ్ ఇవ్వండి.

MADAM SPEAKER : Yes, I will give ruling.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, మీరు తప్పకుండా రూలింగ్ ఇవ్వండి. రూలింగ్ ఇచ్చే ముందు నిన్న వారి సభ్యులు గంటా పదిహేను నిమిషాలసేపు మాట్లాడినపుడు ఏ విధమైన పద్ధతిలో ఎంతమంది పేర్లు తీసుకున్నారు, ఎంతమంది మీద ఎలిగేషన్లు

పెట్టారు అనేది చూడండి. ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడుతున్న దాంట్లో ఎవరిపైన అయినా ఎలిగేషన్లు చేసారా అనేది చూడండి. ఆ విధంగా చూసి రూలింగ్ ఇవ్వండి.

MADAM SPEAKER : I already told you that I will give a ruling.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఆ సభలో ప్రసంగిస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎదుర్కోడానికి, వీలైతే మట్టు పెట్టడానికి ఆత్మాహుతి దళాలను ఏర్పాటు చేయండని పిలిచిన పిలుపు ప్రతి ఒక్క పేపర్లో వచ్చింది. అమెరికాలో ఈ ఆత్మాహుతి దళాలు ఎంత వినాశనానికి దారి తీసాయో మనకందరికీ తెలుసు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఆత్మాహుతి దళాలు ఏ ప్రమాదాన్ని ప్రజలకు కలుగజేస్తాయోనని ప్రజలు ఆందోళనతో వున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు అందరూ భయాందోళనలతో వున్నారు కాబట్టి నేను హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి ఈ ఆత్మాహుతి దళాల నుంచి మమ్మల్ని కాపాడమని కోరుతున్నాను. అదే విధంగా నేరస్థులకు టికెట్స్ ఇచ్చారని గౌరవ సభ్యులు చెప్పారు.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : వారు నా పేరు తీసుకున్నారు కాబట్టి, నాకు నోటీసు ఇవ్వకుండానే నా మీద ఎలిగేషన్స్ చేసారు కాబట్టి క్లారిఫికేషన్‌కు నాకు అవకాశం ఇవ్వండి. . I have to make a positive statement on this.

అధ్యక్షా, పోయిన నెల 25వ తారీఖున అనుకుంటాను, If my remembrance proves crorrect. అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ ఒక ధర్నా ఏర్పాటు చేసింది. వేలాది మంది పాల్గొన్న ధర్నా అది. ఆ ధర్నాను ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం ఒకసారి మనవి చేస్తాను. రాష్ట్ర వ్యాప్తంగా మొన్న ఈ మధ్యన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఒక ప్రత్యేకమైన రహస్య ఎజెండాను ఏర్పాటు చేసుకున్నది. ఆ ఎజెండా ప్రకారం వీలైన చోటల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సభ్యులు ఎన్నికలలో పోటీ చేయకూడదు. పోటీ అంటూ చేసినా, ఏదో ఒక మార్గంలో వారిని విత్‌డ్రా చేయించే ప్రయత్నం చేయాలి, ఎన్నికను ఏకగ్రీవం చేసుకోవాలి.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

తీరా ఒకవేళ ఎన్నిక అంటూ జరిగినా కూడా అన్ని రకాలుగా అధికార దుర్వినియోగం చేసి, డబ్బు ఖర్చు పెట్టి, తెలుగుదేశం పార్టీ గెలవడానికి ఏర్పాటు చేసుకోవాలి. ఒకవేళ అదీ వీలు కాకపోతే, గెలచిన కాంగ్రెస్ పార్టీ సభ్యులను మట్టు పెట్టాలి అని ఒక ప్రత్యేకమైన ఎజెండా ఏర్పాటు చేసుకుని ఈ కార్యక్రమాలను చేసింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తిరిగి అంతరాయం)

మొన్న జరిగిన ఎన్నికలలో కేవలం ఒక మాసం లోపల 16 మంది కాంగ్రెస్ పార్టీ వారిని, అందులో కొంతమంది గెలచిన ప్రజా ప్రతినిధులను చంపడం జరిగింది. ఇది చాలా దారుణం. ప్రజాస్వామ్య పద్ధతిలో మేము ధర్నా ఏర్పాటు చేసుకున్నాము. రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులంతా ఆ ధర్నాలో పార్టిసిపేట్ చేయడం జరిగింది. ఆ ధర్నా కార్యక్రమంలో నేను మాట్లాడుతూ, ఖచ్చితంగా చెప్పడం జరిగింది. అవసరమైన మేరకు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోడానికి ఏ మాత్రం వెనుకాడ కూడదు, కాంగ్రెస్ వాదులు తప్పనిసరిగా వాటిని ఎదుర్కోడానికి పూర్తిగా సిద్ధపడాలని

చెప్పడం జరిగింది. ఆ మాటలు మాట్లాడుతూనే నేను, ప్రతి గ్రామంలోనూ ఇటువంటి అరాచకాలను ఎదుర్కోడానికి ఆత్మాహుతి దళాలను కూడా ఏర్పాటు చేసుకోండి .............

(ట్రెజరీ బెంచెస్ నుంచి 'షేమ్, షేమ్' )

వస్తున్నానయ్యా, నేను చెప్పేది పూర్తిగా వినకుండానే మాట్లాడుతున్నారు మీరు. ఆత్మాహుతి దళాలను ఏర్పాటు చేసుకోండి, ప్రతి గ్రామంలోనూ కనీసం నలుగురు చచ్చిపోవడానికైనా సిద్ధపడేవారు తయారు కావాలని చెప్పడం జరిగింది. ఆత్మాహుతి దళాలు అంటే మేము చచ్చిపోవడానికి సిద్ధపడే వాళ్లే కాని, చంపడానికి సిద్ధపడే వాళ్లు కాదని కూడా చెప్పడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి చప్పట్లు)

అప్పుడు నా ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఖచ్చితంగా చెప్పాను. మేము మహాత్మా గాంధీ గారి వారసులమని చెప్పడం జరిగింది. మహాత్మా గాంధీగారు చెప్పిన అహింస, సత్యాగ్రహం అనే రెండే రెండు ఆయుధాలతో పోరాడడానికి సిద్ధపడుతున్నాము, చంపడానికి కాదు, చచ్చిపోవడానికి సిద్ధపడ్డానికి తయారవుతున్నామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, చావడానికైనా సిద్ధపడాలని చెప్పడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

మనిషి అనేవాడు పుట్టిన తరువాత ఏ దో ఒక రోజు చచ్చిపోక తప్పదు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, అహింస, సత్యాగ్రహం అనే రెండే రెండు ఆయుధాలతో పోరాడగలిగే ఆ కార్యక్రమంలో చచ్చిపోగలిగితే, దాని ద్వారా మనిషి పుట్టిన దానికి సార్ధకత వస్తుందని కూడా చెప్పడం జరిగింది.

నేను మరో విషయం కూడా చెప్పడం జరిగింది. ఈ ఆత్మాహుతి దళాలను ఏర్పాటు చేసుకున్నపుడు మనకు వున్న ఆయుధాలు సత్యాగ్రహం, అహింస అయినపుడు, చావడానికి అవకాశాలు ఎక్కువగా వుంటాయి. ఆ కార్యక్రమంలో మేము చచ్చినా, మా కార్యకర్తలు చచ్చినా, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో వుంది కాబట్టి, వారి పార్టీ కార్యకర్తలు యాక్సిడెంట్‌లో పొరపాటున చచ్చిపోయినా కూడా వారికి రు.2.00 లక్షలు, రు.3.00 లక్షలు ఎక్స్‌గ్రేషియాలు ఇస్తున్నారు కాని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు తెలుగుదేశం పార్టీ హంతకుల చేతిలో చంపబడినపుడు వారికి ఎక్స్‌గ్రేషియాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏ ఏ గ్రామానికి సంబంధించిన కార్యకర్తలు ఆ గ్రామంలో ఆత్మాహుతి దళాలుగా తయారైనపుడు, పొరపాటున వారు చచ్చిపోతే కూడా వారి కుటుంబానికి తగిన విధంగా మేలు జరిగేటట్లుగా ఇన్‌సూరెన్స్‌లు కూడా ఏర్పాటు చేసుకోమని చెప్పడం జరిగింది.

ఆ ఇన్‌సూరెన్స్ ప్రీమియం కూడా యాక్సిడెంట్ ఇన్‌సూరెన్స్‌కు మరీ ఎక్కువగా వుండవు. వెయ్యో, రెండు వేలో అవుతాయి. ఆ ఇన్‌సూరెన్స్ ప్రీమియం మొత్తాలను ఆయా గ్రామాలలో వసూలు చేయడానికి వీలు కాకపోతే, మీకు చాతకాకపోతే, నేను వచ్చి ఆ ఆత్మాహుతి దళాల తరఫున ఇన్‌సూరెన్స్‌ను చేయించడానికి బొచ్చె పట్టడానికి సిద్ధంగా వున్నానని చెప్పడం జరిగింది. అధ్యక్షా, దయచేసి గమనించండి. మొత్తం మీద నేను ఏమి మాట్లాడినా, అహింస, సత్యాగ్రహం అనే రెండే రెండు అమూల్యమైన ఆయుధాలు మాకు వున్నాయి తప్ప, వేరే ఏ విధమైన ఆయుధాలూ కూడా మాకు లేవని కూడా చెప్పడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఒక సామెత చెప్పినట్లు 'రామునితో కపివరుండు ఇట్లనియె' అని నేను చెప్పిన మాటలను ప్రక్కన పెట్టి 'రాముని తోక పివరుండు ఇట్లనియె' అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇది చాలా సత్యదూరం. ఎందుకంటే, నిన్న కాక మొన్న నా దగ్గరకు పెనుకొండకు సంబంధించిన, పెనుకొండ మండలానికి సంబంధించిన 10, 15 మంది కార్యకర్తలు వచ్చారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తిరిగి అంతరాయం)

ఉ.11.40

వారితోకూడా ఖచ్చితంగా ఇదే మాట చెప్పడం జరిగింది. మీ మీ పరిధిలో, అంటే ఒక్కో గ్రామంలో నలుగురు కలిసి వెళ్లకండి. ఎక్కడయినా తెలుగుదేశం పార్టీవారు దౌర్జన్యానికి దిగితే లెక్కచేయవద్దు. భయపడవద్దు. వారి వద్ద బాంబులుంటే మీరు బాంబులు పట్టుకోవద్దు, మీకున్న ఆయుధం కేవలం సత్యాగ్రహం, అహింసతప్ప మరొక ఆయధం ఉండనే కూడదు. మీరు ఆ విధంగా సత్యాగ్రహం, అహింస ఈ రెండు ఆయుధాలతో అవసరమయిన మేరకు రాజకీయ పోరాటాలు చేద్దాము. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దామని, అలా అయితే అన్ని విధాలుగా బాసటగా ప్రజాస్వామ్యబద్ధంగా గెలవడానికి మేము సిద్ధపడతామని చెప్పాను తప్ప మరొకటి కాదు. ఎట్టి పరిస్థితిలోనూ మా పోరాటం ఆగదు. ఎట్టి పరిస్థితిలోనూ ఈ తెలుగుదేశం పార్టీ చేస్తున్న హింసావాదానికి వ్యతిరేకంగా మా పార్టీ పోరాటం ఆగదు. మేము చనిపోవడానికి సిద్ధపడతామనీ, మా ఆయుధాలు కేవలం సత్యాగ్రహం, అహింస తప్ప మరొకటి ఉండవని ఈ సందర్భంగా సవినయంగా మనవిచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరిః పాపం, రాజశేఖరరెడ్డిగార్ని చూస్తూ ఉంటే, ఆయన ఆవేశంతో చేసిన ప్రకటన సమర్ధించుకోవడానికి, సరిదిద్దుకోవడానికి వారు ఏ విధమయిన ఆవస్థలో ఉన్నారో, ఆత్మ రక్షణలో ఉన్నారో మాకు స్పష్టంగా తెలుస్తోంది. ప్రజాస్వామ్యానికి కొత్త నిర్వచనం, అహింసకు కొత్త నిర్వచనం, ఆత్మాహుతి దళాలకు కొత్త నిర్వచనం రాజశేఖరరెడ్డిగారి ద్వారా తెలుసుకునే అవకాశం మాకు లభించింది.శ్రీలంక ఆత్మాహుతి దళాలు, అమెరికా ఆత్మాహుతి దళాలు, పాకిస్తాన్ ఆత్మాహుతిదళాలు, కాశ్మీర్ ఆత్మాహుతి దళాలు ఏమి చేస్తున్నాయి. ఆత్మాహుతి దళాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ఉన్న నిర్వచనం ఏమిటి? రాజీవ్‌గాంధిని చంపినవారు కూడా ఆత్మాహుతిదళాలే. ఆ ఆత్మాహుతి దళాలకు పోలిన దళాలను రాజశేఖరరెడ్డిగారు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారా? ఒకవైపు ఇందిరాగాంధి, రెండవ వైపు రాజీవ్‌గాంధి వీరిద్దరూ ఆత్మాహుతి దళాలకు బలి అయినారనే వాస్తవాలు రాజశేఖరరెడ్డిగారు మరచిపోయినారు. ఆ నిర్వచనాన్ని మరచిపోయి ఈ విధంగా ఆత్మాహుతి దళాలకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు చెప్పిన దానినిబట్టి చూస్తే, ఆ ఆత్మాహుతి దళాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యం హత్యలకు గురి చేయాలనీ, హింసను ప్రేరేపించాలనితప్ప వేరేది కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇప్పటికయినా ఆయన ఖచ్చితంగా ఎలాంటి అరమరికలు లేకుండా తన ఆత్మాహుతి దళాలకు సంబంధించిన తన ప్రకటనను సమర్ధించుకోవడంమాని, విత్‌డ్రా చేసుకోవాలని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః నేను డిఫెన్స్‌లో పడ్డానుఅని మంత్రి శ్రీహరిగారు అంటున్నారు. నేను డిఫెన్స్‌లో పడ్డానోలేదోకానీ శ్రీహరిగారికి నేను చెప్పేదేమంటే, ఆత్మాహుతి అంటే తెలుగు నిఘంటువులో దయచేసి అర్ధం చూడమనండి. ఆత్మాహుతి అంటే చనిపోవడానికి సిద్ధం . టెర్రరిజంతో ఆఖరుకు సుభాష్ చంద్రబోసు లాంటి దేశ భక్తుడు కూడా బ్రిటిష్‌వారితో పోట్లాడలేకపోయారు. మహాత్మాగాంధిగారు చెప్పిన మార్గాలలో ఆ రోజు, ఈ రోజూ మేము పోతున్నాము. వారి పార్టీ వారు చెప్పేది ఎలా ఉందంటే సుమతీ శతకములో.... వేమన పద్యంలో మూర్ఖుడి మనస్సు రంజింపరాదుఅని ఉంది....

శ్రీ కడియం శ్రీహరిః ఆ పద్యాన్ని వారు పూర్తిగా చదవలేకపోయారు...

SRI Y. RAMAKRISHNUDU: I am on a point of order అధ్యక్షా. 304 మీద గౌరవసభ్యులు మాట్లాడుతూ ఉన్నారు. మాట్లాడేటప్పుడు ఎక్కడయినా డీవియేషన్ ఉన్నా, ఏదయినా ఎలిగేషన్స్ ఉన్నా, ఏదయినా పర్టిక్యులర్ పేరు పెట్టి ఎలిగేషన్ చేసినప్పుడు అది 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ రాజశేఖరరెడ్డిగారు ఒప్పుకున్నారు. నేను అన్న మాట వాస్తవమని అన్నారు.ఇప్పడు ఇంటర్‌ప్రిటేషన్ ఇంకొక విధంగా చేస్తున్నారు. బహుశా అక్కడ ఆ సభలో చేశారోలేదో తెలియదు. ఇంత వివరంగా చెప్పారో లేదో తెలియదు. ఇంకా ఇంటర్‌ప్రిటేషన్ ఇస్తున్నారు. గౌరవ సభ్యులు వాస్తవం చెప్పడం జరిగింది. అది నేను అన్నాననివారు ఒప్పుకోవడం జరిగింది. ఇక్కడ ఎలిగేషన్ ఏమి ఉంది? ఎలిగేషన్ ఉంటేనే 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అలౌ చేయాలి. కానీ ఎలిగేషన్స్ లేనప్పుడు 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కి తావు లేదు. అటువంటి సందర్భంలో ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు, ఇంకొక సభ్యుడు మధ్యలో మాట్లాడడానికి అవకాశం ఎక్కడ ఉందనేది నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఒకవేళ నేను తప్పు వింటే క్లారిఫై చేయమంటున్నాను. రాజశేఖరరెడ్డిగారు ఇంతకుముందు మాట్లాడుతూ, టెర్రరిజంతో సుభాష్ చంద్రబోసు కూడా బ్రిటిష్ సైన్యంతో ఎదుర్కోలేకపోయారనే పదం నాకు వినిపించింది. తప్పుఅయితే సరిచేయమనండి. ఆ విధంగా అన్నట్లయితే సుభాష్ చంద్రబోసు ఒక టెర్రరిస్ట్‌అనే అభిప్రాయం మన సభ చెప్పినట్లు అవుతుంది. ఒకవేళ అలా అన్నట్లయితే కొంచెం సరిచేసుకోమనండి, ఇంక వేరే ఏమీ లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః బ్రిటిష్ వారితో పోరాడడానికి అహింసా మార్గంలో పోవాలని మహాత్మాగాంధి చెప్పారు. దానికి వ్యతిరేకంగా హింసావాదంతో పోరాడడానికి సుభాష్‌చంద్రబోసు వెళ్లారు. వారు సామాన్య నాయకులు కాదు. మహాత్మాగాంధిగారికి వ్యతిరేకంగా, ఆయన నామినీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయిన మహా గొప్పవాడు. ఆయన గురించి ఏమయినా కించపరచే మాట ఎక్కడయినా అని ఉంటే నేను పూర్తిగా క్షంతవ్యుణ్ణి. అది కానే కాదు. నాకు అటువంటి ఉద్దేశ్యం లేదు. మహాత్మాగాంధి వాదం అహింసావాదం . సుభాష్ చంద్రబోసు బ్రిటిష్‌వారి హింసను మనం హింసతో ఎదుర్కోవాలని తనంతటతాను ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అది తప్ప నాకు వేరే ఉద్దేశ్యం లేదు.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః తమరు ఛెయిర్‌లో ఉన్నప్పుడు, సభలో తెలిసికానీ, తెలియకకానీ ఏదయినా జరిగినప్పుడు దానిని సరిచేయవలసిన అవసరం ఉంది. అందుకే తమ దృష్టికి తీసుకువచ్చాను. వేరే ఇంటెన్షన్‌తో కాదు. వారు చెప్పేదేమంటే, మహాత్మాగాంధి అహింసావాదాన్ని చేశారు. దానిని నమ్మనివారు దానికి వ్యతిరేకంగా హింసఅనే పదం వాడారు. వారి భాద అంతా మనకు సైన్యం ఉండాలని, పోరాడాలని అన్నారు. సైన్యంతో చేసేదానిని హింసఅని అనరు. కాబట్టి ఆ చిన్న పదాన్ని సరిచేసుకోవాలని చెబుతున్నాను. వేరే ఇంటెన్షన్‌తో కాదు.

ఉ.11.50

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, బేసిక్‌గా, ఇక్కడ సమస్య నేను టెర్రరిస్టుగా సూయిసైడ్ స్క్వాడ్ ని ఏర్పాటు చేయాలని చెప్పి నేను డిఫెన్స్‌లో పడి, వివరణలు ఇచ్చుకొనే పరిస్థితికి వచ్చానని, ఆ విధంగా డిఫెన్స్‌లో పడ్డానని శ్రీహరి గారు, రామకృష్ణుడు గారు చెపుతున్నారు. ఆ రోజు నేను మాట్లాడిన మాటల ఆడియో, వీడియో టేప్స్ చూడండి. నేను ఆ రోజు ఆ

వివరణ ఇచ్చానా ? లేదా ? ఆ రోజు 'ధర్నా ' లో సూయిసైడ్ స్క్వాడ్ అని చెప్పి ఆ సూయిసైడ్ స్క్వాడ్ పనిచేసే విధానము అహింస, సత్యాగ్రహము అనే విధంగా, ఆ సందర్భములో చెప్పానా? లేదా ? అనేది ఆ ఆడియో, వీడియో టేప్స్‌లో చూడండి.

(అంతరాయం)

నన్ను పూర్తి చేయనీయండి.

మేడమ్ స్పీకర్ :- ఎంతసమయం తీసుకొంటారండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- ఉండండి అధ్యక్షా. నన్ను పూర్తి చేయనీయండి. నేను ఆ రోజు సూయిసైడ్ స్క్వాడ్ అని మాట్లాడినప్పుడు, ఇటువంటి వివరణలు ఇచ్చి ఉండకపోతే, నేను శాశ్వతముగా రాజకీయల నుండి తొలగిపోడానికి , ఈ శాసనసభలో ఇక్కడే రాజీ00ామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ ఆయన చెప్పనట్లు 'రామునితోక పివరుండిట్లనియె' అని డివైడ్ చేసినట్లు చెపుతున్నారు. నేను సూయిసైడ్ స్క్వాడ్ అని చెప్పాను. అహింస, సత్యాగ్రహం గురించి ఆ రోజు మాట్లాడలేదని చెప్పించే ప్రయత్నం సభ్యులు చేస్తున్న సందర్భంలో అది నిజమా, ఇది నిజమా, అన్నది మీరే తేల్చండి. నేను చెప్పిందే నిజమని తేలితే, ఆ రోజే నేను ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చిఉంటే, ఈయన రాజీనామా చేస్తారేమో చెప్పమనండి. నాపై ఇష్టం వచ్చినట్లు ఆయన మాట్లాడుతున్నారు. ఒక యింక్వయిరీ వేయించండి. ఆడియో, వీడియో టేప్స్‌ని తెప్పించుదాం. వాటిని పరిశీలించండి. విషయాలు తెలుస్తాయి.

(అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, నేను పద్యం చదివి వినిపిస్తాను. తివిరి ఇసుమున తైలము తీయవచ్చు, తిరిగి కుందేటి కొమ్మును సాధించవచ్చు, దవిలి మృగతృష్ణలో నీరు త్రాగవచ్చు, చేరి మూర్ఖుని మనసు రంజింపరాదు. అధ్యక్షా, పత్రికలలో చాలా స్పష్టముగా వచ్చింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీ రఘువీరారెడ్డి గారు నిన్న ప్రసంగిస్తూ, నేరస్థులకు టికెట్స్ ఇచ్చారని తన ఉపన్యాసములో ఎంతో చాకచక్యం ప్రదర్శిస్తూ చెప్పారు. మా పార్టీ నుండి టికెట్స్ తీసుకొన్న వారిలో లెక్చరర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, మహిళలు ఉన్నారు. మా ముఖ్యమంత్రి గారు ప్రజాస్వామ్య బద్ధంగా మంచి వారికే టికెట్స్ ఇచ్చారని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. అదే జిల్లాలో ఉన్న రఘువీరారెడ్డి గారు గమనించడం లేదు. వాస్తవాలు జీర్ణించుకోండి. మీరు మాట్లాడినప్పుడు మేము విన్నాము. కోరుట్ల మండలం మందలపల్లిలో ఎమ్.పి.టి.సి. కి మీరు టిక్కెట్టు ఇచ్చిన అభ్యర్థి కి దొంగనోట్ల మార్పిడి కేసులో సంబంధం ఉన్న మాట వాస్తవమా ? కాదా ? ఎల్లనూరు మండలంలో వెన్నుపూసపల్లిలో అతి ఫ్యాక్షనిస్ట్‌గా పేరుగాంచిన బోగాది నారాయణరెడ్డి భార్య గ ంగమ్మకి మీరు టిక్కెట్టు ఇవ్వలేదా ? రఫ్తాడు మండలం మండలాధ్యక్షురాలు చెన్నమ్మ భర్త బలరాముడు కన్విక్ట్ అయ్యాడా ? లేదా ? గుత్త వెంకటనాయుడు ఉరఫ్ పులినాయుడు, ఎమ్.పి.పి. అనేక నేరాల్లో నిందితుడా కాదా ? సాక్షాత్తు సి.ఎల్.పి. ఉపాధ్యక్షుడు జె.సి. దివాకరరెడ్డి గారి తాడిపత్రి మండలాధ్యక్షుడు సుంకెరెడ్డి 'రేప్' కేసులో ఉన్న మాట వాస్తవమా ? కాదా ? ఈ ఒక్క తాలూకా పరిధిలోనే ఇన్ని కేసుల్లో కాంగ్రేస్ వారుంటే రాష్ట్రం మొత్తం మీద పరిశీలిస్తే, ఎన్ని వేల మంది నేరస్తులు తిరుగుతున్నారో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో చాలా హింస జరిగిందంటున్నారు. రఘువీరారెడ్డి గారు గ్రాడ్యుయేట్. తెలివైన వ్యక్తి. ఈ విషయాలు గమనించండి. 1995వ సంవత్సరంలో మర్డర్లు 61 జరిగితే, 2001వ సంవత్సరంలో 26 జరిగాయి. బాంబులు విసిరే విషయాలు చూద్దాం.

మా నాయకులు ఎవరూ బాంబులు చూడలేదు. ఏదో సినిమాల్లో, కత్తులు, కటారులు, చాకులు చూశాము. కానీ, వాస్తవంగా బాంబులు చూడలేదు. 1995లో 71 కేసులైతే 2001వ సంవత్సరంలో 43. పొలిటికల్ మర్డర్స్ 1998లో 149 అయితే, 1999లొ 102, 2000లో 59, 2001వ సంవత్సరంలో 45. నేరాలు తగ్గాయా ? లేదా ? వాస్తవాలు గమనించాలని కోరుతున్నాను. హీనియస్ క్రైమ్స్ 1998లో 48,1999లో 38, 2000లో 33, 2001లో 15 మాత్రమే జరిగాయి. రేప్స్ 1998లో 38, 1999లొ 96, 2000లో 72, 2001లో 50 జరిగాయి. నేరాల గ్రాఫ్ తగ్గుతోందని తెలియజేస్తున్నాను. హోం మంత్రి గారు సమర్థవంతముగా చర్యలు తీసుకొంటున్నారని అనడానికి ఇది నిదర్శనమని తెలియజేస్తున్నాను. ధర్మవరం ప్రాంతములో 1989 నుండి 1994 వరకు ఎన్నో అక్రమాలు, అధర్మాలు జరిగాయి, ఎన్ని మానభంగాలు జరుగుతున్నాయో మీరు చరిత్ర తిరగేస్తే పుంఖాను పుంఖాలుగా తెలుస్తాయి. సి.ఎల్.పి. ఉపనాయకుడు దివాకరరెడ్డి తిరుగులేని నాయకుడుగా అధికారంలో ఉన్నారు. రఘువీరారెడ్డి గారు తెలివైన లెజిస్లేచరుగా మంత్రిగా అప్పుడు ఉన్నారు. ఏ ఒక్క రోజైనా ఇన్ని వేల నేరాలు, ఘోరాలు జరిగితే కనీసం పరామర్శించారా ? అడిగారా ? కష్టనష్టలు తీర్చారా? కనీసం పేపరు స్టేట్మెంట్ అయినా ఇచ్చే ధైర్యం ఉందా ? అని ఈ సభా ముఖంగా అడుగుతున్నాను. ఈ రోజు అన్యాయాల గురించి, సిద్ధాంతాల గురించి మాట్లాడుతున్నారు. ఆయన చనిపోయిన ఓటర్స్ లిస్ట్ చెప్పారు. అనంతపూర్ జిల్లా చెర్లోపల్లిలో శివశంకరరెడ్డి భార్య, పంచాయితీ ఎలక్షన్స్‌లో పోటి చేసి ఓడిపోయింది. ఓడిపోయిందన్న సానుభూతి కూడా లేకుండా శెనక్కాయల పొలంలో 5 గంటల సమయంలో వేమనారాయణ రెడ్డి, మరో 13 మంది వెళ్లి వేటాడి, వెంటాడి ఆమె తలను, మొండెమును వేరు చేశారు. తల, మొండెము వేరు చేసిన నిందితులను అరెస్టు చేయాలని అడగడం లేదు. నష్ట పరిహారము ఇవ్వమని అడగడం లేదు, కనీసం మొండెం ఇవ్వమని అడుగుతున్నాము. సుశిక్షితులైన కార్యకర్తలు మీ పార్టీలో ఉన్నారు. కనీసం ఆ మొండెమునైనా హాండోవర్ చేయండి. జీవితాంతము కృతజ్ఞతగా ఉంటాము. కనీసం ఆ మొండెము ఇస్తే ఆమె పిల్లలు ఆనందముగా ఉంటారు. ఆ సహాయమైనా చేయాలని కోరుతున్నాము. మీ సుశిక్షితులైన కాంగ్రేస్ కార్యకర్తల చేతుల్లో ఉంది. మాకు తెచ్చి ఇవ్వాల్సినదిగా కోరుతున్నాము. కొడికొండలో నారాయణ స్వామి అనే అతను కంకుల దగ్గర కావలిగా ఉంటే రాత్రిపూట వెళ్లి తల ముక్కలు ముక్కలుగా పగల కొట్టారు. ఒక వేళ అతను కొన ఊపిరితొ ఉన్నాడేమో అని చెప్పి తెల్లవారు జామున మళ్లీ వెళ్లి ఆ తలని నుజ్జు నుజ్జు చేశారు.

మ.12.00

గుంటూరు జిల్లా కర్లపాల మండలం పెద్ద మారుపువారిపల్లి , పి. సాంబయ్య (టిడిపి) ని తేదీ 14.8.2001న పి. సుబ్బారావు మరి 21 మంది కాంగ్రెసు కార్యకర్తలు దారుణంగా దాడి చేసి హతమార్చారు. మీరేనా ప్రజాస్వామ్యం గురించి ధర్మ పన్నాలు వల్లించేది? అదే విధంగా తేదీ.12-2-2001 సంవత్సరంలో 'యాడికి'లో ఎమ్.పి.టి బాలసతీష్‌ను దారుణంగా హత్య చేశారు. ఒకటి బాగా గమనించాలి . అదేమంటే, దీనిని టిడిపి తీవ్రంగా ఖండించింది. ముఖ్యమంత్రి గారు స్పందించారు. ఆ వ్యక్తిని పార్టీ నుంచి తొలిగించారు. ఎన్నడూ లేని విధంగా రూ. 2 లక్షల ను ఆయన ఆచూకీ తెలిపిన వారికి రివార్డు ప్రకటించాము. మేము ముందు ముందు పార్టీ వారు అతనికి ఎటువంటి సహాయం చేయకూడదని తీర్మానం చేశాము. నిందితుని అరెస్టు చేసి, జైలుకు పంపాము. మేము ఒక ఎమ్పిటిసికే స్పందించాము. మీరు ఎప్పుడయినా స్పందించారా అని అడుగుతున్నాను. మా ప్రభుత్వం, ఈ ప్రభుత్వం స్పందించింది.

ఇదే భాగ్యనగరంలో నడిబొడ్డున ఒక శాసన సభ్యుడు బాంబు దాడికి గురయ్యారు. ఆయన ఈ శాసన సభలో ' అయ్యా నా ప్రాణాలకు ముప్పు వాటిల్ల బోతోంది, నాకు రక్షణ కల్పించండి ' అని, గగ్గోలు పెడితే కూడా మీరు స్పందించని తీరు, కిరాతకంగా అతను చంపబడినా మీరు ఏమి చేశారో ఒక్కసారి ఆలోచించుకోండి. మీరు స్పందించక పోయినా, మేము స్పందించాము. అలాంటి మీరేనా ఇప్పుడు ధర్మపన్నాలు మాట్లాడేది?

గుంటూరు జిల్లా అప్పిరాజపల్లి , సగ్గిరాల కనక రాజు, మరియు సగ్గిరాల రమేష్ అనే దళితులను దారుణంగా చంపిన చరిత్ర మీకు లేదా అని అడుగుతున్నా. అదే విధంగా మెదక్ జిల్లా బసప్ప బండ్ల నారాయణ అనే కాంగ్రెసు వ్యక్తి ని 35 మందితో కొడవళ్లు, గొడ్డళ్లతో , దారుణ మారణాయుధాలతో హత్యచేశారు. తేదీ.17.7.2001 నాడు, అదీ ఖచ్చితంగా ఎన్నికల కౌంటింగ్ రోజున.

ప్రకాశం జిల్లా పొట్లపాడు విలేజ్‌లో యాదగిరి వేంకటేశ్వర్లు, బొమ్మిసెట్టి సాంబయ్య అనే టిడిపి కార్యకర్తలను కాంగ్రెసు నాయకులు పి. నారాయణ 17 మందిని హత్య చేశారు. బేతంసెట్టి తిరుపతయ్యని, అతని అనుచరులను తీవ్రంగా గాయపరచారు. ప్రకాశం జిల్లా పోలంపల్లి, కె.మాణిక్యమ్మ అనే ఆమెను, స్త్రీ అని కూడా చూడకుండా చంపారు. ఆ చంపిన వ్యక్తి రామినేని సూర్యచంద్రరావు. తీవ్రంగా గాయపరిచారు. ఇప్పుడు ఎన్నెన్నో ధర్మపన్నాలు చెపుతున్నారు. ఎంతమందినో చంపారు. మీ చరిత్ర యింకా చాలా వుంది. వివరాలకు పుస్తకం వుంది.

ప్రకాశం జిల్లా లక్కపాలెం, కె.చినకోటయ్య, (టిడిపి)ని తేదీ. 16.7.2001 న కుర్రకారు నారాయణ మరి తొమ్మిది మంది కాంగ్రెసు వాళ్లు ఇంటిపై బాంబులు, మరియు ఆయుధాలతో దాడి చేసి చంపారు. అది వాస్తవము అవునా కాదా చెప్పండి.

వరంగల్ జిల్లాలో టిడిపి కార్యకర్తలపై దాడులు జరపడం దారుణం, అమానుషం . మండ్రాయి, ఆగన్‌పేటలలో బ్యాలెట్ బాక్స్‌లు ఎత్తుకు పోయి, దాడులు చేసిన విషయం వాస్తవం అవునా కాదా?

అదేవిధంగా అనంతపురం జిల్లాచరిత్ర చూసినట్లయితే చాలా విషయాలు తెలుస్తాయి. ఇక్కడ యింతవరకు వారు హింస గురించి మాట్లాడారు. నాదో చిన్న క్లారిఫికేషనండీ. ఆత్మ రక్షణ దళం, ఆత్మాహుతి దళం అంటే తెలుసుకోవలసి వుంది. పెద్దలు రాజశేఖర రెడ్డి గారికి చెప్పగలిగినంతటి వాణ్ణి కాదు గానీ, ఆత్మ రక్షణ దళం అంటే తమ ప్రాణాన్ని తాము కాపాడుకునే దళ ము. ఇక ఆత్మాహుతి దళం అంటే ఒకరి ప్రాణాలను తీయడానికిగాను తమ ప్రాణాలను తీసుకోగలగడము అన్న డిఫరెన్స్ తెలుసుకోవలసిందిగా కోరుతున్నాను.

వాళ్లు అహింస, అహింస అని మాట్లాడుతున్నారు. 1989 వ సంవత్సరం నుంచి 1994 వ సంవత్సరం వరకు అనంతపురం, కడప జిల్లాలలో ప్రపంచ యుద్ధాన్ని మైమరపించే రీతిలో , ఒళ్లు గగుర్పొడిచే విధంగా, ఒళ్లు జలదరించే రీతిలో జరిగిన సంఘటనలను అన్నింటినీ తమ దృష్టికి తెస్తున్నాను.

అక్టోబరు 9 వ తేదీన ముఖ్య మంత్రి పదవి యివ్వనందుకు వై.ఎస్. మద్దతు దారుల ఆగడాలు చూడండి. వంతెనలకు నిప్పు పెట్టారు. అక్టోబరు 10 వ తేదీన, వై.ఎస్ . వర్గీయులు దాడి చేశారు. రైల్వే కోడూరులో ఉద్రిక్తత నెలకొంది. రోజుకు ఒక హత్య, పూటకు ఒక దొంగతనం జరిపారు. వై.ఎస్. రాజిరెడ్డి పై, కె.సి. ప్రభాకర రెడ్డి గారి ధ్వజం . హింసకు మూలం మీరు. అదే విధంగా ముఖ్యమంత్రి పదవి రాలేదని మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కె.సి, వై.ఎస్. వర్గాల కారణంగా ఆస్తి నష్టం ....

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, ఈవేళ వున్నటువంటి 304 గురించి మాట్లాడాలి. ఎప్పుడో జరిగిపోయిన వాటిని గురించి, ఎప్పుడో ఏదో అలా జరిగాయని పేపర్లలో వచ్చిన అభూత కల్పనల గూర్చి మాట్లాడటం కాదు. పదో, పదిహేనేళ్ల క్రితమో పేపర్లలో వచ్చిన అభూత కల్పనల గూర్చి మాట్లాడటం కాదు. దయచేసి వీటిని రికార్డుల నుంచి తొలగించమని కోరుతున్నాను. వారు ఇలా యిక్కడ మాట్లాడం న్యాయమా చెప్పండి?

శ్రీ పల్లె రఘు నాథ రెడ్డి :– అధ్యక్షా, అభూత కల్పనలు కావండీ, పేపర్లలో వచ్చినవి. బుక్ ప్రింట్ చేశాము. కావాలంటే తమకు పంపిస్తాము. మేము ఏదో చెప్పడం లేదు. వాళ్లు అహింస, అహింస అంటూ ఏదో మాట్లాడుతున్నారు. దానికి వాళ్లు చేసిన కార్యాల మచ్చుతునకలు తెలియజేస్తున్నాను.

ఉదాహరణకు నిమ్మతోటను నరికి వేశారని వై.ఎస్. రాజిరెడ్డిపై జె.సి. ఫిర్యాదు. వై.ఎస్.పై మంత్రి డిమాండు. వై.ఎస్.ద్రోహి, దొంగ, హంతకుడు అని నిప్పులు చెరిగిన దివాకర రెడ్డి. రాజుకున్న రాజకీయ కక్షలు. రాజశేఖర రెడ్డి ద్రోహి మాత్రమే కాదు. ప్రపంచ ద్రోహి ...

(అంతరాయం )

(కాంగ్రెసు పార్టీ సభ్యులు శ్రీ పి.వేణు గోపాల రెడ్డి, శ్రీ వనమా వెంకటేశ్వర రావు, ఎమ్.తిప్పే స్వామి , శ్రీ కె. సూర్య ప్రతాపరెడ్డి తమ తమ స్థానాలను వదిలి పోడియం దగ్గరకు వెళ్లారు)

మేడమ్ స్పీకర్ :– రఘు నాథ రెడ్డి గారూ ఆవేశ పడ వద్దు . సబ్జెక్టు మాట్లాడండి.

శ్రీ పల్లె రఘు నాథ రెడ్డి :– ఆవేశం కాదండీ, పేపర్లలో వున్నాయి.

( పోడియం వైపు వెళ్లిన గౌరవ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి :– అధ్యక్షా, మాకు అభ్యంతరం లేదు. గడచిన 30 సంవత్సరాల క్రితమో, 20 సంవత్సరాల క్రితమో జరిగిన వాటిని యిక్కడకు తీసుకు వచ్చి మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. కానీ వారికి అవకాశం యిచ్చారు కనుక, మాకు కూడా అవకాశం యివ్వండి. మేమూ మాట్లాడతాము. ఈ రోజు తీసుకున్న సబ్జెక్టును మాత్రమే మాట్లాడమనండి. లేక పోతే మాకూ అవకాశం యివ్వండి. ఇదివరలో హౌస్‌లో యిలాంటి చర్చలు వచ్చాయి. నేను హైదరాబాదులో మతకలహాలలో దాదాపు 300 మందిని చంపడానికి కారణమని, కడప నుంచి మనుషులను తీసుకు వచ్చానని పేపర్లలో వచ్చిన విషయాన్ని గూర్చి యిక్కడ అన్నారు. దానిపై ఎంక్వయిరీ కమిషన్‌ను వేశారు. ఆ కమిషను క్యాటగారికల్‌గా " no reputed political person is involved " అని నన్ను అబ్సాల్వ్ చేసిన విషయం చరిత్రకు తెలుసు . కానీ యింకా ఈ విషయాలను వారు అరిగిపోయిన గ్రామ ఫోన్ రికార్డులా మాట్లాడుతూ వుంటే నేను చెపుతున్నాను. ఇంతకు ముందు కూడా చెప్పాను. ఎవరికైనా సరే మనిషికి ఒకసారి, రెండుసార్లు, మూడు సార్లు చెప్పవచ్చు. పశువులకు చెప్పలేము. మీరు మనుషులా పశువులా? తేల్చుకోండి. ఇది న్యాయమా? ఇంతగా చెప్పినా మీరు వినరు. అధికారం మీ చేతుల్లో వుంది. తప్పు చేస్తే చర్య తీసుకోండి. అధికారం వుంది చర్య తీసుకోండి చేతకాదు అంటే ఊరుకోండి. మనుషులకు ఒకసారి, రెండుసార్లు, మూడు సార్లు నాలుగు సార్లు చెపుతాము. మీకు ఎన్ని సార్లు చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. వీళ్లు ** ★★. ఒకసారి కాదు, రెండు, మూడు సార్లు చెప్పినా వినడం లేదు. కాబట్టే యింత అన్యాయంగా మాట్లాడుతున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు :– అధ్యక్షా, సభ్యులు మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నాయకులు మాట్లాడవలసి వుంది. ఏదయినా చెప్పదలచు కుంటే పార్లమెంటరీ భాషలో మాట్లాడితే బాగుంటుంది. అలా అనడం మంచిది కాదు. ముందు గౌరవ సభ్యులు, ప్రతిపక్ష నాయకులు తమ మాటలను వెనుకకు తీసుకోవడమో, లేక సభ్యులకు క్షమాపణ చెప్పడమో చేయవలసిందిగా కోరుతున్నాను.

---

** Expunged as ordered mby the Chair

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, మనిషికో మాట, పశువుకో దెబ్బ అనే సామెత వుంది. సామెతను మీరు వినే వుంటారు. మేము మనుషులకు అయితే ఒకసారి, రెండు సార్లు, మూడు సార్లు చెప్పాము. ★★ .

(INTERRUPTIONS)

MADAM SPEAKER: I am expunging from the records.

మ.12.10

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:అధ్యక్షా, జరిగిన సంఘటనల మీద వాళ్ల చరిత్ర, మా చరిత్ర దేశ ప్రజలు,రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మర్చిపోరు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కాని లేనప్పుడు కాని ఎవరు చంపారు, ఎప్పుడు చంపారు, ఎక్కడ చంపారు అనేది బ్రహ్మాండమైన చరిత్ర వారికి వుంది. దానిని ఒకవేళ రూపుమాపుకోడానికి లేకపోతే పత్తిఇత్తులం అని చెప్పి ఎవరి మీదనో అపవాదులు వేయడానికి ప్రయత్నం చేస్తే ఇక్కడ నాలుగు గోడల మధ్య మాట్లాడితే రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో లేరు. హైద్రాబాదులో 350 మంది చంపింది అన్నది మేము అనలేదు. దివాకరరెడ్డిగారో, మైసూరారెడ్డిగారో నీవు ద్రోహి నీ వర్గంతో పోరాటం చేసి మనుష్యులను చంపుకొంది మాకోసం ఏమీ కాదు. ఇటువంటి సంఘటనలు , అకృత్యాలు, అన్యాయాలు జరిగాయి. మీ వెనుక చరిత్ర ఈ రకంగా వున్నది. మీరు ఎక్కువ మాట్లాడ వద్దు , తప్పుడు ప్రకటలు చేయవద్దు, ఈ రాష్ట్రాన్ని మభ్య పెట్టవద్దు. ఈ రాష్ట్ర ప్రజలను వచ్చించవద్దు అని మేము చెబుతున్నది కాదు, జరిగిన చరిత్ర చెబుతున్నది. ఆ మాటలు వాళ్ల ముఖ్యమంత్రులు అన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ రకంగా జరిగాయి. ఒకటి, రెండు, మూడు సార్లు చెబితే వినకుండా మనుష్యులకు ఒకసారి చెబితే వింటారు కాని పశువులకు మేము ఎన్నిసార్లు చెప్పాలి ఇవి మేము అనేవి కావు. జనార్దనరెడ్డిగారు, చెన్నారెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారు అన్న మాటలు. చరిత్ర వుంటే దానికి సమాధానం చెప్పుకోలేని వాళ్లు చరిత్రను మళ్లీ ఇప్పుడు చెబితే వుంటే దానికి నీతులు చెప్పాలని అనుకొంటే ఆంధ్ర రాష్ట్రం నిద్రపోదు అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వాళ్లు చేసినటువంటి అకృత్యాలు వాళ్లతోనే కొట్టుకుపోతాయి తప్పా మేము అన్నని కావు మేము చెప్పినవి కావు. వాళ్లు చరిత్రను పునరావృత్తం చేయలేరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మళ్లీ ఇదే పద్దతి రామునితోక పిపరుండు........... హైద్రాబాదుకు సంబంధించి 350 మంది హత్యలతో నాకు సంబంధం వుంది, లేదు అనే దాని మీద ఒక కమీషన్ కూడా వేశారు. కమీషన్ రిపోర్టు కూడా వచ్చింది. దాని సంగతి మాట్లాడరు, పేపర్లో కూడా వచ్చింది. చెన్నారెడ్డిగారు ఏదో అన్నారు, అని అన్నారు. కడప నుంచి విజయవాడ నుంచి మనుష్యులు వచ్చి చేశారని ఆయనకు తప్పుడు సమాచారం వచ్చిందని దాని పైన ఆయనగారే ఒక కమీషన్ వేశారు. ఆ కమీషన్ నేను నిర్దోషిగా టోటల్‌గా అబ్జాల్వ్ చేస్తే మళ్లీ దాని గురించి మాటిమాటికి అరిగిపోయిన గ్రామఫోను రికార్డు లా మాట్లాడితే మమ్ములను ఏమి చేయమంటారు దయచేసి చెప్పండి. ఇంత ఎందుకు ఈ రోజు వచ్చిన కదా, మొన్న నేను అనంతపురంలో ఏదో మాట్లాడినారు అంటున్నారు కదా? అవుటాఫ్ కాంటెస్టు చెబుతున్నారు కదా? నేను ఆ మాటలను మాట్లాడిన రోజు ఏ కాంటెస్టులో మాట్లాడాను, నేను మాట్లాడిన తరువాత ..........

(అంతరాయం)

జనార్దనరెడ్డిగారు, మీరు మాట్లాడినప్పుడు టైము వేస్టు కాదుండీ, నేను మాట్లాడినప్పుడే టైము వేస్టా అండీ?మొన్న నేను మాట్లాడిన దానికి సూసైడ్ స్క్వాడ్స్ అన్న సందర్భంలోనే మాకు ఉన్న ఆయుధాలు అహింస, సత్యాగ్రహం ఆ రెండు

ఆయుధాలతో మేము పోరడాతాము అన్న మాట నేను అని వున్నానో, లేదో, తెలుసు. ఈ యొక్క మాటే, నేను అన్నా రాజీనామా చేస్తా లేకపోతే ఆ సభ్యుడైనా రాజీనామా చేయాలి. దీనికి సిద్ధంగా ఉన్నారా? ఈ ఒక్కటే తేల్చమనండి. He is trying to distort ఈఒక్కచోటనే తేలాలి. ఈ డిస్టార్షన్ అనేది మీరు తేల్చండి. లేదా 10 మంది ప్రెస్ వాళ్లను పిలుద్దాము, వాళ్లు ,మీరు , అందరం కలసి కూర్చొండి మాట్లాడుదాము. ఆడియో టేప్సు ఉన్నాయి, వీడియో టేప్సు ఉన్నాయి ఎన్నో ఉన్నాయి. వీళ్లు చెప్పిన మాటలు అన్నీ నిజమా కాదా అనేది దీంట్లో ఆన్ గోయింగ్ చరిత్ర ఇది పాత సంగతులు వదిలేయండీ. ఈ యొక్క దాంట్లోనే తేలుద్దాము. ఆ సందర్భంలో నేను అహింస, సత్యాగ్రహం అనే రెండే రెండు ఆయుధాలతో పోరాడతాము అన్న మాట దాని మీద తేల్చడానికి ఆయన అయితే రాజీనామాకు సిద్ధిమేనా చెప్పమనండి. మెంబరు ఇంతకు ముందు నాపైన చేసిన ఎలిగేషన్‌కి ఈ ఛాలెంజీ. I have thrown a challenge. Let him tell whether he is ready to takeup my challenge?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఈ గ్రంధాలో రాసి ఉన్న పుస్తకాలో ఉండేవి నేను స్వయంగా అనేది కాదు. కొన్ని దివాకరరెడ్డిగారు అన్నారు. కొన్ని మైసూరారెడ్డిగారు, కొన్ని మా నారాయణరెడ్డిగారు అన్నారు అవి మాత్రమే చెప్పా సొంతంగా నేను చెప్పలేదు. అనంతపురం జిల్లాలో, కడప జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలుసు. ఆత్మాహుతి దళం అనే పదం ఆయన వాడారు, ఆయన స్వయంగా ఒప్పుకుంటున్నారు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను ఇచ్చిన ఛాలెంజీకి రెడి కాదా అని చెప్పమనండి. రెడీ అంటే అది ఓ.కె.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ఆత్మాహుతి దళం అనకపోతే నేను కూడా రిజైన్ చేసేదానికి రెడిగా ఉన్నాము. ఈ పదమే ముఖ్యం కాదు నైతిక విలువల మీద ఆత్మాహుతి దళం గౌరవ ప్రతిపక్షనాయకులు అనకపోతే అది పేపర్లో రాకపోతే విన్న ప్రజలు అబద్ధం అనుకొంటే నేను రాజీనామా ఇచ్చే దానికి సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

నాకు పదవి ముఖ్యం కాదు , రాజకీయాలు శాశ్వతం కాదు, నైతిక విలువలు ముఖ్యం . పవిత్రమై న ఉపాధ్యాయ వృత్తితో బయటకు పోయి బ్రతకగలను. మాకు మళ్లీ నేరాలు చేయవలసిన అవసరం లేదు. దుర్మార్గాలు చేయవలసిన అవసరం అంత కంటే లేదు. భగవంతుడు మంచి కాలేజి ఇచ్చారు . మంచి విద్యార్థులను ఇచ్చారు. నేను రాజీనామాకు సిద్ధంగా ఉన్నాను ఆయన నిలబడతాడా లేదా చెప్పమనండి . ఈ దౌర్జన్యాలు, దుర్మార్గాలు అవునా? కాదా చెప్పండి.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ఒక్క దానిపైనే చాలెంజి ఇప్పుడే చేసుకుందాము నేను ఆత్మాహుతి దళాలు అనలేదని నేను ఎప్పుడు అనలేదు. ఆత్మాహుతి దళాలు అన్నాను అన్నా

(ట్రెజరీ బెంచీల నుంచి షేమ్, షేమ్ )

ఆత్మాహుతి దళాలు అనడంతోపాటు మీరు చేస్తు న్న దౌర్జన్యాలకు, వ్యతిరేకంగా ఆత్మహత్యాదళాలు ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాము. కాని ఆత్మాహుతి దళాలకు సంబంధించిన ఆయుధాలు సత్యాగ్రహం, అహింస అనే ఆయుధాలతో పోరాడుతాము అని చెప్పి దాని మీద ఛాలెంజి ఇచ్చాను . ఆ ఛాలెంజికి నిలబడతారా లేదా తేల్చండి. రెడీ, ఇప్పుడే హౌస్ అడ్జెర్న్ చేద్దాము, స్పీకర్‌గారి చాంబర్సులో కూర్చొందాము. ఐయామ్ రెడీ, కూర్చొందము పదండి.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: అధ్యక్షా, ఆత్మరక్షణ దళాలు అంటే తనకు ఏదైన ప్రమాదం జరిగితే తనంత తాను రక్షించుకోడానికి ఆత్మరక్షణ దళాలు అంటారు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆత్మాహుతి అంటే అర్ధం తలుసుకోమనండి.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: అధ్యక్షా, ఎవరినన్నా చంపే దానికి ఉపయోగించేవి ఆత్మాహుతి దళాలు. ఆ రెండింటికి తేడా తెలియకపోవడం చాలా విచారకరం, చాలా దురదృష్టకరం, అంత పెద్ద నాయకులకు డిఫరెన్సు తెలియకపోవడం చాలా అవమానకరంగా వున్నది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను ఆత్మాహుతి చేసుకుంటున్నాను. నేను చచ్చిపోవడానికి సిద్ద పడుతున్నాను ఆత్మాహుతి అంటే తెలుగు రాకపోతే నేను ఏమిచేయలేను. ఆత్మాహుతి అంటే అర్ధం ఏమిటి? నేను ఆత్మాహుతి చేసుకోవడం . ఒక అతన్ని చంపడానికి ప్రయత్నం చేస్తే అది టెర్రిజం కాని నాయంతటట నేను ఆత్మాహుతి చేసుకుంటే టెర్రిజం కాదు. అధ్యక్షా, అది సత్యాగ్రహం, అహింస దయచేసి ఆలోచన చేయండి.

మేడమ్ స్పీకర్: ఆత్మహత్య చేసుకోకూడదు నేరం అని హోం మంత్రిగారు చెప్పారు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, నేరం అయిపోయిన తరువాత మళ్లీ అడ్డురాము కదా? ఆత్మాహుతి అయిపోయిన తరువాత హోం మంత్రిగారు అడ్డు వస్తారా? మీరు అడ్డు వస్తారా? వారు చేసిన అన్యాయాలకు ,అత్యాచారాలకు, చచ్చిపోవడానికి సిద్ద పడ్డాము. ముఖ్యంగా ఆ విధంగా చచ్చిపోతున్నామని చెబుతున్నాము. అన్యాయాలకు బలిఅయిపోయినామని అంటున్నాము. ఆత్మహత్యలకు, ఆత్మాహుతికి రెడీ అవుతున్నాము.

మేడమ్ స్పీకర్: మన చట్టాన్ని మనం గౌరవించుకోవాలి. కాని చట్టానికి వ్యతిరేకంగా సభ్యులు ఎవరూ మాట్లాడకుండా వుంటే మంచిది.
మ.12.20

శ్రీ పి. రఘునాధరెడ్డి: మేడమ్ స్పీకర్, చెప్పాలంటే చాలా ఉన్నాయి. మీరు అనుమతి ఇస్తే చెబుతాను. వాస్తవంగా చెప్పాలంటే వారు చేసిన నేరాలకు ఈ జన్మలోనే కాదు, మరో జన్మలో కూడా శిక్షనేయాలి. వారికి శక్తి ఉంది, సామర్థ్యం ఉంది. వీరు ప్రజలకు సేవచేసే వైపు మరలితే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమౌతుంది. హింసను, దౌర్జన్యాన్ని వదిలి ప్రజా జీవన స్రవంతిలోకి రావాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. మదర్ థెరిసా ఒక సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచాన్ని దయతోను, ప్రేమతోను, అభిమానంతోను జయించవచ్చునని, బాంబులతో, అణుబాంబులతో జయించలేమని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. నాకు దేవుడు ప్రత్యక్షమై ఏదైనా ఒక కోరిక కోరుకోమని అడిగితే మా పార్టీ అధినేత నాకు మంచి పదవిని ఇచ్చారు, ఇంతకంటే పెద్ద పదవులు నాకు అక్కరలేదుగాని ఏదైనా మంచిని సమర్థించి, చెడును ఖండించి రాష్ట్ర ప్రజలకు పెద్దయెత్తున సేవచేసే అవకాశాన్ని అందివ్వమని భగవంతున్ని కోరుకుంటాను. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, జడ్.పి.టి.సి, ఎమ్.పి.టి.సి., గ్రామ పంచాయితీ ఎన్నికలు ఈమధ్యన రాష్ట్రంలో జరిగాయి. రాజకీయ హింస అనిపించే విధంగా స్థానికసంస్థల ఎన్నికల్లో బాగా హింస జరిగింది. ఈ ప్రజాస్వామ్య దేశంలో

దేశంలోని ప్రతి పౌరునికి ఓటు వేసుకునే హక్కు, ఎన్నికల్లో పాల్గొనే హక్కు ఉన్నది. కాని మొన్న జరిగిన ఎన్నికలు పూర్తిగా పక్షపాత ధోరణిలో జరిగాయి. ప్రతిపక్ష పార్టీలమీద ముఖ్యంగా సి.పి.ఐ. (ఎం) కార్యకర్తల మీద అనేక దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. ఎన్నికల్లో రెండు దఫాలుగా, మొదటి దఫాలో 10 మంది ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, రెండవ దఫాలో 10 మంది కార్యకర్తలు, మొత్తం కలిపి 20 మంది కార్యకర్తలు హత్య చేయబడటం జరిగింది. 20 మంది ప్రతిపక్షపార్టీల కార్యకర్తలు తెలుగుదేశం అధికార గూండాల చేతిలో హత్యకు గురయ్యారు. మునుపెన్నడూ ఈవిధంగా జరగలేదు. ఓటు వేయలేదని కాటు వేశారు. నల్గొండ జిల్లా చినసెమలి గ్రామంలో ఇద్దరు గిరిజన మహిళలను అత్యంత కిరాతకంగా సభ్య సమాజం తలవంచేవిధంగా, గతంలో ఎన్నడూ జరగని విధంగా చేశారు. భర్త కళ్లముందే మానభంగం చేశారు. అడ్డం వచ్చిన భర్తను హింసించారు. పొట్టకూటి కోసం వారు ఎక్కడో వరంగల్ జిల్లానుండి అక్కడకు వెళ్లటం జరిగింది. తాము ఎవరికీ ఓటు వేయలేదు, అసలు ఓటు వేయటానికే పోలేదని చెప్పినప్పటికీ వారు వినకుండా తమకు ఓటు వేయలేదని, తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదని సి.పి.ఐ (ఎం) లేక కాంగ్రెస్‌కో ఓటువేసారని ఆ అమాయకురాళ్లను అత్యంత ఘోరంగా మానభంగం చేసి హత్యచేశారు. ఇంతకంటే సిగ్గుమాలిన పని ఇంకేదైనా ఉందా అని అడుగుతున్నాను. నల్గొండ జిల్లా ఎడవల్లి గ్రామంలో సాయంత్రంపూట, పోలింగ్ అయిన తరువాత సి.ఐ., కానిస్టేబుల్‌లు కలసి ఇద్దరిని కాల్చి చంపారు. ఊరంతా ప్రశాంతంగా ఉంటే సాయంత్రం పూట వెళ్లి ఇద్దరు అమాయకులను పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపారు. నల్గొండ జిల్లా చిప్పకుంట గ్రామంలో సి.పి.ఐ. (ఎం) కార్యకర్తల ఇండ్ల మీద తెలుగుదేశంవారు దాడిచేశారు. మహబూబ్‌నగర్ జిల్లా సమాన్‌పల్లి గ్రామంలో 7 కుటుంబాలను సంఘ బహిష్కరణకు గురిచేశారు. ఎన్నికల్లో ఓటు వేసే హక్కు ప్రతి పౌరునకు ఉన్నది. ఓటువేసినవారిని సంఘ బహిష్కరణ చేసే హక్కు వారికెవరు ఇచ్చారు? రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామంలో సి.పి.ఐ. (ఎం) కార్యకర్తల ఇంటిమీద దాడిచేసి 70 మంది మీద 307 కేసులు బుక్‌చేశారు. ఖమ్మం రూరల్‌లోని గుటిమల్ల గ్రామంలో 8 మంది దళితుల ఇండ్లను గునపాలతో ధ్వంసం చేశారు. దళితులను, గిరిజనులను మొన్న జరిగిన ఎన్నికల్లో అదేపనిగా హింసించి, బెదిరించటం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం రాయకుదురులో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. కొట్టారు, హింసించారు. వారు ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులో ధర్నా చేసినప్పటికీ ఇప్పటివరకు కేసు నమెదు కాలేదు. మహిళలను హత్య చేసినవారిని ఇప్పటివరకు అరెస్ట్‌చేయలేదు. తెలుగుదేశంవారు అరాచకాలు, దౌర్జన్యాలు చేశారు. అత్యంత దారుణంగా, కిరాతకంగా ఎస్.సి., ఎస్.టి.లపై దాడులు చేసి వారి ప్రాణాలు తీసినా, ఆస్తులు ధ్వంసం చేసినా కేసులు నమోదుచేయలేదు. ఎడవల్లి గ్రామంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినప్పటికీ కేసు నమోదుచేయలేదు. ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. వారి కుటుంబంలో వారికి ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలి. రాష్ట్రంలో జరిగిన దారుణమారణకాండపై సవివరమైనమరియు సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని సి.పి.ఐ. (ఎం) తరపున డిమాండ్‌చేస్తున్నాను.

( శ్రీ ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఛైర్మన్, మూడు రోజులుగా అతి ముఖ్యమైన డిబేట్ ఇక్కడ జరుగుతున్నది. చాలా వేడిగా, వాడిగా చాలా విషయాలు ప్రస్తావించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎంతో బందోబస్తు పెట్టి నిర్వహించటం జరిగింది. ఈ ఎన్నికలప్పుడు స్థానికంగా ఉండే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తూంటాయి. స్థానికంగా ఉండే బేదాభిప్రాయాలు ఈ సందర్భంలో వ్యక్తమౌతూ ఉంటాయి. జడ్.పి.టి.సి., ఎమ్.పి.టి.సి. ఎలక్షన్స్ 12-7-2001 నాడు, 15-7-2001 నాడు రెండు ఫేజ్‌లలో జరిగినవి. 21,421 గ్రామపంచాయితీలకు మూడు ఫేజ్‌లలో 14-8-2001, 17-8-2001, 20-8-2001 నాడు నిర్వహించటం జరిగింది. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రివెంటివ్ మెజర్స్ క్రింద 31,564 మంది బైండోవర్ చేయటం జరిగింది. అదేవిధంగా 853 మంది ఇంపార్టెంట్ వారెంట్స్ సర్వ్ చేయటం కూడా జరిగింది. ఈవిధంగా చర్యలు తీసుకున్నాము.

మ.12.30

60,000 మంది సివిల్ పోలీసులను, 8,622 మంది ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌ను, 4,515 ఎ.పి.ఎస్.పి.ని , 735 సి.ఆర్.పి.ఎఫ్., 4,708 హోమ్‌గార్డ్‌లను ఈ ఎన్నికల బందోబస్తులో నియమించటం జరిగింది. వీరితోపాటు 5 కంపెనీల పోలీసు బలగాన్ని కర్ణాటకనుండి, 2 కంపెనీల పోలీసు బలగాన్ని తమిళనాడునుండి తెప్పించి వాడుకోవటం జరిగింది. ఒకసారి ఈ ఎన్నికల్లో జరిగిన సంఘటనలను విశ్లేషిస్తే జడ్.పి.టి.సి. ఎన్నికలప్పుడు ఎలక్షన్స్‌కు ముందు 4గురు చనిపోయారు. ఎలక్షన్స్ రోజున 5గురు, ఎలక్షన్స్ అయినతరువాత 4గురు చనిపోయారు. అదేవిధంగా గుంటూరు జిల్లా రాయవరంలో పోలీసుల ఓపెన్ ఫైర్‌లో ఒక మనిషి చనిపోయాడు. గ్రామపంచాయితీ ఎలక్షన్స్ తీసుకున్నప్పుడు ఎలక్షన్స్‌కు ముందు 4గురు, ఎలక్షన్స్ రోజున 5గురు, ఎలక్షన్స్ అయినతరువాత 7మంది చనిపోయారు. దీనిలో ఒక ఎస్.ఐ., 7గురు కానిస్టేబుల్స్ గుంటూరు జిల్లాలో ల్యాండ్ మైన్ పేలుడులో దురదృష్టవశాత్తు చనిపోయారు. నల్గొండ జిల్లాలో పోలీస్ ఫైరింగ్‌లో ఇద్దరు చనిపోయారు. నేను ఇంతకుముందే చెప్పినట్లుగా ఇంత పెద్ద రాష్ట్రంలో జరుగుతున్న స్థానికసంస్థల ఎన్నికల్లో స్థానిక సమస్యల ప్రభావం, స్థానిక బేధాభిప్రాయాలు ఇలాంటివి ఎన్నో ముఖ్యపాత్ర వహిస్తాయి. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ఎన్నికల్లో భారీయెత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయటం జరిగింది. గౌరవసభ్యులు కూడా గమనించి ఉంటారు, గతంలో ఏవిధంగా జరిగింది, ఇప్పుడు ఏవిధంగా జరిగింది ఆ తేడా వారు తెలుసుకుని ఉంటారు.

1995లో జరిగిన ఎన్నికల కు, ఈ ఎన్నికలకు వ్యత్యాసం స్పష్టంగా గమనించి ఉంటారు. అప్పటికీ, ఇప్పటికీ హింస చాలావరకు తగ్గినట్లు తెలుస్తుంది. 1995లో జరిగిన ఎన్నికల్లో 61 మంది మర్డర్ చేయబడ్డారు. ఈ ఎన్నికల్లో 26 మంది చనిపోయారు. 1995లో 94 ప్లేసెస్‌లో పోలీస్ ఫైరింగ్ జరిగి 9 మంది చనిపోయారు. 2001 ఎన్నికల్లో 47 ప్లేసెస్‌లో పోలీస్ ఫైరింగ్ జరిగి ముగ్గురు చనిపోయారు. 1995లో జరిగిన ఎన్నికల్లో 71 చోట్ల బాంబులు విసురుకున్నారు. అదేవిధంగా మొన్న జరిగిన ఎన్నికల్లో 43 చోట్ల బాంబులు విసురుకున్నారు. ఆవిధంగా అప్పటికీ, ఇప్పటికీ సంఖ్య తగ్గిపోయింది. నేను సీనియర్ ఆఫీసర్స్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంవలన వారు కూడా పర్సనల్ ఇంట్రెస్ట్ తీసుకుని ఈ ఎన్నికల్లో పక్కాగా బందోబస్తు చర్యలు చేపట్టటంవలన 50% హింసాత్మక సంఘటనలు తగ్గిపోయాయి. అనేక సమస్యలవలన, పొలిటికల్ పార్టీస్ మరియు ఇండివిడ్యుల్స్ ప్రవర్తనలవలన అక్కడక్కడ చిన్నచిన్న హింసాత్మక సంఘటనలు జరిగాయి తప్ప ఈసారి చాలా పకడ్బందీగా ఏర్పాట్లుచేయటం జరిగింది. ఎవరెవరు బాంబులు విసురుకుంటారో, ఎవరెవరికి నేర చరిత్ర ఉందో వారందరినీ ముందుగానే అరెస్ట్ చేయటం జరిగింది. అందువల్ల ఎక్షన్లకు ముందే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఆ హింసను చాలావరకు తగ్గించగ లిగాము. ఎవరెవరు హింసను ప్రేరేపిస్తారో అలాంటివారందరినీ ముందుగానే పసిగట్టి అరెస్ట్ చేయటం జరిగింది. నేను ఇంతకుముందే చెప్పినట్లు స్థానిక సమస్యలమీద వారికున్న వ్యక్తిగత కక్షలు మొదలగు కారణాలవల్ల చిన్నచిన్న సంఘటనలు జరిగాయి తప్ప రఘువీరారెడ్డిగారు చెప్పినంత ఎక్కువగా హింసాత్మక సంఘటనలు జరగలేదు. రఘువీరారెడ్డిగారు ఒక గంట పదిహేను నిమిషాలు మాట్లాడి అనేక విషయాలు ప్రస్తావించారు. వారు మాట్లాడతారని నేను వాటిని నోట్ చేసుకోవటానికి ఎక్కువ పేజీలు ఉన్న పుస్తకాన్ని కూడా తీసుకోవటం జరిగింది. కాని వారు చెప్పినదానిలో ముఖ్యమైన విషయాలను వ్రాసుకోవటానికి నాకు ఒక పేజీ సరిపోయింది. అంటే వారు చెప్పినదాంట్లో అంతకంటే ఎక్కువ నోట్ చేసుకోదగ్గ విషయాలేమీ నాకు కన్పించలేదు.

సాధారణంగా ప్రతిరోజు నాదగ్గరకు 50 మంది నుండి 100 వరకు పిటిషన్స్ ఇవ్వటానికి, తమ సాధకబాధ కాలు చెప్పుకోవటానికి వస్తుంటారు. ఈరోజు ఆవిధంగా వచ్చినప్పుడు నేను అసెంబ్లీకి త్వరగా వెళ్లాలని వారితో అన్నప్పుడు వారు అన్నదేమంటే ఏముంటుంది సార్ అసెంబ్లీలో వారేదో అంటారు, మీరేదో చెబుతారు, మరలా వారేదో అంటారు, ఇదే కదా జరిగేదని అన్నారు. అంటే మన అసెంబ్లీలో జరిగే చర్చలగురించి సామాన్య ప్రజలకు కూడా సదభిప్రాయం లేదు. అందుకే ఏదైనా సంఘటనగురించి మాట్లాడేప్పుడు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చినట్లయితే వాటిని స్వీకరించి ఆచరించటానికి ప్రభుత్వానికి

ఎటువంటి అభ్యంతరం ఉండదు. ఉదాహరణకు ఈమధ్య అమెరికాలో ఉగ్రవాదులు దాడిచేసినప్పుడు అక్కడి ప్రజలందరూ ఏకత్రాటిపై నిలబడి, దానిని ఖండించి వారి ప్రెసిడెంట్‌కు మద్దతుగా నిలబడ్డారు తప్ప ఆయన రాజీనామా చేయాలని ఎవరూ కోరలేదు. వారందరూ కలసి ఒకే మాటపైన నిలబడి వారి సంఘీభావాన్ని ప్రకటించారు. జరిగిన సంఘటన పట్ల నిరసన తెలిపారు ఉగ్రవాదాన్నిఅంతమొందించడానికి అందరూ అమెకా ప్రెసిడెంటుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆవిధంగా ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వాటి నిర్మూలనకు మార్గాలను అన్వేషించాలే తప్ప ఏవో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడాలని మాట్లాడటం సమంజసం కాదు. నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చినట్లయితే వాటిని తప్పకుండా చేయటానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు.

మ 12.40

కాకపోతే మనం వాడుతున్న భాష గురించి కొంత బాధగా వుంది. కాంగ్రెస్ కార్యకర్తల గురించి మాట్లాడారు, తెలుగుదేశం కార్యకర్తల గురించి మాట్లాడారు. మీరు మాట్లాడారు, మా మిత్రులు కూడా మాట్లాడుతూ జవాబు చెప్పారు. అందరూ విశ్లేషణ చేసుకున్నారు. ఒకరిని మరొకరు తిట్టుకుని బయటకు వెళ్లడం తప్ప ఫలితమేముంది? మనం చేస్తున్న చర్చల వల్ల ఏమైనా ఫలితం వచ్చిందా, సమాజంలో ఏమైనా మార్పు వచ్చిందా లేదా అనే విషయం గురించి మనం ఆలోచించాలి. మీ ముఖ్యమంత్రిగారు ఒక ఎజెండాను పెట్టుకుని ఈ రాష్ట్రంలో పందులను, మేకలను నరికేసినట్లుగా మా కాంగ్రెస్ కార్యకర్తలను నరికేశారని మీరంటుంటే అమాయకులైన కాంగ్రెస్ కార్యకర్తలు బాధ పడుతున్నారు. అయ్యా, మీ ముఠా నాయకత్వంలో, మీ పదజాలంతో , మీకున్న చరిత్రతో మీ కార్యకర్తలనే పందులు, మేకలతో పోల్చి ఎందుకు ఇన్‌సల్ట్ చేస్తున్నారో దయచేసి ఒకసారి ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా సబ్‌స్టాన్స్ వున్న, స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి చెప్పండి. వాటికి సంబంధించిన సమాచారం ఇవ్వండి, వాటిని పరిశీలించి తగు విధంగా యాక్ట్ చేస్తాం . జరగని ఇన్సిడెంట్స్ గురించి ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. మనం ఇక్కడ ఒక విషయాన్ని ఆలోచించాలి, పోల్ వాయిలెన్స్ జరిగింది, వాయిలెన్స్ జరిగిన చోట పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారు. పోలీసులు ఎక్కడ సరిగా యాక్ట్ చేయలేదో, ఎక్కడ అన్యాయంగా అరెస్టులు చేశారో, అరెస్ట్ చేయవలసిన వాళ్లను ఎక్కడ అరెస్ట్ చేయలేదో వీటన్నింటికీ సంబంధించి స్పెసిఫిక్ కేసులుంటే చెప్పండి, చర్యలు తీసుకుంటాం . అంతేగాని జనరల్‌గా ఏదో ఒకటి మాట్లాడాలి, తిట్టుకోవాలనే పద్ధతిలో మాట్లాడడం మంచిది కాదు. రఘువీరారెడ్డిగారు ఒక గంట పదిహేను నిముషాలు ఏదేదో మాట్లాడారు, ఒక నిముషానికి దాదాపుగా అయిదు వేల రూపాయలు ఖర్చు అవుతోంది ఇక్కడ . ఆయన ప్రసంగానికి సుమారు రూ.4,5 లక్షలు ఖర్చు అయింది. ఈ విషయాన్ని వారికే వదలేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొన్ని స్పెసిఫిక్ ఇష్యూస్ చెప్పారు. కొన్ని ఇన్సిడెంట్స్ కూడా కోట్ చేశారు. వీటిపై ఏమి యాక్షన్ తీసుకున్నాం, తీసుకోకుంటే ఎందుకు తీసుకోలేదో తప్పకుండా తెలియజేస్తాను.

అదేవిధంగా చిననెమలిలో జరిగిన సంఘటన గురించి చెప్పారు. దీనికి బాధ్యులైన వారిని ఇమ్మీడియేట్ మా పార్టీ నుంచి సస్పెండ్ చేశాం . భవిష్యత్తులో ఎవరి మీద అత్యాచారాలు జరిగినా, we are trying to give a clear message to our cadre, అత్యాచారాలకు పాల్పడితే ఎవ్వరినీ కూడా వెనకేసుకొచ్చే ప్రసక్తే లేదని అందరికీ చాలా స్పష్టంగా చెప్పడం జరుగుతోంది. రఘువీరారెడ్డిగారు చాలా విషయాలు మాట్లాడారు. గౌరవ ప్రతిపక్ష నాయలైతే 'ఆత్మాహుతి దళాల' వరకు వెళ్లారు. నాకు చాలా విచిత్రంగా వుంది. ఎందుకు వారు ఆవిధంగా ఆత్మాహుతి దళాల గురించి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. చాలా మంది ప్రవర్తనలో మార్పు వస్తుంది. It is required. చాలా మంది ప్రిజనర్స్ ప్రవర్తనలో వస్తున్న మార్పును నేను గమనిస్తున్నాను. వారి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది, వారిలో మార్పు రావడానికి మెడిటేషన్ వంటివి పెట్టాం . There are very good results. వస్తున్న రిజల్ట్స్ మేము చూస్తున్నాం . ఎవరికైనా మంచి ప్రవర్తన చాలా అవసరం . ఏదైనా పొరపాటు చేసి కూడా దాన్ని పూర్తిగా సమర్థించుకుంటూ పోతే ఇంకా పొరపాట్లు చేయడానికి అవకాశం వుంటుందే తప్ప చేసిన పొరపాటు సరిదిద్దుకోలేం . చేసిన పొరపాటును సరిదిద్దు కుంటే ఆటోమేటిక్‌గా ప్రశాంతత ఏర్పడుతుంది, మనసు కుదుట ఎడుతుంది, ఆవిధంగా మనం

ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. చేసిన తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయకుంటే ఇంకా తప్పులు చేస్తాం .ఆత్మాహుతి దళాల గురించి మాట్లాడుతున్నారు, పేపర్లలో చూశాను, It is very dangerous issue. తీవ్రవాదంతో ఎంత బాధ పడుతున్నామో మన కందరికీ తెలుసు . రాజీవ్ గాంధీ లాంటి మహా నాయకుణ్ణి ఈ ఆత్మాహుతి దళాలు పొట్టన పొట్టుకున్న విషయం మనకందరికీ తెలుసు . ఈనాడు తీవ్రవాదులు భయపెడుతున్నారు, ఏకంగా ముఖ్యమంత్రిగారిని వెంబడిస్తున్నాం, చంపుతాం అనే వాతావరణం వుంటే, ఇక పరిస్థితులు ఏవిధంగా వున్నాయో ఆలోచించాలి. రాజకీయపార్టీలుగా, బాధ్యత గల వ్యక్తులుగా మనం తీసుకున్న చర్యలు, మాట్లాడుతున్న మాటలను ప్రజలు చూస్తున్నారు, కొంతమంది ఫాలో కూడా చేస్తున్నారు. కావున చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిన బాధ్యత మనందరి మీద వుంది. పొరపాటు వుంటే సరిదిద్దు కోవాలే తప్ప రెచ్చగొట్టే విధంగా మాట్లాడి సమస్యను జఠిలం చేయకుండా వుండాలనేదే నా భావన. వారి మాటలలో, వారి ప్రవర్తనలో, వారి భాషలో మార్పు వస్తే రాష్ట్ర ప్రజలతోబాటు నేనూ సంతోషిస్తాను. మనకు సమస్యలు చాలా వున్నాయి, వాటి పరిష్కారానికి సూచనలు ఇస్తే సంతోషిస్తాను. కొన్ని ఇష్యూస్‌కు సంబంధించి ఎస్.సి, ఎస్.టి కేసులు పెట్టాలని చెప్పారు. స్పెసిఫిక్ సంఘటలను ఏవైనా వుంటే నాకు చెప్పండి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో సంవత్సరాలైనా దురదృష్టవశాత్తు ఈ దేశంలో ఇంకా కులతత్వం, కుల వివక్షత చాలా ప్రాంతాల్లో వుంది. దీనిపై జస్టిస్ పున్నయ్య కమిటి కూడా ఎపాయింటట్ చేయడం జరిగింది, కమిటి వారు తమ రిపోర్టును కూడా సబ్‌మిట్ చేశారు, ఆ రిపోర్టును స్టడీ చేస్తున్నాం . దురదృష్టకరమైన ఈ కుల వివక్షతను రూపుమాపడానికి ఏవిధంగా చర్యలు తీసుకోవాలని విషయంపై అన్ని రాజకీయ పార్టీలతో కూర్చుని, చర్చించి నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకెళుతున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ఏ స్పెసిఫిక్ ఇష్యూ గురించైనా సమాచారం ఇవ్వండి, ఫలానా విషయంలో అన్యాయం జరిగిందని మెన్షన్ చేయండి, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మా జిల్లాలో జరిగిన తీవ్రమైన హత్యల విషయం మా సభ్యులు రఘువీరారెడ్డిగారు ప్రస్తావన చేసినా వాటి గురించి హోం మంత్రిగారు ఏమాత్రం చెప్పలేదు. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రిగారు యాడికి వచ్చారు. వారు వెళ్లిన తర్వాత మా జిల్లాలో వున్నటువంటి కొంతమంది ప్రముఖ తెలుగుదేశం నాయకులు, ఎంఎల్‌ఏ లు, ఎంపి లు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ కమిటెడ్ వర్కర్ అయిన కె. పుల్లారెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చెయ్యి, తెలుగు దేశం పార్టీకి అనుకూలంగా పని చేయమని అడిగితే దాన్ని ఆయన తిరస్కరించారు. ఇంతమంది వచ్చి అడిగినా 'నో' అని చెబుతున్నావ్, దీని ఫలితం అనుభవించ వలసి వుంటుందని అన్నారు. వాళ్లు ఆవిధంగా భయపెట్టినప్పటికీ పుల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీకే సపోర్టు చేశారు. దాని ఫలితంగా ఎలక్షన్స్ అయి పోయిన తర్వాత 31వ తారీఖున ఆయనను దారణంగా హత్య చేశారు. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా నిలబడి, మండలాధ్యక్షు డిగా ఎన్నికైన, పెళ్లి అయి సంవత్సరం కూడా కాని 26ఏళ్ల యువకుడు సతీష్‌ను పట్టపగలు హై వే మీద దారుణంగా నరికి చంపితే ప్రభుత్వం ఇంత వరకూ స్పందించలేదు. నిందితులను అరెస్ట్ చేశారు గాని, అది లాలూచీ అరెస్టే . రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ చాలా గొప్పగా చెప్పారు, దోషులను పట్టిచ్చిన వారికి మా ముఖ్యమంత్రిగారు రూ.2 లక్షలు ఇస్తారని చెప్పారు. అది కూడా లాలూచీ వ్యవహారమే. ఆ రెండు లక్షలు కూడా ముద్దాయిలకు ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఆ డబ్బులు ఇవ్వకూడదని దాన్ని మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాం .

యాడికి లో జరిగిన దారుణ మారణ కాండలో అన్నెం, పున్నెం ఎరుగని వారు చాలామంది తమ ఆస్తులను నష్టపోయారు. వారి ఎక్స్‌గ్రేషియా మాట ఏమిటి? పుట్టపర్తి లోని చెర్లపల్లిలో ఉగాది పండగ రోజు 30,40 వీవర్స్ ఫ్యామిలీస్ ఇళ్ల మీద అగ్రవర్ణాల వారు చేసిన దారుణాల వల్ల చాలామంది నష్టపోయారు, ఒక్కొక్క ఇంటిలో లక్ష రూపాయల విలువ చేసే చేనేత వస్త్రాలను నష్టపోయారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ముద్దాయిలు జైళ్లలో వుండి కూడా భయపెడుతున్నారు, మీ వాళ్లు

మండలాధ్యక్షులుగా వున్నారు, పెద్దపుల్కూరు, తాడిపత్రి మండలాధ్యక్షులను చంపుతాం, మూడు నెలల్లో బై ఎలక్షన్స్ పెట్టిస్తామని చాలా ఖచ్చితంగా చెబుతున్నారు.

మ. 12.50

ఆ రూమార్స్ కూడా ఉన్నాయి. ఈ విషయాలు పోలీసుల వాళ్ల వరకు వెళ్లాయి. గన్‌మేన్‌ని ప్రొవైడ్ చేయమని అక్కడున్న ఎస్‌పిగారికి చెబితే ఇప్పటికీ చేయలేదు. పుల్లారెడ్డిగారి కుమారుడికి, ఇద్దరు మండలాధ్యక్షులకు వెరసి ముగ్గురికి గన్‌మేన్‌ని ప్రొవైడ్ చేయవలసి ఉంటుంది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి, హోమ్ మినిస్టరుగారి దృష్టికి, పోలీస్ ఆఫీసర్స్ దృష్టికి తీసుకువెళ్లాము. ఆ విషయమై చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారిని సమాధానం చెప్పమనండి. ఇంత దారుణమైన విషయాలు జరిగితే ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయమై చెప్పమనండి. గన్‌మేన్ విషయం కూడా చెప్పమనండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు జె.సి. దివాకర్ రెడ్డిగారు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశామని, వాటి గురించి చెప్పాలన్నారు. సమయం వేస్ట్ చేయాలనే ఉద్దేశ్యం లేక ఆ ప్రస్తావన తీసుకురాలేదు. రఘువీరారెడ్డిగారు మొన్న పదహారు ఇష్యూలు చెప్పారు. ఒక్కొక్క సంఘటనలో వాళ్ల కార్యకర్తలు ఎవరు చిహత్య చేయబడ్డారో చెప్పారు. ఎప్పుడు, ఏ విధంగా యాక్షన్ తీసుకున్నామో అవన్నీ రిపోర్ట్సు తెప్పించాము. ఏ విషయం కరెక్ట్? ఏ విషయం ఏమిటి? వాటీజ్ ది రీజన్ ఫర్ ఇట్ అనేది కూడా తెప్పించడం జరిగింది. ఐజ్జ జ్బిడశ్బ్జ్హ, ర్ఫీ ఠీజీజూజూ ట్ఛుఛీ జ్ఙ్ ా్టజ్ఛిరుు. దివాకర్ రెడ్డిగారు యాడికి గురించి చెప్పారు. ఒక్కో ఇన్సిడెంట్ కాగానే పోలీస్ యాక్టెడ్ ప్రాంప్ట్లీ. వారిని అరెస్టు చేశారు. వారు ఏ విధంగా రిమాండ్‌లో ఉన్నారో తెలుసు. ఆ సంఘటన జరగగానే అమాయకుల ఇళ్ల మీద లూటీలు, దహనాలు చేయడం జరిగింది. వాటి గురించి వారు అడగడం జరిగింది. చెర్లోపల్లిలో వీవర్స్ పైన జరిగిన దాడి గురించి చెప్పారు. ఈ రెండు విషయాలు కరెక్ట్‌గా కనుక్కుంటాను. ఇండివిడ్యువల్ వాయిలెన్సు జరిగిన వాటిలో ఎంతవరకు ఇవ్వగలుగుతామో, వ్యక్తుల కక్షలలో, వ్యక్తిగతమైన గ్రూప్ తగాదాలలో ఆస్తుల ధ్వంసం జరిగితే ప్రభుత్వం డబ్బు చెల్లించడమనేది ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాము. ఇది కెలామిటీ కాదు. పుల్లారెడ్డిగారి అబ్బాయికి గన్‌మేన్ కావాలని అడిగారు. అక్కడ జరిగిన సంఘటనలో వారికి ప్రాణభయం ఉందని , చాలామంది బెదిరిస్తున్నారని చెబుతున్నారు. ఇది ఇమ్మీడియట్‌గా ఐజి, ఇంటెలిజెన్స్‌కి చెబుతాను. You can put up a letter to me. ఇమ్మీడియట్‌గా చేస్తాము. దానికి సంబంధించి ఒక కమిటీ ఉంది.ఆ విధంగా గన్‌మేన్‌ని ప్రొవైడ్ చేయమని చెబుతాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః మండలాధ్యక్షుడి గురించి అడిగాము. బాలసతీష్ భార్యకు ఎక్స్‌గ్రేషియా అడిగాము. అతనికి వివాహమై సంవత్సరమే అయింది. This is not a faction murder. This is a political murder. It is very clear. You know the fact very well. Announce some ex-gratia to that poor lady.

డా. పి.శంకర్‌రావుః అధ్యక్షా, ఈ మధ్యనే లోకల్‌బాడీస్ ఎలక్షన్స్ తరువాత కాంగ్రెసు అప్పర్ కాస్ట్ వాళ్లు, హరిజనులను దూషించారని అట్రాసిటీస్ అండ్ అన్‌టచ్‌బిలిటీ కేసెస్ పెడుతున్నారు. ఎలక్షన్సు తరువాత కాంగ్రెసు వర్కర్స్ మీద, అప్పర్ క్యాస్ట్ వారి మీద ఫాల్స్ కేసులు పెట్టి హెరాస్‌మెంట్ చేసి అరెస్టు చేస్తున్నారు. మా జిల్లాలో ఇటువంటివి వంద కేసులున్నాయి. నా నియోజకవర్గంలో సుమారు 36కేసులు బుక్ చేశారు. వాటిని మంత్రిగారి దృష్టికి తెచ్చాను. నిజంగా చేసి ఉంటే శిక్షించండి. ఇన్నోసెంట్ పీపుల్‌ని శిక్షించడానికి వీలు లేదు. before filing the F.I.R.,థరోగా ఇన్‌వెస్ట్‌గేట్ చేయండి. ఎఫ్ఐఆర్ కంటే ముందే వాళ్ల పేర్లు డిలిట్ చేయాలని మనవి చేస్తున్నాను. మా జిల్లాకు చెందిన ఎమ్ఎల్ఎలమైన చిన్నారెడ్డిగారు, కృష్ణారావుగారు శనివారం, సోమవారం మంత్రిగారి దృష్టికి తెచ్చాము. వారు అబ్‌స్కాండ్ అయిఉన్నారు. థరోగా ఇన్‌వెస్టిగేట్ చేసి ఇన్నోసెంట్ పీపుల్‌ని డిలిట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ నేను వ్రాసుకోవడానికి పెద్ద బుక్ తెచ్చుకున్నాను, ఎక్కువ వ్రాసుకోవడానికి కుదరలేదు, ఒక్క పేజి మాత్రమే వ్రాసుకున్నానని అన్నారు. అంటే మంత్రిగారి కాన్‌సెంట్‌తోనే జరిగిందేమోనని అనిపిస్తుంది. వారి కాన్‌సెంట్‌తో జరిగింది కాబట్టే మంత్రిగారికి అవసరం కలుగలేదేమో. హిడెన్ ఎజెండా ఉందని మంత్రిగారు ఒప్పుకున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. మంత్రిగారు అంతర్జాతీయ ఉగ్రవాదానికి, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీవారు, కాంగ్రెసు పార్టీ వాళ్లనుహత మారుస్తూ, షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ వారిని హింసించడంతో ముడిపెట్టి, ఆ విధంగా పోలుస్తున్నారు. ఆ విధంగా పోలుస్తున్నారంటే అది వారి విజ్ఞతకే వదలి వేస్తున్నాను. రెండు, మూడు క్లారిఫికేషన్సు అడిగాము. వాటన్నిటికి నైతిక బాధ్యత వహించి మీరు రాజీనామా చేయాలని మేమడిగాము. మీరు అధికారం కోసమే పుట్టారు . వీరు కొనసాగడానికి అనర్హులని జనం అడుగుతున్నారు. నేను అడగడం లేదు. వారిఅధికార దాహం ఎలాంటిదో తెలుసు. వారి అధికార కాంక్ష అటువంటిదని నాకు తెలుసు కాబట్టి అసెంబ్లీకి వచ్చేటప్పుడు, కొంతమంది వచ్చి , మీరు డిమాండ్ చేయాలంటే, అయ్యా వేస్ట్, వారెలాగు ఒప్పుకోరని, ఏదో మూడు సంవత్సరాలు గడచిపోనివ్వండని అన్నాను. ఈ షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ మీద జరిగిన దహనకాండ మీద వేసిన జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రిపోర్టును సభ ముందు ఉంచుతారా? ఈ ఎంక్వైరీలలో షెడ్యూల్డ్‌క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్, వీకర్ సెక్షన్స్ మీద జరిగిన దాడుల గురించి అడిగితే మంత్రిగారు రిప్లై ఇవ్వలేదు. జనరలైజ్ చేశారు. వీకర్‌సెక్షన్సు, దళితుల మీద జరిగిన హింసలు, దాడులు, దోపిడీలు, హత్యలు, మానభంగాలు బ్రేకప్స్ స్పెసిఫిక్‌గా మా ముందు ఉంచుతారా? బర్న్ టు డెత్ జరిగినవి అన్నీ ఉన్నాయి. కొన్ని మాత్రం మీ దృష్టికి తెచ్చాను. రఘునాథరెడ్డిగారు కొన్ని మీ ముందుకు తెచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసమర్థంగా ఉంది, ఇంత జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఆ నిస్సహాయతకు కారణమేమిటో మీరు క్లారిఫై చేయాలి. కాంగ్రెసు వారి మీద తప్పుడు కేసులు చాలా పెడుతున్నారు. వాటిని ఉపసంహరించుకొంటారా? 1995 వసంవత్సరానికి, 2001 సంవత్సరానికి కంపేర్ చేస్తున్నారు. అంటే ఎన్‌టిఆర్‌గారికి, చంద్రబాబుగారికి కంపారిజన్ చేసి చెబుతున్నారు. అప్పుడు మీ గవర్నమెంటే ఉంది, ఇప్పుడూ మీ గవర్నమెంటే ఉంది. అప్పుడు ఎక్కువ చేయగలిగాము, ఇప్పుడు తగ్గించుకున్నామంటే సమర్థించుకున్నట్టా? నేను కంపారిజన్ అడగలేదు. మీరు కంపారిజన్ సెల్ఫ్‌గా కొట్టుకుంటున్నారు. మీ గవర్నమెంట్ గురించి మీరే చెప్పుకోవడమేమిటో నాకు అర్థం కాలేదు. ముఖ్యమంత్రిగారు గతంలో తెలుగుదేశం పార్టీవారు చేసిన హత్యలను, 302 కేసులు, 307కేసులలో ఉన్న రెండు వందల కేసులను ఉపసంహరించుకోవడం వాస్తవమా, కాదా?

మ. 1.00

హోం మినిస్టరుగారికి వాస్తవాలతో రమ్మని చెపుతున్నాను . మేము చెప్పే ఇన్‌ఫర్‌మేషన్ కాకుండా పోలీసు ఇన్‌ఫర్‌మేషన్, పత్రికల ఇన్‌ఫర్‌మేషన్, ఎలక్ట్రానిక్ మీడియా ఇన్‌ఫర్‌మేషన్ వుంటుంది మినిస్టరుగారికి . రిప్లయిలో కొన్నిటికి మాత్రమే చెప్పారు . చాలా వాటి వాస్తవాలను తొక్కి పెట్టారు Let them come out with a White Paper. మీరు చెప్పిన వాస్తవాలు, మీకు మీరే సర్టిఫికెట్లు ఇచ్చుకున్నట్లుగా వుంది . మీ కాళ్లు మీరే మొక్కుకున్నట్లుగా వుంది . వాస్తవాలను మరుగున పెట్టారు . అన్నిటిపైనా సమగ్రమైన న్యాయ విచారణలకు ఒప్పుకుంటారా? చనిపోయిన వారికి మీరు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ముందుకు వస్తారా? వీటికి మీరు క్లారిఫికేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను .

డా . కోడెల శివప్రసాదరావు (నరసారావుపేట) ః అధ్యక్షా, ఎన్నికల సందర్భంగా జరిగిన దౌర్జన్యాలు, సంఘటనలు గురించి చర్చ జరిగింది . ఈ సందర్భంగా శ్రీ రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ నర్సారావుపేట నియోజకవర్గంలో కుంకలగుంట గురించి ప్రస్తావించారు . బహుశః వారి కార్యకర్తలు ఇచ్చిన సమాచారాన్ని బట్టి మాట్లాడారు అనుకుంటాను . వాస్తవానికి , చుట్టుప్రక్కల వున్న 5 గ్రామాలు నుంచి కొన్ని వందల మంది ఒక గ్రామంపై దాడిచేయడం మొదటిసారిగా చూశాను . కొత్తపల్లి, చేజర్ల, రెడ్డిపల్లి, సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామాల నుంచి కొన్ని వందల మంది వచ్చి దాడిచేశారు .

తెల్లవారుజామున 4 గంటలకు 100 గడ్డి వాములను, రు. 50 లక్షల విలువైన ఆస్థులను తగులపెట్టారు. లూటీ చేసిన సంఘటనను మీ దృష్టికి తెస్తున్నాను. కాంగ్రెసువారు చేశారనేది స్పష్టం. రెండవ తేదీన జరిగితే 13వ తేదీ వరకు అక్కడ కాంగ్రెసువారు పరామర్శించడానికి పోలేదు అంటె, వారియొక్క పాత్ర వుంది. ప్రమేయం వుంది. ప్రేరణ వుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాని. మంత్రిగారి దృష్టికి ఒక విషయం చెప్పదల్చుకున్నాని. పోలీసువారు బట్టిప్రోలు పంచాయతి ఎన్నికల సందర్భంగా బాధితులతో, నిందితులతో సంబంధాలు పెట్టుకున్నట్లుగా కనిపిస్తున్నది. వాస్తవాలను పరిశీలనలోకి తేసుకుని, ఎవరు బాధ్యులు, ఎవరు నింధితులు స్పష్టమైన విచారణ చేసి చెప్పాలని కోరుతున్నాను. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ః నేను కేవలం 2 క్లారిఫికేషన్స్‌ను నేను తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః ఏదైనా ఒక పద్ధతితో వెళ్లండి? వేరేవారు మాట్లాడుతున్నారు. స్పీకరుగారు చెప్పారు .....

ఛైర్మన్ః మా మాట వినండి? .....

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా,

ఛైర్మన్ః ప్లీజ్ కూర్చోండి నాగేంద్రగారు ..... రెండవ 304 కు మీరు చెప్పిన రూల్సు పాటిద్దాము.
I will give you opportunity. Please resume your seat.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః లెట్ మి క్లారిపై – అధ్యక్షా, ఇంతకు ముందు స్పీకరుగారు ఛైర్‌లో ఉన్నప్పుడు మా తరపున ధర్మారావుగారు , రామకృష్ణారెడ్డిగారు మాట్లాడతామంటె, మీ పేర్లు లిస్టులో లేవు అని చెప్పారు. పేర్లు ఇంతకు ముందు ఇచ్చామంటె, లిస్టులోకి రాలేదని – మాట్లాడితే డీవియేట్ అవుతుంది కాబట్టి నేను ఇవ్వలేనని అన్నారు. వేమగారిని మాట్లాడాలని చెప్పాను. లిస్టులో వున్నారని చెప్పాను. మీరు లిస్టులో లేనటువంటివారికి ఇచ్చారు. ధర్మారావుగారు క్లారిఫికేషన్ అడుగుతారంటె ఇవ్వలేదు. మీరు ఏ రూలు అయినా పెట్టండి? మేము ఏక్సెప్టు చేస్తాము. కాని, బండరూలు కింద పెట్టి ఫాలో కావాలని చెప్పుతున్నాని. వేరే ఇ అనడం లేదు. మీ ఇష్టం. మీరు ఏమి చెప్పినా ఏక్సెప్టు చేస్తాము.

ఛైర్మన్ః ఇక ముందు 304లో ఆ నిర్ణయాలు ఫాలో అవుతాము. ఒకరు మాట్లాడతారు. మొదటి 304 నుంచి ఫస్టు సభ్యుడు మాట్లాడతారు – తరువాత మినిష్టరు స్టేట్‌మెంటు ఇస్తారు. రెండు క్లారిఫికేషన్స్ కూడా సిగ్నేటరిస్ అడుగుతారు. This is the rule we are going to follow from tomorrow onwards. This is the last 304 in which we have given allowance to Members who are not signatories.

శ్రీ డి. నాగేందర్ః శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ, ఈరోజు వయలెన్సు లోకల్ బాడీస్‌లో ఎన్నికల సందర్భంగా జరిగిన దానిని ప్రక్కకు పెట్టి, చాలా విషయాలు చెప్పారు. వాటిని నేను స్పెసిఫిక్‌గా హోం మంత్రిగారి దృ

ష్టికి తెస్తున్నాను . శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు చాలా ఆవేధనగా మాట్లాడారు . శ్రీహరిగారు చాలా ఆవేధనగా మాట్లాడారు . వారి యొక్క ఆవేధనను అర్థం చేసుకోగలుగుతాను .

(అంతరాయం )

దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది . పల్లెరఘునాథరెడ్డిగారు ఉన్నత విద్యనభ్యసించారు . మంచి కాలేజీలు ఉన్నాయి . కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు దివాకర్‌రెడ్డిగారు ఒక కాలేజీ పెట్టారు . రఘువీరారెడ్డిగారు ఒక కాలేజీ పెట్టారు . ముఖ్యమంత్రిగారి దయాదాక్షిణ్యాలతో ఎం.ఎల్‌ఏ అయ్యారు అంటూ చాలా రకాలుగా చెప్పారు . ఈ సంఘటనలు ఎన్నికల సందర్భంగా జరుగుతున్నాయి . నేను కోరేది ఒక్కటే . ఇవి మళ్లి పునరావృత్తం కాకుండా చూసే బాధ్యత ఇక్కడ వున్న వారందరిపైనా వుంది . దానిని ప్రక్కన పెట్టి కేవలం కాంగ్రెసు వారు అధికారంలో వున్నప్పుడు ఇన్ని హత్యలు జరిగాయి అని సంఖ్యలు చదివారు . తెలుగుదేశంవారు ఇన్ని చేశామంటున్నారు . మీరు చేసింది సమర్థించుకుంటున్నారు . This is not a good practice. ఇలాంటి ఇన్‌సిడెంట్సును ఖండించవలసిన అవసరం వుంది . నేను ఒకటి కోరుతున్నాను . ఇప్పుడు శ్రీ శంకరరావు చెప్పారు . పోలీసు డిపార్టుమెంటులో ఉన్న అధికారులు ఏరకంగా తయారు అయ్యారంటె, ఎవరు అయినా కాంగ్రెసు వ్యక్తి అని చెప్పి కంప్లయింటు ఇస్తే సరిపోతుంది వారికి . అధికారులను, మంత్రులను ప్లీజ్ చేయడానికి ఇమ్మిడియేట్‌గా కేసులు పెడుతున్నారు .

మ.1.10

నేను చెప్పేది ఒకటే. ఇప్పుడు జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా, ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది అనేది చాలా స్పెసిఫిక్‌గా చెప్పవలసిన బాధ్యత హోం మినిస్టర్ గారి మీద ఉంది. నాగేశ్వర రావుగారు మాట్లాడుతూ ఎన్నికలలో ఎంత వయెలెన్స్ జరిగింది, ఏం చర్యలు తీసుకున్నారు అనే దాని మీద వారు చాలా ఆవేదనతో మాట్లాడారు. కాంగ్రెస్ వారే దేశాన్నంతా ఏదో చేసినట్లు మాట్లాడారు. మా లీడర్ కేటగారికల్‌గా ఛాలెంజ్ చేశారు. దానికి స్టాండ్ అయి ఉంటారా? ఛాలెంజ్ విషయంలో ఇంత వరకూ ఇగ్నోర్ చేశారు.

(తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్‌ః ఏమిటండీ ఇది? క్లారిఫికేషన్ అడగకుండా ఏదో చెబుతారు. అరగంట నుండి మాట్లాడుతున్నారు. క్లారిఫికేషన్ అడిగేది లేదు. ప్లీజ్ కూర్చోండి, వేమా గారూ మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్ః పూర్తి చెయ్యనివ్వండి.

ఛైర్మన్‌ః రెండు నిమిషాలలో కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ డి. నాగేందర్ః మీరు ఏం చెప్పినా కట్టుబడి ఉంటాను. ఇన్సిడెంట్స్ విషయంలో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇటువంటివి దృష్టిలో ఉంచుకుని మేము చెప్పాము. ఉక్కుపాదంతో ఇటువంటివన్నీ కంట్రోల్ చేస్తామన్నారు.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నేను ఆ మాట అనలేదు.

శ్రీ డి. నాగేందర్: అనలేదా, ఒ.కె. అనకపోతే ఫరవాలేదు. అటువంటివి మంచి సాంప్రదాయం కాదు. రేపో, మాపో సిద్ధిపేట, ఉయ్యూరులలో పోలింగ్ జరుగుతుంది. అప్పుడు ఏం జరుగుతుందోననే భయాందోళనలు ఉన్నాయి. మనందరం హౌస్ నుండి మంచి మెసేజ్ పంపే అవసరం ఉంది. ఇన్సిడెంట్స్ విషయంలో అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఎన్ని జరిగాయి, లేనప్పుడు ఎన్ని జరిగాయి అనేది కాదు క్రైటీరియా. భవిష్యత్తులో జరగకుండా ఏం చెయ్యాలి? ఈ సభ శాంక్టిటీని కాపాడవలసిన అవసరం ఉంది. కేవలం కాంగ్రెస్ వారే తప్పులు చేస్తారు అనే విధంగా మెసేజ్ పంపుతున్నారు. ఇది తప్పని అంటున్నాను.

ఛైర్మన్: నాగేందర్ గారూ కూర్చోండి. మీరు చెప్పేది రికార్డుకు పోదు. మీరు కొంత హోం వర్క్ చెయ్యాలి. ఇంత వరకూ క్లారిఫికేషన్ అడగడం మొదలు పెట్టలేదు.

శ్రీ డి. నాగేందర్: అన్నీ చెప్పాలి కదా? వారేం మాట్లాడారు అన్న దానిపై చెప్పాలి కద? ఇప్పటి వరకూ క్లారిఫికేషన్ అడగలేదు. ఇప్పుడే మొదలు పెట్టాను.

ఛైర్మన్: ఇంత వరకూ అడగలేదు. ఈ రకంగా వదిలేస్తే రేపటి వరకూ కూడా అడగరు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, నాగేందర్‌గారు నా మీద అభియోగాలు చేశారు. నేను సమాధానం చెప్పాలి. దయచే ఆయన కూడా వినాలి. దివాకర రెడ్డిగారి మీద నాకు అభిమానం ఉందనేది వాస్తవం. కానీ ఆయన పేరుతో కాలేజీ పెట్టలేదు. రఘువీరా రెడ్డి గారి పేరు మీద అసలే పెట్టలేదు. ఆయన అవాస్తవాలు మాట్లాడరాదు. విషయాలు తెలుసుకుని మాట్లాడాలని కోరుతున్నాను. నేను చేసిన ప్రసంగంలో వ్యక్తిగతంగా ఏమీ మాట్లాడలేదు. పార్టీ సిద్ధాంతపరంగా మాట్లాడాను. వాస్తవాలు మాత్రమే చెప్పాను. దురుద్దేశంతో ఏమీ మాట్లాడలేదు. రఘువీరారెడ్డిగారు ఒక ఆరోపణ చేశారు. ప్రభుత్వ అసమర్థత అన్నారు. కనీ వినీ ఎరగని రీతిలో బందోబస్తు ఏర్పాటు చెయ్యడమే కాకుండా, గత ఎన్నికల కంటే చాలా హింసను తగ్గించారు అని హోం మంత్రిగారిని అభినందించాను. ఆయన సరిగ్గా విన్నట్లు లేదు. మైకు పని చెయ్యలేదేమో? మరొకటి. చెర్లోపల్లిలో హత్య జరిగిన తరువాత చేనేత పని వారికి న్యాయం చెయ్యాలని దివాకర రెడ్డిగారు అడిగారు. సంతోషమే. అదే విధంగా యాడికిలో కూడా హత్య జరిగిన తరువాత చేనేత కార్మికులకు అన్యాయం జరిగింది. దాని విషయంలో కూడా న్యాయం జరగాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: నేనూ అదే అడిగాను.

శ్రీ డి. నాగేందర్: నాకు అవకాశం ఇవ్వండి. నేను అవాస్తవాలు చెప్పాను అన్నారు. చెప్పాలి కదా?

ఛైర్మన్: కూర్చో ండి.

శ్రీ అయ్యాజీ వేమా మానేపల్లి: అధ్యక్షా, జడ్.పి.టి.సి, పంచాయతీ ఎన్నికలలో విచ్చలవిడిగా రౌడీ షీటర్స్‌ని ఎన్నికల రంగంలో తిరిగే విధంగా, ఎన్నికలలో పోటీ చేసే విధంగా అనుమతించడం వల్ల, పోలీసు అధికారులు చట్టపరంగా విధానాలను అవలంభించకపోవడం, సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్నికలలో హింస జరుగుతోంది. ఎన్నికల సమయంలోరౌడీ షీటర్స్

మీద ఏం చర్యలు తీసుకున్నారు? బయట పోలింగ్ బూత్‌ల వద్ద విచ్చలవిడి చర్యలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటారా? తూర్పు గోదావరిలో ఎన్నికలలో ఇద్దరు దళితులకు కొందరు శిరోముండనం చేసిన సంఘటనలు చూశాము. వాటిపై ఏం చర్యలు తీసుకున్నారు? తరువాత శంకర రావుగారు దళితుల విషయంలో నిషేధించిన అనే పదాన్ని  వాడారు. దానిని ఉపసంహరించుకోవాలి. ఆయన కోరిన విధంగా – ఎస్.సి, ఎస్.టిలు కొందరు అగ్ర కులాల మీద కేసులు పెడుతున్నారు అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఎస్.సిల మీద ఎస్.టిల మీద జరిగిన అత్యాచారాల విషయంలో నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుని బాధ్యులను శిక్షించాలి. అమీర్‌పేట అనే గ్రామంలో బి.జె..పికి చెందిన అభ్యర్థి సర్పంచ్‌గా పోటీ చేసిన సందర్భంగా ఆయన మీద, స్థానిక నాయకులు 54 మంది మీద 307 సెక్షన్ క్రింద కేసులు పెట్టడం జరిగింది. వాటిపై పునరాలోచన చేస్తారా అని కోరుతున్నాను. నా నియోజక వర్గం పరిధిలో కాంగ్రెస్ ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి సభ్యులు గెలిచిన తరువాత, ఆ పార్టీకి పనిచెయ్యలేదని ఒక దళిత కుటుంబంలోని భార్యాభర్తలను వేరు చేసి, కులపరంగా వారిని బహిష్కరించారు. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటారా? పోలీసు కేసు పెడతారని భయపడి పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలు చేసి, పోలీసు అధికారులను బెదిరించి, కేసు పెట్టకుండా చేశారు. అటువంటివి పునరాలోచన చేసి, నేరస్థుల మీద తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇంతకు ముందు రఘువీరా రెడ్డిగారు చెప్పారు. జస్టిస్ పున్నయ్య కమిషన్‌కు సంబంధించి అనేక ఇబ్బందులకు ఒడ్డి, చివరకు రిపోర్టును సమర్పించారు. దానిని సభలో ఉంచాలని సభ్యులు కోరారు. దానిపై సబ్‌కమిటీ అధ్యయనం చేస్తుందని అంటున్నారు. ఇంకా ఎందుకు అధ్యయనం? అధ్యయనం చేసిన తరువాత ఇచ్చిన ఫ్యాక్ట్స్ అవి. అవే రిపోర్టులో ఇచ్చారు. సాక్ష్యాధారాలను పరిశీలించి ఇచ్చారు. మళ్లీ మంత్రివర్గం సబ్ కమిటీ ఎందుకు? కాలయాపన చేయడమే అవుతుంది. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? రిపోర్టును హౌస్ ముందు ఉం చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. తరువాత కావాలంటే సబ్ కమిటీ వెయ్యమనండి. మరొక విషయం. గురివింద గింజ తాను చాలా ఎర్రగా ఉన్నానని అనుకుంటుందట. క్రింద ఉన్న నలుపు తెలుసుకోదు. ఆ రకంగా ఉంది,ఎన్నికలకు సంబంధించిన హింస విషయంలో చెప్పేది. నల్గొండకు సంబంధించి తెలుగు దేశం పార్టీ ఎం.పి గారే దేవరకొండ ప్రాంతంలోని పోలింగ్ బూత్‌లోకి పోయి నీరు పోసిన మాట నిజమా, కాదా? దానికి సంబంధించిన వాస్తవాలు ఉన్నాయా, లేవా? లేకపోతే నన్ను పత్రికా ప్రకటనలు చెప్పమంటారా? మరొకటి. ఇప్పుడు అనేక విషయాలు చెప్పారు. పోలీసులకు సంబంధించి నిష్పక్షపాతంగా కఠినంగా వ్యవహరించారు అన్నారు. సంతోషమే. ఆ మాటన్నా అనకపోతే మోరల్‌గా వారికి దెబ్బతగులుతుంది. అయితే నేను పరిశీలించిన ప్రాంతాలను చూస్తే, రెండు, మూడు గ్రామాలు – కేతుపల్లి మండలంలో కొప్పోలు గ్రామంలో ఎన్నికయిన సర్పంచ్ ఇంటి మీద దాడి చేస్తుంటే, అక్కడ విధి నిర్వహణలో గల పోలీసులు వైఫల్యం చెందితే, తరువాత ఎస్.ఐ వెళ్లి నిరోధించారు. ఆ ఎస్.ఐని వి.ఆర్ లో పెట్టారు. మా అధికార పార్టీకి అడ్డంగా ఉంటారా అని ఆ రకంగా చేశారు. ఇది నిజం అవునా, కాదా? అసర్టెయిన్ చేసుకోండి. కొణకిందిగూడెంకు సంబంధించి పోలింగ్ బూత్ నుండి డబ్బాలు బయట పేసి, మీ వారు అధికారులను చితకబాదితే వారి మీద ఎన్ని కేసులు పెట్టారు? అసర్టెయిన్ చేసుకోండి. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చూస్తే ఏమీ లేదు. కేతుపల్లి మండలంలో బండపాలెంకు సంబంధించి, ఒక వైపునే కేసు పెట్టారు. రెండవ వైపున కేసు పెట్టలేదు. రెండు రోజులు స్టేషనులో పెట్టారు. " మీరు ఎ.పి పోలీసులా, టి.డి.పి పోలీసులా" అని నేను అని  ఆ విషయం గమనించాలని వెంటబడితే  వారిని బయటకు పంపారు. ఆ రకంగా ఉంది. మరొక విషయం. ఎన్నికలకు సంబంధించిన హింస మీద మన చర్చ. స్థానిక సంస్థలలో జరిగింది అందరికీ తెలుసు. ఎందుకు ఆత్మవంచన చేసుకుంటారు? డబ్బు, మద్యం తరువాత పోలీసుల పక్షపాతం --- మూడూ కలసి ఎన్నికల హింస. దానిని అసర్టెయిన్ చేసుకోండి. ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి ఎందుకు వెనక్కి పోతారు? ట్యాంపరింగ్ చేశారా, లేదా? అవునా, కాదా మీరే చెప్పాలి. ఎవరి ఆత్మల మీద వారు చెయ్యి వేసుకుని చెప్పండి. ఏ జిల్లాలో ఏం జరిగింది అనే దానికి నేను పోను. కానీ సూటిగా సమాధానం చెప్పండి. గౌరవ మంత్రిగారు సభ నుండి మంచి మెసేజ్ పోవాలి అన్నారు. ఎన్నికలలో హింస జరిగింది, అది పునరావృతం కారాదు. పాత విషయాలు తిరగదోడరాదు అని అన్నారు.

సంతోషం. మీరు వాటికి సూటిగా సమాధానం చెప్పండి. రౌడీషీటర్స్ విషయంలో లోక్‌సత్తాకు సంబంధించిన రిపోర్టులో ఉంది. అది నాది కాదు – అయ్యా ఇటీవల ఎక్కువ మంది ఎన్నిక అయ్యారు. టిక్కెట్లు ఇచ్చారు అని చెప్పారు. ఒకవేళ తప్పయితే జయప్రకాష్ గారిని అడగండి నన్ను కాదు. ఎందుకండీ ఈ రకంగా గుమ్మడి కాయల దొంగలాగ చేసుకోవడం. రౌడీయిజం పెంచి పోషించే దగ్గర – మంత్రిగారి దగ్గర ఉక్కు పాదం లేదంట. పోనీ ఏదో ఒక పాదం పెట్టి తొక్కడానికి అధికారం అడ్డు వస్తున్నది. రాయలసీమ మరొక దగ్గర కుడా అధికారులు నిష్పక్షపాతంగా ఉండే ఐఏఎస్, ఐపిఎస్ ఉన్నారు. వారికి వదిలివేయండి. వారిని బదిలీ చేయకండి. వారి మీద మీ పెత్తనం ఉంచకండి. అటువైపు, ఇటు వైపు క్రష్ చేసి పెడతారు. అట్లా కూడా మీరు సిద్ధంగా లేరు. అందుకని నేను చెప్పేది ఒక్కటే. ఏదైనా సరే ఈ జరిగిన వాటికి మీరు ఇచ్చిన సమాధానం మాత్రం అంత ప్రాపర్‌గా లేదు. నేను మిమ్ములను కోరేది మీకు ఒక మాట ఉంది బయట – బడుగు వర్గాల ఆశా జ్యోతి అని. మరి బడుగు వర్గాల వారి బట్టలు ఊడతీసిన పరిస్థితి, శిరోముండనం చేసిన పరిస్థితి ఉంది. దీని విషయంలో మీరు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. మీ డిపార్టుమెంట్‌ను నిలదీయండి. ఈ విషయాలు నిక్కచ్చిగా తేల్చండి. ఇంకో విషయం కూడా మీకు చెప్పాలి. అధికార పార్టీ ఎమ్ఎల్ఏ నా జిల్లాలో ఏమంటున్నారంటే మా కార్యకర్తలను తీసుకు పోయి ఎస్‌సి అరెస్టు చేశారు. గిరిజన మహిళల పైన దారుణంగా రేప్ చేసిన కేసులలో అరెస్టు చేస్తే నేను ముఖ్యమంత్రి గారితో ఫిర్యాదు చేస్తాను అంటాడు. ఎమ్ఎల్ఏ ఎస్‌పినా? లేకపోతే అక్కడ ఎస్‌పి ఎమ్ఎల్ఏనా? మీ వాళ్లు పేపర్ మీద పడుతున్నారు. మీ పరువు బజారున వేస్తున్నారు. ఒకసారి ఆలోచించమని మిమ్ములను కోరుతున్నాను. మీ న్యూట్రాలిటీ కాపాడుకోండి. పోలీసుల న్యూట్రాలిటీ కాపాడితే వారికి విలువ ఉంటుంది. అప్పుడు ఏపి పోలీసు అనబడుతుంది. లేకపోతే నేను ఇంతకు ముందు చెప్పాను. ఆ రకంగా పిలవబడుతుంది. మీరు దీనకి సూటిగా సమాధానం చెప్పవలసిందిగా చైర్ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, విజయనగరం జిల్లా నా నియోజక వర్గం పక్కన ఉన్న గజపతి నగరం నియోజక వర్గంలో టి బూర్జవలస గ్రామంలో ఈ నెల 1 వ తేదీన రాత్రి 9.30 గంటలకు బెజవాడ తిరుపతి – అతనికి 38 సంవత్సరాలు ఉంటాయి. అతనిని కాంగ్రెస్ నాయకులు ఇనుముల కృష్ణ, కె. సన్యాసి అప్పడు, ఇ. సన్యాసి అప్పడు, నడిపూరి శ్రీను వీరి నలుగురి ఆధ్వర్యంలో చంపడం జరిగింది. ఇతనికి 5, 7, 9 సంవత్సరాల వయసు గల చిన్న పిల్లలు ఉన్నారు. వారి ఫోటోస్ మీకు పంపుతున్నాను. అది దారుణంగా కాంగ్రెస్ వారు వెంటాడి, వేటాడి చంపడం జరిగింది. అది కూడా కాకుండా విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజక వర్గం, చీపురుపల్లి మండలంలో గడ్డపువలస గ్రామంలో భమిడి వర్మ రవికుమార్ ను కొణిసి కృష్ణమనాయుడు కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో పగలు 11.50 గంటలకు సెంటర్‌లో చంపడం జరిగింది. అవి కూడా తమకు పంపుతున్నాను. చీపురుపల్లి నియోజక వర్గం మొగళ్ల వలస ధర్మాపురం గ్రామంలో జంట హత్యలు జరిగాయి. డి. శ్రీనివాసరావు పైడి సూర్యనారాయణ ఈ ఇద్దరినీ రాత్రి 8.00 గంటలకు తాడు అడ్డం పెట్టి ఆపితే వారు తప్పించుకున్నారు. తప్పించుకున్న తరువాత ఊరేగింపు నుంచి వస్తున్నామని తెలుగు దేశం పార్టీ జండాలు పెట్టుకుని వారిని భ్రమింప చేసి ఆపి ఆ ఇద్దరినీ నరికి తీసుకు పోయి రెల్లుగడ్డిలో పాతి పెట్టడం జరిగింది. నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది వీటి అన్నిటి పైన సమగ్ర దర్యాప్తు చేయించాలి. ఎవరైతే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దీని వెనుక ఉన్నారో వారిని దారుణంగా శిక్షించాలి. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఇంతకు ముందు ఈ ఆనవాయితీ లేదు. గత 6 నెలల నుంచీ కొత్తగా మొదలయింది. కాబట్టి వెంటనే దీనిని అరకట్టాలని మనవి చేస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి) :– అధ్యక్షా, ఎన్నికల సందర్భంగా చిత్తూరు జిల్లాలో సారా ప్రవహించింది. సిఎమ్ గారి జిల్లాలో సారా ప్రవాహం అని ఈనాడు పేపర్లో కూడా ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తం మీద ఎన్నికల సందర్భంగా సారా ప్రవహించింది అన్న సమాచారం ఉంది. యువకులు ఈ ప్రవాహానికి లోనయ్యి డబ్బులు లేకుంటే ఇంటికి వచ్చి

ఆడవాళ్ల ముక్కుపుడకలు, పుస్తెల తాళ్లు తీసుకుని పోయి వారి మీద అరాచకాలు చేశారు. ఇది ఏ హింస క్రిందకు వస్తుందో వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. డా. శంకరరావు గారు ఎస్‌సి, ఎస్‌టి ల పైన మా జిల్లాలో ఈ మధ్య కాలంలో ఎక్కువ కేసులు పెడుతున్నారు అన్నారు. వారు, మిగతావారు నిన్న కూడా వచ్చి రిప్రజెంట్ చేశారు. వారు కూడా కొన్ని సంఘటనలు చెప్పారు. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు సరిగా యాక్ట్ చేయడం లేదు అన్న విమర్శ ఉంది. అందుకే చాలా స్పష్టంగా చెప్పాను. ఎవరి మీదా ఫాల్స్ కేసులు పెట్టవలసిన అవసరం లేదు. అదే విధంగా సంఘటనలు జరిగితే ఏ కేసూ రిజిస్టర్ కాకుండా ఉంటే మాత్రం ఖచ్చితంగా, కఠినంగా ఉంటాము అని చెప్పాను. అంతే కాకుండా నేను కూడా ఆ కమిటీ రిపోర్టు లో చూశాను. అక్కడ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆ జిల్లాలో కుల వివక్షతపై అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం ఉంది. సంఘటనలు జరుగుతున్నాయి. అన్నీ కేసులు పెట్టుకుంటే సంఘటనలు అన్నీ కంట్రోలు అయిపోతాయి అనుకోలేము. కాకపోతే ఫాల్స్ కేసులు ఉంటే సీనియర్ ఐఏఎస్ అధికారులను ఖచ్చితంగా వారి ఆధ్వర్యంలో వీటిని చూడమని చెప్పాను. కేసులు అన్నీ డిఎస్‌పి స్థాయి అధికారులే దానిని వెరిఫై చేసి కరక్టా, కాదా అని తెలుసుకోవాలి. క్రింది స్థాయి అధికారులు కాకుండా డిఎస్‌పి లే they are supposed to so, దీనిలో ఫ్యాక్ట్స్ తప్పకుండా పెడతాము. దీనిలో వెనుకకు పోయే ప్రసక్తి లేదు. అందుకని ఏమైనా ఫాల్స్ కేసులు ఉంటే మాత్రం తప్పని సరిగా రెవ్యూ చేసి డ్రాప్ చేస్తారు తప్ప టోటల్‌గా ఉన్న కేసులు అన్నీ కూడా ఫాల్స్ కేసులు అనడానికి స్వీపింగ్ అని చెప్పడానికి వీలు లేదు. ఇవి ఏదో ఒక పొలిటికల్ పార్టీస్‌కు వ్యతిరేకంగా వేసినవి కావు. అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కేసులు. మీరు వెళ్లిన తరువాత మళ్లీ నేను తెలుసుకున్నాను. It is purely based on SC ST cases. ఈ కేసులు ఎస్‌సి, ఎస్‌టి ల పైన జరిగిన దౌర్జన్యం పైన వేసిన కేసులు. పొలిటికిల్ పార్టీల పైన పెట్టినవి కాదని చెప్పారు. అందుకని అవన్నీ కూడా థరోగా చూసి ఫాల్స్ ఉంటే తొలగిస్తారు. ఖచ్చితంగా పొరపాటు చేస్తే కనుక కేసులు పెడతారు. దీనిలో ఏమాత్రం వెనుకకు పోయే ప్రసక్తి లేదు అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య రిపోర్టు గురించి ఎస్‌సి, ఎస్‌టి ల కేసుల సంఖ్య గురించి అడిగారు. ఆ డీటెయిల్స్ అన్నీ ఇక్కడ చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. చనిపోయిన వారిలో 9 మంది ఎస్‌సి, ఎస్‌టిలు ఉన్నారు. ఈ వయొలెన్స్ జరిగిన సంఘటనలో ఉన్నారు. ఆ 9 మంది ఎక్కడెక్కడ అంటే ఆ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే I will furnish to him. అదే విధంగా చాలా ఫాల్స్ కేసులు ఉన్నాయి. వాటి సంగతి వారు ప్రస్తావన చేశారు. ఇంతకు ముందు

చెప్పినట్లు ఎస్‌సి ఎస్‌టి లు అని కాకుండా రిమైనింగ్ కేసులు కూడా ఎలాంటి ఫాల్స్ కేసులు ఉన్నా ఎక్కడైనా జెన్యూయిన్ ఉంటే పొరపాట్లు జరిగితే ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పొలిటికల్ దిస్ థింగ్ పెట్టమని చెప్పాము. స్పెసిఫిక్‌గా లేదా పర్టిక్యులర్‌గా ఈ యొక్క కేసు లోపల ఫాల్స్ గా పెట్టారని చెప్పి మీరు ఏదైనా మెన్షన్ చేయగలిగినా డెఫినెట్‌గా వెరిఫై చేయిస్తాను.

అదే విధంగా 1995-2001 కంపేర్ చేశారు. అప్పుడు కూడా మీ ప్రభుత్వమే ఉంది అన్నారు. ఎందుకంటే నేను ఏ విధంగా డిక్లెయిన్ అవుతుందో ఆ విధంగా మేము ఈ సారి పకడ్‌బందీగా గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని చేశాము అని నేను ప్రస్తావన తెచ్చాను. వారు ఎప్పుడూ ఎలక్షన్స్‌కు వెళ్లలేదు. మధ్యలో వారు ఉన్నారు. 1987 తరువాత మళ్లీ మేమే ఎలక్షన్స్ పెట్టాము. మధ్యలో వాళ్లు అధికారంలోకి వచ్చినా ఎలక్షన్స్ పెట్ట లేదు. పెట్టి ఉంటే తప్పకుండా నేను ఆ ఫిగర్స్ చెప్పే వాడిని. ఎప్పుడో 30, 40 సంవత్సరాల క్రితం ఫిగర్స్ చెబితే బాగుండదని లేటెస్ట్ అవైలబుల్ ఫిగర్స్ చెప్పాను తప్ప ఇంకొకటి కాదు. అందుకని పకడ్‌బందీగా ఈ సందర్భంలో చేశాము. నేను కంపారిటివ్‌గా విచారణ తీసుకున్నాను తప్ప ఇంకొకటి కాదు.

మ. 1.30

అదేవిధంగా కేసెస్ విత్‌డ్రాయల్స్ గురించి అడిగారు. మేము మీరు చేసినట్లు బ్లంట్‌గా కేసెస్ విత్‌డ్రా చేయలేదు. కొన్ని జనరల్ కేసుల విషయం నేను చెబుతున్నాను. అవి కూడా we are rejecting 99% cases. If you want I will show. మీ పార్టీలో హోంమంత్రిగా చేసిన వారు కూడా వున్నారు. ఇంతకుముందు ఎన్ని కేసులు మీరు కుప్పలు కుప్పలుగా ఎత్తివేశారో చెప్పండి. ఎన్ని గన్ లైసెన్సెస్ యిచ్చారు? ఎంతమంది గన్‌మెన్ యిచ్చారు? మేము వచ్చాక ఎన్ని గన్ లైసెన్సెస్ యిచ్చాము? అన్నీ రికార్డెడ్‌గా వుంటాయి. ఎత్తివేశామా, లేదా అనేది, లైసెన్సుల వివరాలు అన్నీ రికార్డెడ్‌గా వుంటాయి, చూడండి. అదే విధంగా వైట్ పేపర్ పబ్లిష్ చేయాలని అడిగారు. దీనికి సంబంధించి పూర్తిగా డిబేట్ వుంది. ఇష్యూస్ వున్నాయి. ప్రత్యేకంగా ఏ సంఘటన గురించి అడుగుతే ఆ సంఘటన మీముందు పెడుతున్నాను. ఇంతకంటే వైట్ పేపర్‌లో సమాచారం ఎక్కువ ఎలా వస్తుందో నాకు అర్థం కావడంలేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ గురించి అడిగారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ దేనిపైన కావాలో స్పెషల్‌గా మెన్షన్ చేయలేదు.

(ఇంటరప్షన్స్ )

శివప్రసాద్‌గారు స్పెసిఫిక్ యిన్సిడెంట్, కోకులకుంట సంఘటన గురించి ప్రస్థావిస్తూ, వారిపై ఫాల్స్ కేసెస్ పెట్టినట్లుగా తెలిపారు. ఎవరిపైన కూడా ఫాల్స్ కేసెస్ పెట్టడం జరగదు. పూర్తిగా వెరిఫై చేసిన తరువాత జెన్యూయిన్ కేసులను మాత్రమే పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. నాగేందర్ గారు మాట్లాడుతూ '' ఉక్కుపాదం '' అనే మాట చెప్పారు. నేను ఉక్కుపాదం అనేమాట ఎక్కడా వాడలేదు అధ్యక్షా. మనిషిని తొక్కాలనే పదం చాలా దుర్మార్గమైనది. ఐ డోంట్ లైక్ యిట్. అణచివేయాలని చెప్పాము. కఠినంగా వుంటామని, ఖచ్చితంగా అణచివేస్తామని చెప్పాము. వారు ఉక్కుపాదం అనే పదం ఎక్కడినుండి పట్టుకువచ్చారో తెలియదు. అదే విధంగా కాంగ్రెస్ వర్కర్స్‌కు వ్యతిరేకంగా కేసులు పెడుతున్న విషయం మెన్షన్ చేశారు. మీరు ఒక సారి గతాన్ని నెమరువేసినట్లయితే కర్నూల్ జిల్లా ఎగ్జాంపుల్ చెబుతాను. ఇంతకుముందు ఆ జిల్లాలో ఎంత వయొలెన్స్ వుండేది? ఇతర రాయలసీమ జిల్లాలలో కూడా ఎలక్షన్స్ సందర్భంగా ఎంత వయొలెన్స్ వుండేది? ఈసారి ఎంతో పకడ్బందీగా ఎలక్షన్స్ కండక్ట్ చేశాము. ఇతర ప్రాంతాలలో కూడా ఎంతో పకడ్బందీగా ఎలకన్స్ కండక్ట్ చేశాము. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. వాటి ప్రస్థావనను నేను తప్పుపట్టడంలేదు. ఫర్‌దర్‌గా తగ్గించుకుంటూ పనిచేయాలని మీకు తెలియజేస్తున్నాను. వేమా గారు మాట్లాడుతూ రౌడీ షీటర్స్ గురించి ప్రస్థావించారు. ఎలక్షన్స్ ముందే వారిని అరెస్ట్ చేయడం జరిగింది. మీ మీ ప్రాంతాలలో ఏదయినా జరిగివుంటే , తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వెస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన యిన్సిడెంట్ గురించి చెప్పారు. దాన్ని గురించి స్పెసిఫిక్‌గా తెలుసుకుంటాను.దాన్ని 304 క్రింద కూడా ప్రస్థావించారు. ఆ యిన్సిడెంట్ గురించి నేను తెలుసుకొని, మీకు తెలియజేస్తాను. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ రిపోర్టును క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఎందుకు పెట్టడం జరిగిందని అడిగారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వారు కొన్ని సజషన్స్ ,కొన్ని ఫైండింగ్స్ మాత్రమే కాకుండా, ఇటువంటి సంఘటనలు ఏ రకంగా జరుగుతున్నాయనేది, ఆ రకంగా జరగకుండా ప్రభుత్వపరంగా ఏరకంగా చర్యలు తీసుకోవాలనేది కొన్ని సజషన్స్ యిచ్చారు. వాటి యింప్లిమెంటేషన్ విషయంలో బడ్జెట్ అడిగారు, ఫోర్స్ అడిగారు, అదనంగా వ్యక్తులను అడిగారు. చాలా అంశాలు అందులో వున్నాయి. క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చొని త్వరగా చేయమంటే, మేము ఆ ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. చాలా దురదృష్టకరం . స్వాతంత్ర్యం లభించిన యిన్ని సంవత్సరాల తరువాత కూడా దళితుల మీద జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, కులం పేరుతో జరుగుతున్న వివక్ష, యివన్నీ సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవలసిన అంశాలు. ఇది పొలిటికల్ కాదు, సామాజిక అంశం . దీనికి సంబంధించి ఆల్ పొలిటికల్ పార్టీస్ మీటింగ్ త్వరలో పెట్టాలని అనుకుంటున్నాము. దీనికి సంబంధించి ఎలా చేస్తే బాగుంటుందో, కులవివక్షకు గురవుతున్న సోదరులను ఎలా రక్షించుకోవాలో, సమానత్వం తీసుకురావడానికి ప్రభుత్వపరంగా యింకా ఏమి చేయాలో చర్చించడం జరుగుతుంది. అంతేకాకుండా యన్‌జీవోస్ చేయవలసింది ఎంతవుంది, వివిధ పొలిటికల్

పార్టీస్ పాత్ర ఏమిటి మొదలగు అంశాలను గురించి సమావేశంలో చర్చించడం జరుగుతుంది. దీనికి సంబంధించి త్వరలో జిల్లావారీ కమిటీలు పెట్టి, సెకండ్ అక్టోబర్ నుండి క్యాంపయిన్‌గా తీసుకొని , ఎడ్మినిస్ట్రేటివ్ సైడ్ టీమ్స్ కాన్‌స్టిట్యూట్ చేయాలని అనుకుంటున్నాము. ఆ విధంగా 900 పై చిలుకు గ్రామాల్లో మేము ఐడెంటిఫై చేశాము. సంఘటనలకు సంబంధించి అటువంటివి జరగకుండా ఏరకమైన చర్యలు తీసుకోవాలో వారి సజెషన్స్ తీసుకొని ముందుకు పోతామని మీ అందరికీ తెలియజేస్తున్నాను. సబ్ కమిటీ అనేది ప్రొలాంగ్ చేయడానికి కాకుండా స్పెసిఫిక్‌గా కొన్ని సజెషన్స్‌తో యిమీడియేట్‌గా ముందుకు రావాలనే వుద్దేశంతో వేయడం జరిగింది. కమిటీ కూర్చొని త్వరలో యాక్షన్ ప్లాన్ తయారుచేస్తుందని మనవి చేస్తున్నాను. దేవరకొండ సంఘటన గురించి, యస్‌ఐ గురించి, నల్గొండలో జరిగిన కొన్ని సంఘటనలను గురించి స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. మావారు నోట్ చేసుకుంటున్నారు. మేము వెరిఫై చేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా బాబూరావుగారు వారి కాన్‌స్టిట్యుయెన్సీలో జరిగిన రెండు స్పెసిఫిక్ యిస్యూస్ గురించి మెన్షన్ చేశారు. బహుశా కేసులు బుక్ చేసి వుంటాము. చేయకపోతే ఎందుకు చేయలేదో చూస్తాము. బుక్ చేసి వుంటే సంఘటనకు సంబంధించి యింకా ఏదయినా వుందేమో కనుక్కుంటామని తెలియజేస్తున్నాను. కుతూహలమ్మగారు మాట్లాడుతూ జనరల్ యిస్యూస్, సారాయి మొదలైన వాటిని గురించి ప్రస్తావించారు. ఇది అందరు పొలిటికల్ పార్టీస్ వారు కూర్చొని మాట్లాడవలసిన అంశం . వీటన్నింటిని తగ్గించవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఏది ఏమయినా భవిష్యత్తులో ఎలక్షన్స్ సందర్భంగాను, నార్మల్‌గా కూడా హింసను తగ్గించే విషయంలో సంఘవిద్రోహ శక్తులను కఠినంగా శిక్షించడానికి ఏ పద్ధతులను అవలంబిస్తే బాగుంటుందో ఆ పద్ధతులను అవలంబిస్తాము. ఆ విధంగా ముందుకు పోతామని, రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుందని, ఖచ్చితంగా వుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు )

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని ఆషామాషీగా అడగలేదు. ఈ రోజు ఈ సమస్య this relates to poll violence with specific referfence to SCs and STs. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన అన్ని రకాల అత్యాచారాలు, అరాచకాలు, అధికార దుర్వినియోగం, డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, మేనిపులేషన్స్ అన్నిటికి సంబంధించిన అంశం యిది. మూడు, నాలుగు గంటలు అసెంబ్లీలో చర్చిస్తే తెగే అంశం కాదు. అసెంబ్లీ హైలైట్ చేయడానికి వేదికగా వుంటుంది. అల్టిమేట్‌గా రిజల్ట్స్ కావాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడం చాలా అవసరం . సిట్టింగ్ హైకోర్ట్ జడ్జితో ఎంక్వయిరీ జరిపించండి. ఇది సమాజానికి ఎంతో అవసరం . మేము ఏదో ఆర్గ్యుమెంట్ చేయాలని చేయడం కాదు. సమాజంలో ఎలక్షన్స్ నిష్పక్షపాతంగా జరిగి, దళితులు, గిరిజనులు, ఇతర వీకర్ సెక్షన్స్ వారు తమ ఓటు హక్కును తాము ఉపయోగించుకోవడానికి సంబంధించింది. అధ్యక్షా, తమరు ఒక విషయం గమనించండి. జస్టిస్ పున్నయ్య కమిషన్ వారు ఒక గ్రామానికి చెందిన దళితవాడకు రెండుసార్లు పోవడం జరిగింది. కడప జిల్లా, చిట్వేలు మండలంలోని తిమ్మయ్యగారి పల్లె అనే దళితవాడ అది. ఆ గ్రామంలోని దళితుల పట్ల చాలా అరాచకాలు జరుగుతున్నట్లుగా వారు నిర్ద్వంద్వంగా రిపోర్టులో చెప్పడం జరిగింది. జిల్లా యస్‌పి, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ వారికి అన్ని రకాలుగా మేలు చేయాలని చెప్పారు. వారు కులవివక్షకు, సంఘబహిష్కరణకు గురవుతున్నారు. వారికి చాలా యిబ్బందులు ఆ గ్రామంలో ఎదురవుతున్నాయి. అధ్యక్షా, అటువంటి గ్రామంలో నిన్న ఎలక్షన్స్‌లో కనీసం దళితులు వోట్లు వేయడానికి పోవడానికి కూడా అవకాశం కలిగించలేదు.

మ.1.40

దళితులకు వ్యతిరేకంగా పోలీసులు పనిచేశారు. దళితులు ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు. దయచేసి గమనించండి. ఇవన్నీ బయటకు రావాలంటే, అసెంబ్లీలో కేవలం మూడు, నాలుగు గంటలు చర్చించినంత మాత్రాన జరిగే పని కాదు. కాంగ్రెస్

వాళ్ల మీద ఎంత అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించారో ఒకసారి చూడండి అధ్యక్షా. అనంతపురం జిల్లా గోరంట్ల నియోజకవర్గంలోని కొడికొండ గ్రామానికి చెందిన అన్న రామకృష్ణయ్య అనే 76 ఏళ్ల డయాబిటిక్, కార్డియాక్ పేషెంట్‌ను, హి బిలాంగ్స్ టు వైశ్యా కమ్యూనిటీ, అదే విధంగా రాఘవేంద్ర గుప్త అనే మరో 70 ఏళ్ల వృద్ధుడుని, అతను కూడ డయాబిటిక్ పేషెంట్, వీరిద్దరూ కలిసి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మేకల నారాయణస్వామి అనే అతన్ని చంపారని తప్పుడు కేసులో ఇరికించారు. ఎస్.పి. కూడ క్యాటగారికల్‌గా చెప్పింది, పాపం అన్యాయంగా వాళ్లను కేసులో ఇరికించారని. వారిద్దరినీ ఈ రోజున జైలులో కటకటాల వెనకవేశారు. ......

ఛైర్మన్ : రాజశేఖర్‌రెడ్డిగారు, చార్జ్‌షీట్ ఫైల్ చేశాక మ్యాటర్ సబ్--జ్యుడీస్ అవుతుంది. మీరు కేవలం ఇన్సిడెంట్ గురించి చెపితే బాగుంటుంది.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఇది తప్పుడు కేసు అని పేపర్లన్నీ కోడై కూస్తున్నాయి. ఛార్జీషీట్ వేయలేదు. వారిని మాత్రం కటకటాల వెనక అన్యాయంగా వేశారు. ఎందుకు ఆ విధంగా చేయవలసి వచ్చింది. వాళ్లు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు అయినందుకేనా? ఇటువంటివి ఒకటి కాదు, రెండు కాదు, కోకొల్లలుగా ఉన్నాయి. ఈ విధంగా వందలు, వేల మంది అన్యాయంగా కటకటాల వెనుక ఉన్నారు. ఇంకొక వైపు తెలుగుదేశం పార్టీకి చెందిన గుండాలను, కార్యకర్తలను వారు ఏమి చేసినా వారి మీద ఎటువంటి కేసులు పెట్టడం లేదు, విచారణలు లేవు, అసలు కేసులే రిజిస్టర్ కావడం లేదు. అధ్యక్షా, మంత్రిగారు తమ జవాబులో ఎస్.సి., ఎస్.టిల మీద జరిగిన అత్యాచారాల వివరాల గురించి చెప్పలేదు. వాళ్ల మీద అట్రాసిటీస్ పెరిగాయా, తరిగాయా అనే రిపోర్ట్సు కూడ వారి దగ్గర లేవు. 95వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు పెరిగాయా, తరిగాయా అనే విషయాలను కూడ వారు చెప్పలేకపోయారు. ఉదాహరణకు చెపుతున్నాను-- పాణ్యం నియోజకవర్గంలో మొన్న ఎన్నికల సందర్భంగా మాజీ శాసనసభ్యుడు రాంభూపాల్‌రెడ్డిని హతమార్చేందుకు కేవలం పది రోజుల గడువులో రెండు చోట్ల క్లైమోర్ ల్యాండ్ మైన్స్ పెట్టారు. పోలీసులు వాటిని డిటెక్ట్ చేశారు కూడ. అయినా ఇంతవరకు కేసు బుక్ చేయలేదు, బాధ్యులైన వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. ఎందుకు వారిని అరెస్టు చేయలేదు? ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ముఖ్యమంత్రిగారే స్వయంగా తిరుపతి రూరల్ జెడిపిటిసి మెంబర్ భాస్కర్‌రెడ్డిని తన వైపు తిప్పుకొనేందుకు ఆయనతోనూ, వారి తండ్రితోనూ మాట్లాడటం జరిగింది. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే ఇవన్నీ బయటకు వస్తాయి. అదే విధంగా రంగారెడ్డి జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా గెలిస్తే, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏదో రకంగా మ్యానిపులేట్ చేసి జిల్లాపరిషత్‌ను కైవసం చేసుకున్నారు. మళ్లీ మళ్లీ ఇటువంటి అన్యాయాలు, అక్రమాలు జరగకుండా ఉండాలంటే, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయక తప్పదు. దయచేసి ఒప్పుకోండి. ఎవరు న్యాయంగా ఉన్నారో, ఎవరు న్యాయంగా లేరో బయటకు వస్తాయి. బయటకు రావలసిన అవసరం ఉంది. సమాజానికి తెలియవలసిన అవసరం ఉంది. సమాజానికి అవసరం . దయచేసి జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోండి.

శ్రీ నోముల నరసింహయ్య : ఒకవైపున పాపం అధికారపక్ష సభ్యులు కూడ మాట్లాడుతూ తమపైన కూడ దాడులు జరిగాయంటున్నారు. నేను కాదనడం లేదు. కాబట్టి జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే అన్నీ బయటకు వస్తాయి. అదే విధంగా జస్టిస్ పున్నయ్య కమీషన్ ఇచ్చిన రిపోర్టులో అన్ని వాస్తవాలున్నాయి. ఆ రిపోర్టును బయట పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? సబ్ కమిటీ ముందు ఉందన్నారు. సభ ముందు పెట్టండి . దటీజ్ ఆల్‌సో ఏ పబ్లిక్ డాక్యుమెంట్. దానిని పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? అదేమి సీక్రెట్ డాక్యుమెంట్ కాదు, కాన్ఫిడెన్షియల్ కాదు. ఇచ్చిన రిపోర్టును ఇక్కడ పెట్టడానికి వెనకా ముందు ఎందుకు ఆడుతున్నారు. దానిని పెట్టండి. పార్టీ కార్యకర్తలు చనిపోయినా, దాడులు జరిగినా ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం . వీళ్లకు కూడ ప్రకటించండి. ఇవన్నీ నిష్పక్షపాతంగా జరగాలంటే, ప్రతి దానికి హౌజ్ కమిటీ వేసుకొంటూ పోయే బదులు, న్యాయ విచారణ జరిపిస్తే బాగుంటుంది. మనం పారదర్శకత్వం గురించే ఉన్నవాళ్లం కదా !

డా.పి. శంకర్‌రావు : అధ్యక్షా, ఇందాక వేను గారు మాట్లాడుతూ, నా పేరు తీశారు. అది రికార్డుల్లోకి పోయింది. ఇందాక నేను హరిజనుల అత్యాచారాలు అని చెప్పడం జరిగింది, నేను దానిని దళితుల అత్యాచారాలుగా సరిదిద్దుకుంటున్నాను. తరువాత, రంగారెడ్డి జిల్లాలో అనేక సివిల్ డిస్‌ప్యూట్స్‌ల్లో పోలీసుల ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కువవుతున్నది. అది లేకుండా చూడవలసిందిగా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతన్నాను. అదే విధంగా 15 రోజుల క్రిందట వికారాబాద్‌లో రాజయ్య అనే దళితుడిని అయిదు రోజులపాటు పోలీసులు చిత్రహింసలు పెట్టారు. దాని మీద ఇంత వరకు యాక్షన్ తీసుకోలేదు. I want the Home Minister to examine it and take immediate action.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, అపోజిషన్ లీడర్ రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయమన్నారు. నార్మల్ ప్రాక్టీస్ కనుక మీరు ఒకసారి చూసినట్లయితే, ఏదైన స్పెసిఫిక్ రిఫరెన్స్ ఇచ్చి, దానిపైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే ఎంత టైమ్ తీసుకొంటున్నారో మనం చూస్తూనే ఉన్నారు. కాబట్టి ఇప్పుడు మనం డిస్‌కస్ చేసిన మొత్తం ఎలక్షన్ ప్రాసెస్ పైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంటే ఎంత టైమ్ తీసుకొంటుందో ఒకసారి ఆలోచించండి. ఎలక్షన్ ప్రాసెస్‌లో అనేక వందల సంఘటనలున్నాయి. మీరు అనుభవస్తులు. ముందు మీరు చెపితే, అప్పుడు మనం ఆలోచించవచ్చు. ఈజ్ ఇట్ పాజిబుల్, ఈజ్ ఇట్ నెససరీ?

ఛైర్మన్ : ఎలక్షన్స్ సందర్భంగా జరిగే సంఘటనలు ఎలక్షన్ కమీషన్ పరిధి క్రిందకు వస్తాయి. కాబట్టి మీరు జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడానికి వీలవుతుందా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : ఇదంతా ఎందుకండీ, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయడానికి వీలు కాదు అని ఒక మాట చెపితే సరిపోతుంది.

శ్రీ టి. దే వేందర్ గౌడ్ : మీకు ఆకలి వేస్తున్నట్లుగా ఉంది. అయితే నాకు ఉన్న సమస్యల గురించి కూడ చెప్పుకోవాలి కదా ! జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నది ఇందులో సాధ్యం కాదని మీకు తెలియచేసుకొంటున్నాను. ఇంతకు ముందు ఫ్యాక్షనిజం గురించి హౌజ్ కమిటీ వేయమంటే, దానిని కానిస్టిట్యూట్ చేశాం. అందులో వారి సభ్యులు కూడ ఉన్నారు. ఆ కమిటీ నుంచి మంచి రికమండేషన్స్ వస్తాయని ఆశిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు ఆ ప్రాంతంలోనే ఎక్కువగా జరిగాయి. కావాలంటే ఈ ఇష్యూని కూడ ఆ కమిటికి రిఫర్ చేయవచ్చు . కాబట్టి ప్రత్యేకంగా జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు. తరువాత పాణ్యం గురించి చెప్పారు. ఎందుకు యాక్షన్ తీసుకోలేదో ఐ విల్ గెట్ ఇట్ ఎగ్జామిన్డ్ . ఎలక్షన్స్ టైమ్‌లో దళితులు ఓట్లు వేసేందుకు అనుమతించలేదని చెప్పారు. ఈసారి దళిత వాడల్లో, వీకర్ సెక్షన్స్ వాడల్లో ఎలక్షన్ కమీషన్ ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో పోలింగ్ బూత్స్ పెట్టడం జరిగింది. మ్యాన్‌పవర్‌కు ఇబ్బంది కల్గినా సరే, వీకర్ సెక్షన్స్ నిర్భయంగా, నిర్మొహమాటంగా వారు తమకిష్టమైన వారికి ఓటు వేయాలనే ఉద్దేశ్యంతో అధిక సంఖ్యలో బూత్స్ పెట్టించడం జరిగింది.

మ.1.50

మిగతా కొన్ని ఇన్సిడెంట్సు గురించి చెప్పారు. మావాళ్లు రాసుకున్నారు. ఇంకా రైటింగులో కూడా పంపించారు. నేను కనుక్కుంటాను. 1995 ఎలక్షన్సులో ఎస్‌సి, ఎస్‌టి ల గురించి స్పెసిఫిక్‌గా చెప్పలేదని అన్నారు. అధ్యక్షా, ఫిగర్సు ఇచ్చాను. ఫిగర్సు ఇచ్చి, ఇన్సిడెంట్సు తగ్గాయని కూడా చెప్పాను. మీ కెవరికైనా డిస్‌ప్యూట్ ఉంటే చెప్పండి, మిస్ అయితే సరిచేసుకుంటాను.

అదే విధంగా ల్యాండ్ మైన్సు గురించి స్పెసిఫిక్‌గా వారు చెప్పారు. పేపర్లో కూడా వచ్చింది, నేను కూడా చూశాను. ఖచ్చితంగా యాక్షను తీసుకుని ఉండాలి. ఒకవేళ తీసుకోకపోతే, కేసు ఏమయిందో, ఫరదర్ ఇన్‌వెస్టిగేషనులో ఏం చేశారో

కనుక్కుంటాను. పొలిటికల్‌గా ఆర్‌ఆర్ డిస్ట్రిక్ట్ గురించి, సిఎం గారు మాట్లాడిన దాని మీద అడిగేరు. మీ పార్టీలో కూడా రెవ్యూ చేసుకుని వుంటారు. ఏమి చేశారో మీకు కూడా తెలుసు. నేను లోతుగా పోవడం లేదు.

నరసింహయ్య గారు పున్నయ్య కమిషన్ రిపోర్టు ఎందుకు బహిర్గతం చేయలేదని అన్నారు. త్వరలోనే క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తున్నాము. యాక్షన్ ప్లానుతో సహా పెడతాము. ఎందుకంటే చాలా విషయాలు ఆ రిపోర్టులో ప్రస్తావనకు వచ్చాయి. యాక్షను ప్లానుతో సహా, గవర్నమెంటు ఏం చర్య తీసుకుంటుందో చెప్పి, రిపోర్టును బహిర్గతం చేస్తాము. సమాజంలో జరుగుతున్న అసమానతలు, పొరబాట్లు వారు ఎత్తి చూపారు. ఇండివిడ్యువల్సు మాత్రమే బాధ్యులని కాదు. ఒక మంచి రిపోర్టు ఇచ్చారు. అన్నీ బహిర్గతం చేస్తాము. అయితే స్టడీ చేసి, గవర్నమెంటు నుంచి ఏం యాక్షను తీసుకుంటుందో చెబితే బాగుంటుందని ఇమీడియెట్‌గా పెట్టలేకపోయాం. పెద్ద రిపోర్టు. ఇంప్లిమెంటేషను రిపోర్టుతో సహా బహిర్గతము చేస్తామని తెలియజేస్తున్నాను.

ఎక్స్‌గ్రేషియా గురించి అడిగేరు. వయలెన్సు, ముఠా తగాదాలు, ఎలక్షన్సులో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం లేదు. దళితులు, వీకర్ సెక్షన్సుల విషయంలో జరిగిన వాటికే ఇస్తున్నాము. అందరికీ ఇవ్వాలంటే సాధ్యం కాదు. సంఘటనలు స్పెసిఫిక్‌గా జరిగినపుడు ఎక్స్‌గ్రేషియాకి తగినపుడు ఇస్తున్నాము గాని, ఇన్ జనరల్‌గా సాధ్యం కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి మినిస్టరు గారికి మేజర్ అబ్జెక్షన్ ఉందని, చాలా ఎక్కువని, టైము చాలా పడుతుందని మంత్రి గారు చెబుతూ, స్పెసిఫిక్‌గా ఉంటే బాగుంటుందని అంటున్నారు. ఓ.కె. కనీసం at least you limit to the extent of S.Cs and S.Ts. ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగిన అత్యాచారాలకు మటుకు లిమిట్ చేయండి. కనీసం ఈ ఒకటైనా ఒప్పుకోండి. స్పెసిఫిక్ రిఫరెన్స్‌తో ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగిన అత్యాచారాల విషయంలోనైనా ఒప్పుకోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- స్పీకర్ సార్. నార్మల్‌గా జుడీషియల్ ఎంక్వయిరీలో కేసులు ఏమయినా జరిగి, ఇబ్బందులు ఏర్పడినపుడు ఆ వెర్షన్ కరెక్టుగా ఉందా లేదా అన్నది, చెప్పినవి వాస్తవాలా కావా అన్నవాటిని బయటకు తీయడం కోసం వేస్తాం. with my little knowledge and experience, i can say this. స్పెసిఫిక్‌గా ఎక్కడెక్కడ సంఘటనలు జరిగాయో, ఎక్కడ కేసులు పెట్టామో, పెట్టకపోతే ఆ సంఘటనలు ఎక్కడో మాకు చెప్పండి. యాక్షను తీసుకుంటాం. ఏ విధంగా యాక్టు చేశామో కావాలంటే తెలియజేస్తాము. Sir, what more di they want? కడపలో జరిగిన సంఘటన మెన్షన్ చేశారు. చెప్పాను. I assured them that I would definitely look into it. పొరబాట్లు జరిగితే సరిచేస్తామని చెబుతున్నాను. కేసు పెట్టకపోతే ఎందుకు పెట్టలేదో I will enquire into it. అని చెబుతున్నాను. స్పెసిఫిక్‌గా చెప్పండి యాక్షను తీసుకుంటాం. పొరబాట్లు జరిగితే సరి చేసుకుంటాం. జుడీషియల్ ఎంక్వయిరీ ఎందుకని, ఎందుకంటే మేజర్‌గా ఇంతకంటే ఏం చేయగలుగుతుందని తప్ప ఇంకేం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, చాలా దళిత వాడలలో ఉదాహరణకు, నెల్లూరు జిల్లాలో ఫిషర్‌మెన్‌కి సంబంధించింది. ఇప్పటికి 20 రోజులైంది వాళ్లు ఊరు విడిచి వెళ్లిపోయి. తిరిగి వారు ఊరికి వచ్చే పరిస్థితి లేదు. శిరోముండనాలు జరిగాయి, లైఫ్ డెత్స్ జరిగాయి. బ్రతికి ఉన్నవాళ్లను మహబూబునగరులో కాల్చి చంపివేశారు. మానభంగాలు చేశారు. ఇంత అన్యాయాలు జరిగినా ఏమీ లేదని, పట్టించుకోకపోతే ఇటువంటి ప్రభుత్వం ..

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గారూ, The Government had assured that they would certainly look into the matter. They are not interested to institute a Judicial Inquiry. Then there is no meaning in pressing for a Udicial Inquiry

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ప్రొటెస్టు అధ్యక్షా. ప్రభుత్వం యొక్క ఇటువంటి యాటిట్యూడ్‌కు నిరసనగా, ఎస్‌సి, ఎస్‌టిల మీద, దళితుల మీద ఎన్ని రకాల ఎట్రాసిటీస్ జరిగినప్పటికీ వారు స్పందించకపోవడానికి నిరసనగా; చచ్చిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడానికి నిరసనగా; కాంగ్రెసు పార్టీకి, మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి తప్పుడు కేసులను బనాయించినదానికి నిరసనగా; జస్టిస్ పున్నయ్య నివేదికను బయట పెట్టని దానికి నిరసనగా; తెలుగుదేశం పార్టీ అక్రమాలు చేసినా వారిపై కేసులు పెట్టకపోవడానికి నిరసనగా; స్పెసిఫిక్‌గా ల్యాండ్‌మైన్స్ దొరికాయని చెప్పినప్పటికీ యాక్షను తీసుకోకపోవడానికి నిరసనగా; తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై 300 కేసులు విత్‌డ్రా చేసిన దానికి నిరసనగా; చిత్తూరు జిల్లాలో తిరుపతి రూరల్‌లో ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడి జడ్‌పిటిసి సభ్యుడిని తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారని స్పెసిఫిక్‌గా చెప్పినప్పటికీ దాని మీద యాక్షను తీసుకోనందుకు నిరసనగా; రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెసు పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మెజారిటీ ఉన్నప్పటికీ మానిప్యులేట్ చేసి తెలుగుదేశం పార్టీ జిల్లా పరిషత్తును క్యాప్చర్ చేసిన విధానానికి నిరసనగా, ఎక్కడ చూస్తే అక్కడ డబ్బు, మద్యం వరదల్లా పారించి, అధికార దుర్వినియోగం చేసి, భారీ ఎత్తున ఎన్నికలను భ్రష్టు పట్టించిన దానికి నిరసనగా, వాటిని బయట పెట్టడానికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయమంటే అంగీకరించని దానికి నిరసనగా మా కాంగ్రెసు పార్టీ వాకవుట్ చేస్తున్నాము.

( కాంగ్రెసు పక్షానికి చెందిన గౌ.సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు ఎన్ని చెప్పినప్పటికీ వినడం లేదు. మేము ప్రత్యేకించి చెప్పాము. యడవల్లిలో కాల్చిచంపింది పోలీసులే అని, ఎక్స్‌గ్రేషియా ప్రకటించమని అన్నాం. మంత్రి గారు నిరాకరించారు. అవి పోలీసుల రివాల్వర్ బులెట్లేనని అని తేలింది. అయినా మంత్రిగారు వినకపోవడం దురదృష్టకరం. జస్టిస్ పున్నయ్య రిపోర్టు సభ ముందు పెట్టి, చర్చించినట్లయితే సబ్ కమిటీ మరింత ఎఫెక్టివ్‌గా పని చేయడానికి వీలుంటుంది. ఆ విధంగా పెట్టకపోవడానికి నిరసనగా, ప్రత్యేకించి జుడీషియల్ ఎంక్వయిరీ ద్వారా నిష్పక్షపాతంగా విషయాలు బయటకు వస్తాయని చెప్పి, మద్యం, డబ్బు, అధికార దుర్వినియోగం చేశారు. పోలీసులతో చేయించారు. ఒక వైపు నుంచి ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరిగితే, అవి బయటకు వస్తాయని భయపడుతున్నారు. కావాలని ముగ్గుర్ని దారుణంగా కాలిస్తే, ఎలక్ట్రానిక్ మీడియాలో చూపించితే, న్యాయ విచారణకు భయపడుతున్నారు. మీరు పారదర్శకత అని చెప్పుకోవడం పూర్తి సిగ్గు చేటు అని తెలియజేస్తూ ఈ మంత్రి గారు ఇచ్చిన సమాధానం పూర్తిగా అధికార పక్షానికి కొమ్ము కాసే విధంగా వుందని నా నిరసన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాను.

( శ్రీ నోముల నరసింహయ్య సభ నుంచి వాకవుట్ చేశారు.)

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 AM tomorrow.

( The House then adjournmed at 1-58 PM to meet again at 8.30 AM on Thursday the 20th of September, 2001.)

-----

----------